REGISTERED No 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 17-9-40 మంగళవారము MADRAS, TUESDAY SEPTEMBER 17, 1940 { No. 163

శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
18-9-40 బుధవారం మొ॥

న్యూ థియేటర్సువారి
బ్రహ్మాండమైన హిందీ టాకీ

బడీ - దీదీ
BARI - DIDI

మిస్టర్ పహారి, గులాబ్, నవాబ్,
మిస్ మలిన, మేనక వగైరా.

If your trade in Europe is interrupted
Why not extend it to Japan?
GET A COPY OF
TRADE DIRECTORY OF JAPAN
Just published containing list of Importers Exporters and Manufacturers of Japan with a broad survey of industrial situation of Japan with special bearing to India.
Price Rs. 2, postage extra
INDUSTRY PUBLISHERS, LTD,
22, R. G Kar Road — Calcutta
Also available at Higginbotham's Book stalls

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు ఈ దిగువ రేట్లకు ప్రస్థుతము తీసుకొనబడుచున్నవి
ఒక సం॥ సం॥ నకు $2\frac{3}{4}$%
రెండు సం॥ సం॥ నకు 3%
ఒక సం॥ కంటె తక్కువ గడువుకు యెసంగు డిపాజిట్లు గూడ తీసుకొనబడును. దరఖాస్తుపంపిన వీటిరేట్లు తెలుసుకొనవచ్చును.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
ఈ ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతిశాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (ప్రమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ సం. 6
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

శ్రేష్ఠమైన గడియారము



క్రొత్త ఫాన్సీల ఆకారము రు 8/8 మాదిరి గడియారమును చూచి మోసపోకుడు. రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాచే రు 8/8 కు మాత్రమే అమ్మబడుచున్నది.
పలకొలదిమంది ఈగడియారమును మెచ్చుకొనిరి. 8 సంవత్సరములు గ్యారంటీ. 8 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.
MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane.
Calcutta 23

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నికార్కక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
2 డబ్బీలు చాలును
20 తులముల డబ్బి రు 1-4-0 వి పి 0-7-0
(1) పి సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

REGISTERED No 1118

నీ స్వసంరక్షణ నీపై ఆధారపడి యున్నవారి సంరక్షణ కొరకూ

అమలులో నున్న వ్యాపారము
రు. 4,59,81,000.
ఆస్తులు
రు. 1,27,80,000.

ఎల్లప్పుడూ, వెస్టరన్ ఇండియా
లైఫ్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్., (సతారాసిటీ)
లో మీ పాలిసీ తీసుకొనుడు.

యీ క్రింది జిల్లాలకు వెంటనే ఆర్గనైజర్లు కావలెను. మద్రాస్ సిటీ, నైజాములోని తెలుగుజిల్లాలు, దత్తమండలాలు, నెల్లూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం.
వివరాలకు:— **మెసర్స్ కొమ్మారెడ్డి బ్రదర్స్,**
చీఫ్ ఆర్గనైజర్సు, మ్యునిసిపల్ బిల్డింగ్స్ రోడ్డు, ఏలూరు.

NEW BED ROOM PHOTOS

Real Bed Room Photos of most charming young girls of French, English and Indian ages between 15 and 18, liable to be seen in loneliness. Now at half price Rs. 6/- per hundred and Rs. 2/4/- for 25 photo cards. Postage extra. Orders for 100 photo cards at a time postage free.
A HUNDRED WAYS OF KISSING GIRLS contains history of the kiss with 16 full plate photos with a picture of a girl who has never been kissed. Price Rs. 1/12/- Postage extra
FRENCH PHOTO SUPPLY CO. (A. P.) HOSHIARPUR,
N. W. R. India.

సవరం బంగారు గాజులు గొలుసులు
రత్నం  రత్నం
తగిన సమయమునకు సక్రమముగా తయారుచేయబడిన వస్తువులని కొనియాడుచున్నారు.
ఒక సవరుకు 12 జతల గాజులు
ఆరు సరిగింజల బంగారము, ఒక తులము వెండి చేర్చబడిన గాజుల జత ఖరీదు రు. 4-8-0
సవరుకు 10½ వరుసల గొలుసు
7 సరిగింజల బంగారము ఒక తులము వెండిచేర్చబడిన 24 అం॥ గొలుసు వరుస ఖరీదు 7-8-0
4¼ సరిగింజల బంగారము ఒకతులము వెండిచేర్చబడిన 15 అం॥ గొలుసు వరుస ఖరీదు 5-0-0
రత్నం ఇండస్ట్రియల్ వర్క్స్
(మదరాసుస్కౌటర్స్ మెంటు సహాయము గలదు)
38, మురుగప్పముదలి వీధి, పరశువాకం, మద్రాసు.

త్వరపడుడు
పాలుకూరికి సోమనాథుని
2 గ్రంథములు
పండితారాధ్యచరిత్ర
వెల 5-0-0
బసవపురాణము
వెల 2-8-0
రెండూ కలిపి 6-0-0
ఆంధ్రగ్రంథమాల,
పోస్టుబాక్సు 212, మదరాసు.
అపూర్వావకాశము

ప్రకటన

మా గురజాల న్యూస్ వెండరుగారైన శ్రీ జి. వెంకటేశ్వరరావుగారిని ఈదినమ నుదహరించిన స్థలములలోకూడ మా ఆంధ్ర దిన,సచిత్రవార, భారతీ మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరుగా 14-9-40 తేది శనివారమునుండి నియమించినాము.
1. మాచెర్ల 2. పిడుగురాళ్ల. 3. దాచేపల్లి 4. రెంటచింతల, 5. కారెంపూడి.
మేనేజరు

ప్రకటన

పెనుకొండలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాస పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ కల్లూరి శంకరరావుగారిని 16-9-40 సోమవారమునుండి మా న్యూస్ వెండరుగా నియమించినాము.
మేనేజరు.

శ్రీమద్భగవద్గీత

సంస్కృత మూలము, శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుగారు చిరకాలము శ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థవివరణ, సారాంశములను స్వయముగా స్వోపజ్ఞముగా రచించియున్నారు. పై 600 పుటలు గల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరుగుడ్డబైండు.
వెల పోస్టేజితో సహా 1-8-0.
ఆంధ్ర గ్రంథమాల, 6, తంబుశెట్టి వీధి, జి. టి. మదరాసు.

ప్రతి మోతాదు ఇంజక్షనువలె పనిచేయును
ఎలిగ్జిర్ శాన్‌డల్
అన్ని సెగలకు గంటలలో పనిచేయును.
రెండు మోతాదులలో సగము గుణము. నాల్గు మోతాదులలో పూర్తి గుణము.
ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పత్యం లేదు! పిచ్చి కారీ లేదు!
గనేరియా ఎంతకఠినమైనదైనను,ఎట్టి మొండిజాతిదైనను,ఎంతపాతదైనను,ఎంత భయంకరమైనదైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలో గలుగు చురుకు మంట నిముమములలో తగ్గును.
గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తరక్తమును పట్టించి మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము గలిగించును.
ఒక్క మోతాదు గల పెట్టె 1-కి 0-13-0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు ఆణి అండు కో, బెజవాడ.
స్టాకిస్టులు.—ది మెడికల్ అండ్ స్టేనరీ సప్లయిఏజన్సీ, నరసరావుపేట. అప్పా & కో, మద్రాసు రాధాకృష్ణామెడికల్ స్టోర్సు, ఏలూరు. బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ. అబ్బాసియా మెడికల్ స్టోర్సు, కాకినాడ. ఎ. యస్. రావు & కో, బందరు. ది మెడికల్ హాల్, గుంటూరు.

చెలియలికట్ట
గ్రంథకర్త: విశ్వనాథ సత్యనారాయణ
ఇది యొక సాంఘిక నవల. స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళా సమస్యలు దీనిలో చర్చింపబడి యున్నవి. మనోహరమైన కథ రచనయందును, పాత్ర పోషణయందు కొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు చాల ఇంపుగా నుండును. వెల 0-8-0
ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

ఒకనెలవరకు మాత్రమే-ఒకొక్క గడియారం రు. 4-0-0

క్రొత్త డిజైనులు, అందమైన ఆకారములు ఒక్కొక్క రిస్టువాచికి 5 పం॥ పూచీ. పరిగాపైము చూపును. మంచి క్రోమియం కేసుతో, ఏ గడియారమైనను రూ 4-0-0 రోల్డుగోల్డు 10 పం॥ పూచీ. 4 జ్యాయల్సు రూ. 6-0-0. పోస్టేజి, ప్యాకింగు 0-10-0. మూడు గడియారములు ఒకేసారి ఆర్డరిస్తే పోస్టేజి ఉచితము. మీరు ఆర్డరిచ్చే గడియారము నెంబరు రాయండి. సంతృప్తిగా లేనిచో ఒక వారములో తిరిగి పంపితే వెల వాపసు చేయబడును.
EASTERN TRADING CO, P. B. 12204, CALCUTTA. (Sec. 5 N)

కావలెను
సూటు గుడ్డలు, మర్టు గుడ్డలు, చీరెలు అల్లికగుడ్డలు మొదలైనవి అమ్ముటకు ఏజంట్లు వెల జీతము రు 150/- అంతకుపైన కావలెను పోనగు రు 800/- వారికి గుడ్డలు ఉచితము
Omi Limited (Estd 1908) Ludhiana.

EDUCATIONAL
SECOND MONTESSORY TRAINING COURSE
DR MARIA MONTESSORI will definitely hold her Second Training Course in the Primary Section of her Method at Adyar, Madras from November 1st 1940 to January 31st 1941. Registration closes October 10th *For particulars apply to:* THE SECRETARY, The Second Montessori Training Course, Olcott Gardens, Adyar, Madras
A knowledge of English is essential

(Govt. Regd.)
100 రు. బహుమానము
సిద్ధ వశీకరణ యంత్రము:— ఇతరుల కలిగిన స్త్రీపురుషులయినను, మీతో మాట్లాడుటకు అసహ్యించుకొనువారు గూడ మీకు అధీనులవుదురు. వెండి కవచము రూ 3, రాగి రూ. 2, బంగారు రూ 8.
లక్ష్మీయంత్రము:—వ్యాపారములో అభివృద్ధి, ఉద్యోగము, పరీక్షలు, మల్లయుద్ధము, వ్యాజ్యము మొదలైన వాటిలో యశము, నవగ్రహ సంతుష్టి-వీటిని ప్రసాదించును మీకు సకలసంపదలు లభించును. వెల గికవచము రూ. 2, వెండి రూ. 3 బంగారు రూ. 8.
మంత్ర యంత్రములలో నమ్మకము లేనివారు, లేదా మోసపోయినవారు వీనిని పరీక్షకై చూడండి వీటిని అబద్ధమని రుజువుచేసి పై బహుమానమును పొందండి.
SR. MAHA MUNI ASHRAM,
No 134 P O Katrisarai Gaya.

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.

బండిపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 8 10	రా. 6 35
పూరీ ప్యాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కావలి ప్యాసింజరు	మ. 12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 3 55
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 40
రేణిగుంట ప్యాసింజరు	—	రా. 9 35
బెంగుళూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 15
బెంగుళూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 5
బెంగుళూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
లోలాపేట ప్యాసింజరు	మ. 12 55	మ 2 0
కొట్పాడి ప్యాసింజరురు	సా. 5 30	—
ఆర్కోణం ప్యాసింజరు	సా. 6 25	—

యస్. ఐ. రైల్వే సెంట్రలు

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 10	ఉ. 6 30
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35

ఎగ్మూరు

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ 6 35
షెనోయ్ ప్యాసింజరు	ఉ. 7 30	రా 7 5
తిరువేంద్రం ఫా॥ ప్యా॥	రా. 9 40	ఉ. 6 5

కార్డులైను

తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా. 10 15	ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	— —	మ 2 55
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 5
షెనోయ్ ఫా॥ ప్యా॥	ఉ. 11 35	మ. —
,, (నెం. 25) ,,	—	ఉ. 7 50

బీచి

కంజీవరం ప్యాసింజరు	ఉ. 6 17	ఉ. 9 21
,, ,,	మ. 1 30	సా 5 42
,, ,,	రా. 5 56	రా. 9 8

ఆత్మకథ
(గ్రంథకర్త: మహాత్మా గాంధి)
వెల రూ 1-12-0
ఆంధ్రగ్రంథమాల,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR KASHMIR

బెంగాలు సెకండరీ విద్యావిధాన చట్టము

దాని అనర్థములను సెకండరీ హైస్కూళ్ల హెడ్మాస్టర్లు ఖండించుట

కలకత్తా, సెప్టెంబరు 15 —

బెంగాలు సెకండరీ ఎడ్యుకేషను బిల్లు శాసింపబడినయెడల దాని అనర్థములను ఖండించుచు ప్రజలకు బోధించు నిమిత్తమై ఒకకమిటీ ఏర్పాటు చేయవలెనని ప్రముఖులగు విద్యాబోధకులు యీ కమిటీలో చేరియున్నారు

కలకత్తాలోని సెకండరీ స్కూళ్ల హెడ్మాస్టర్లు, ప్రెసిడెంట్లు, కార్యదర్శులు సభ చేసి పైచెప్పిన కమిటీని ఏర్పాటుచేసిరి.

సెకండరీ స్కూళ్లలోని విద్యార్థుల తాలూకు తలిదండ్రులయొక్కయు, గార్డియనుల యొక్కయు సంతకములను హైస్కూళ్లలోని ఉపాధ్యాయులు గైకొని, విద్యాబోధకులు ఏర్పడ్డ లండవలెనని కోరుచున్నారో వానిని సాధించు నిమిత్తమై ఏకముఖముగా తగినచర్యను జరుపవలెనని సభలో తీర్మానింపబడెను

బెంగాలు మంత్రివర్గము తయారుచేసిన యీ సెకండరీ ఎడ్యుకేషను బిల్లు చాలా గర్హింపదగి యున్నదనియు, దీనినిగూర్చి ప్రజాభిప్రాయమును కనుగొనుటకై బిల్లును ప్రకటించవలెనని బెంగాలు అసెంబ్లీ సభలో తీర్మానమును ప్రతిపాదించగా మంత్రివర్గము ఆ తీర్మానమునుకూడా నిరాకరించుట చాలా గర్హింపదగిన విషయమనియు సభలో తీర్మానింపబడెను. (అ. ప్రె.)

మద్రాసు వ్యవసాయదారులు

ఋణ పరిహారచట్టము చెల్లదగినదా?

ఫెడరలు కోర్టులో విచారణ

సిమ్లా, సెప్టెంబరు 15 —

మద్రాసు వ్యవసాయదారుల ఋణ పరిహార చట్టము చెల్లదగినదనునా కాదా యనువిషయమైన దావా యొకటి ఫెడరలుకోర్టులో దాఖలు చేయబడినది. ఈ అప్పీలు అక్టోబరు 16-వ తేదిని విచారణ చేయబడుటకై వాయిదా వేయబడెను.

అప్పెలెంటు తరపున సర్ బి. ఎన్. మిత్తరుగారు (అడ్వొకేటు-జనరలు) ఆర్. బి. బానర్జీగారి తోడ్పాటుతో యీ కేసులో వాదించెదరు. (అ. ప్రె.)

నిర్బంధ యుద్ధ భీమా

యుద్ధప్రమాదమునకు లోనగు వస్తువులు

అక్టోబరు 1-వ తేదీ నుండి అమలులోకి వచ్చును

సిమ్లా, సెప్టెంబరు 15 —

భారతప్రభుత్వప్రకటన — యుద్ధ ప్రమాదములకు లోనగు వస్తువులు, బ్రిటిష్ ఇండియాలో తప్పక భీమాచేయుచవలెను అను ప్రకటన, గెజెటులో ప్రకటింపబడినది అటువంటివారు అక్టోబరు 1 వ తేదీనుండి తమ వస్తువుల భీమా చేయింపవచ్చును నవంబరు మొదటి తేదీనుండి బ్రిటిషు ఇండియాలో నిర్బంధముగ భీమాచేసుకొనవలెను. అందువల్ల భీమా చేయించదలచుకొన్నవారు, అక్టోబరు 1 వ తేదీ అనంతరము, తమ కిష్టమైనప్పుడు, భీమా చేయించుకొననిచో, నవంబరు 1 వ తేదీ అనంతరము, నిర్బంధముగ చేయవలసియుండును. గెజెటులో ప్రకటించిన అగ్నిరక్షక భీమాకంపెనీల ఆఫీసులలో ఎందులోనైనా ఈ వస్తువుల భీమాచేయించుకొనవచ్చును. ఈస్కీము ప్రవేశపెట్టుటకు ముందర బ్రిజరీలయొద్దను పెద్దపోస్టాఫీసులయొద్దను ఈ కంపెనీల పేర్లు, వివరములు తెలుపబడియుండును. ప్రభుత్వముతరపున ఏజంట్లుగ పనిచేయుటకు భీమాకంపెనీల వారంగీకరించిరి. ఇందుల కగు ఖర్చులనుమాత్రము ప్రభుత్వమువారు భరింతురు.

యుద్ధప్రమాదము లన నేమి?

ఆర్డినెన్సుల సందర్భమున నిర్వచింపబడిన నిబంధనలలో "యుద్ధ ప్రమాదములు" అనగేమో తెలుపబడెను సర్వసామాన్యముగ శత్రువులవలన కలిగిన నష్టములన్నిటికి ఈ పదము వర్తించును. భీమాచేయరానివస్తువు లని ప్రకటింపబడినవిశిష్ట అమ్మకమున కుంచిన మిగిలిన వస్తువులన్నియు భీమాచేయదగినవే, చేయవలసినవే. భీమాచేయరాని వాటిలో పెరుగుపంటలు, కొన్నిగనులు, లోహములు, చిత్రలేఖనములు, నగలు, పుస్తకములు, 50 ఏండ్లలోపు ప్రాతప్రతులు గనుల నూనెలు. దర ఖాస్తు పెట్టిన నాటినుండి అధమము 8 నెలలకు తక్కువకాలమునకు భీమాచేయరాదు వస్తువుల మొత్తం తగ్గించినను కవరు తగ్గించుటకు వీలులేదు. డిసెంబరు 31 తేదీవరకు (ప్రీమియము) రుసుము వాయిదాలు 1/32% చొ॥ మాసమునకుగాని, మాసములో భాగమునకుగాని, కవరులో తెలుపబడినట్లు చెల్లింపవలెను. ప్రీమియము చెల్లించినగాని కవరు ఇవ్వబడదు.

హిందీ పరీక్షలయందు త్తీర్ణులైన విద్యార్థినులు



దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు జరిపిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ప్రొఫసరు రుద్రాగారు సర్టిఫికేట్లు నొసగిరి. ప్రొఫసరు రుద్రాగారు శ్రీ సత్యనారాయణగారు, శ్రీమతి దుర్గాబాయిగారు, సర్టిఫికేట్లు పొందిన విద్యార్థినులు ఈ పటములో నున్నారు.

ఏలూరు పురపాలకసంఘ సమావేశము

ప్రతికూలపక్షము వారి ప్రతిఘటనచర్యలు

అడుగడుగునకు అడ్జరన్ మెంటు ప్రతిపాదనకు పోలుకోరుట

యుద్ధనిరాళతీర్మానము వీగిపోవుట

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 14:—

ఇదివరలో కోరమ్ (కనీసము హాజరుశాతపు సినసభ్యుల సంఖ్య) లేకపోవుటవలన రెండుసార్లు వాయిదావేయబడిన ఏలూరు పురపాలకసంఘ సమావేశం ఈనెల 12,13 తేదీలు రెండు రోజులు వరుసగా జరిగియుండెను. రెండు సమావేశములలోనూ, ప్రతికూలపక్షమువారు అడుగడుగునకూ అడ్జరన్ మెంటు ప్రతిపాదనలు, ప్రతితీర్మానమునకు పోల్ అడిగి, అనుకూల ప్రతికూల సభ్యుల పేర్లు నమోదు చేయించుట మున్నగు ప్రతిరోధకచర్య అవలంబించుటవలన సమావేశములు రాత్రి చాల ప్రొద్దుపోవువరకూ జరుగుచుండినా, ఎజండాలోని 89 విషయములలో 6, 7 విషయములకన్న ఎక్కువ పరిష్కరించుటకు వీలులేకపోయెను.

మొదటిరోజు సమావేశమునకు శ్రీమతి చుండూరు రత్నమ్మగారు, (ఛయిర్మెను) రెండవ రోజుసమావేశమునకు వైస్ ఛయిర్మెనులోను అప్పలస్వామిగారు అధ్యక్షత వహించిరి

మొదటిరోజు సమావేశము ప్రారంభమున సమావేశమందు ఆజండా విషయములు కాక యితర విషయములు తీర్మానించుటలోకొంతకాలహరణమైనందున శ్రీ ఈదర వెంకయ్యగారు కౌన్సిలు వారు ఆజండాలోని విషయములపై చర్చ ప్రారంభింపవలెనని ప్రతిపాదించిరి. దామరాజు వెంకట్రావుగారు దానిని ఎదిరించి, అనుకూలుర, ప్రతికూలుర పేర్లు వ్రాయవలెనని కోరిరి. ప్రతిపాదన అధికసంఖ్యాకుల ఓట్లచే గెలిచెను.

తరువాత కౌన్సిలవారు ఆదివారపేట మార్కెటు కట్టుటకు 20,000 ఋణమున్నూ, సర్వీసు రిజర్వాయరు కట్టుటకు 50,000 గ్రాంటు, రు 50,000 ఋణమున్నూ యివ్వవలసినదని గవర్నమెంటువారిని కోరుటకు తీర్మానములు కాంగ్రెసుపార్టీవారిచే ప్రతిపాదింపబడగా, దామరాజు వెంకట్రావుగారు రెండింటిని ప్రతిఘటించి అనుకూలుర, ప్రతికూలుర పేర్లు వ్రాయించిరి రెండు ప్రతిపాదనలు గెలిచెను.

తరువాతి విషయమై, చర్చకురాగా, అందు విషయమై తగినవివరములు లేవుగనుక సమావేశము అడ్జరన్ చేయవలసినదని దామరాజు వెంకట్రావుగారుపపాదించిరిగాని, వారి యుపపాదన ఓడిపోయెను. నాల్గవసారి వారు అనుకూలురు ప్రతికూలుర పేర్లు వ్రాయించిరి

తరువాత గ్రాంటుట్రంకురోడ్డు సిమెంటు వేయుటకు గవర్నమెంటువారిని గ్రాంటుకోరుటకు, కాంగ్రెసుపార్టి కార్యదర్శి యుపపాదించిన తీర్మానము కౌన్సిలుచే ఆమోదింపబడెను

తరువాత 8-45 గంటల కొకటి, 9-30 గంటలకొకటి, 10-30, గంటల కొకటి 3 అడ్జరన్ మెంటు తీర్మానములు ప్రతికూలపక్షమువారు ప్రతిపాదించిరి గాని వైస్ చైర్మెనుగారు వానిని అంగీకరించక త్రోసివేసిరి.

10-30 గంటలకు మంచనపల్లి నరసింహారావుగారు మిగిలిన విషయములు 13 వ తేదీ సాయంకాలం సమావేశమై చర్చించుటకు సభ వాయిదా వేయవలసినదని యుపపాదించిరి. దా వెంకట్రావుగారు 14 వ తేదీ ఉదయం 6 గంటలకు యేర్పాటుచేయవలెనని ప్రతిపాదించిరిగాని, నరసింహారావుగారి ప్రతిపాదనతగ్గెను అప్పటికి 10-30 గంటలయినను, కౌన్సిలువారు అజండాలోని 89 లో 3 విషయములు మాత్రము పరిష్కరింపగల్గిరి

శ్రీమతి చుండూరు రత్నమ్మగారికి సన్మానము

తెనాలి పురపాలకసంఘమువారి స్వాగతము

(స్వకీయవిలేఖరి)

తెనాలి, సెప్టెంబరు 15.—

ఏలూరు పురపాలకసంఘాధ్యక్షురాలు శ్రీమతి చుండూరు రత్నమ్మగారికి తెనాలిలో గొప్ప సన్మానము జరిగెను. శ్రీమతి రత్నమ్మగారును రావుబహదూరు తుంపూడి భగవంతింగుప్త (రిటైర్డుకలెక్టరు మద్రాసు), శ్రీ మద్దిని వెంకట సుబ్బయ్యశ్రేష్ఠి (ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు) గార్లును 13-9-40 తేదీ సాయంకాలం తెనాలికి విచ్చేసిరి వారిని తెనాలి పట్టణ వైశ్యప్రముఖులనేకులు రైలుస్టేషనునుండి పురముఖ్యవీధులగుండా పూలేగింపుతో తీసికొని వచ్చిరి సాయంకాలం 5 గంటలకు తెనాలి పురపాలక సంఘంవారు శ్రీమతి చుండూరు రత్నమ్మగారికి సన్మానపత్రము సమర్పించిరి. శ్రీ రత్నమ్మగారు సమాధానమొసంగుచు స్త్రీలకు ప్రజాసేవ యేయుటకు పురపాలకసంఘములలోను, జిల్లాబోర్డులలోను అన్ని సంఘములలోను అవకాశము కలుగజేయుటకు పురుషులు ఉదారబుద్ధిని జూపవలెననియు, స్త్రీలు ధైర్యసాహసములతో రానున్న కాంగ్రెసు కార్యక్రమములో పాల్గొని ఖద్దరు స్వదేశీవస్తువులను వుపయోగింపవలెననియు, నుడివిరి శ్రీ కొమ్మాగు కాశీ విశ్వనాథం శ్రేష్ఠి, మద్ది వెంకట సుబ్బయ్యశ్రేష్ఠిగార్లు శ్రీ రత్నమ్మగారి గుణగణములనుగూర్చియు, ఆమె త్యాగమును గూర్చియు, సభికుల కెరింగించిరి. శ్రీమతి చుండూరు రత్నమ్మగారి గౌరవార్థమై శ్రీ కోట చివటంకయ్య శ్రేష్ఠిగారు అల్పాహారవింగు గావించిరి.

* * *

తరువాత వైశ్యవాయకులను కన్యకాపరమేశ్వరి పత్రమునకు తీసుకొని వెళ్లిరి. అచ్చట శ్రీమతి చుండూరు రత్నమ్మ, భగవంతింగుప్త, మద్ది వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగార్లకు తెనాలి పట్టణ ఆర్యవైశ్యసంఘంవారు సన్మానపత్రములు సమర్పించి పుష్పమాలలు వైచిరి. శ్రీ కొమ్మాగు కాశీ విశ్వనాథం శ్రేష్ఠిగారి అధ్యక్షతను బహిరంగసభ గావింపబడెను సభలో శ్రీమతి రత్నమ్మగారు మాట్లాడుచు సంఘాభివృద్ధికై ఆర్యవైశ్యస్త్రీలు పురుషులు పాటుపడుచు స్వదేశీవస్తువులను వాడుచు ఖద్దరును ధరింపవలెననియు నుడివిరి. శ్రీ మద్ది వెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు ప్రసంగించుచు సంఘములో అవిద్య, అజ్ఞానము మిక్కిలిగా నున్నదనియు, అట్టి అవిద్య అజ్ఞానములను రూపుమాపుటా వశ్యకమనియు, బీదవైశ్యవిద్యార్థులకు ఉచితవిద్య భోజనాదిసౌకర్యములు గావించుటకు అన్నిజిల్లాలలోను సంచారము గావించుచున్నామనియు, అందరు తగినట్లు ధనమిచ్చి ప్రోత్సాహపరుపవలెననియు కోరిరి. శ్రీ భగవంతింగుప్తగారు మాట్లాడుచు ఆర్యవైశ్యసంఘములో మూఢాచారములు ప్రబలి అవిద్యఅజ్ఞానములు తాండవించుచున్నవనియు ఇట్టి దురాచారములు పోవుటకు అన్ని విధముల పాటుపడవలెననియు హెచ్చరించిరి. తరువాత శ్రీమతి పాలిశెట్టి సుందరమ్మ, పి. పి. రాఘవనుప్త, అన్నపరపు సుబ్బారావుగుప్త, మద్ది వెంకటరంగయ్యశ్రేష్ఠి, కొలా కాశీవిశ్వనాథంశ్రేష్ఠి గార్లు ఆర్యవైశ్యసంఘాభివృద్ధిని గురించి విపులముగా మాట్లాడిరి అధ్యక్షులు శ్రీ కొమ్మాగు కాశీ విశ్వనాథంశ్రేష్ఠి గారు తమ తుదిపలుకులతో సభను ముగించిరి నాయకులగోరవార్థమై శ్రీ కన్యకాపరమేశ్వరీపత్రములో భోజనపువిందు గావింపబడెను ఆర్యవైశ్యమహాసభ సెంట్రలుకమిటీకి నీవఆర్యవైశ్యవిద్యార్థుల సహాయార్థము తెనాలి ఆర్యవైశ్యప్రముఖులు సుమారు 500 రూపాయిలు విరాళముగా నొసంగిరి.

తిరువాన్కూరులో ఖైదీల విడుదల

73 మంది విడుదలచేయబడుదురు

తిరువనంతపురం, సెప్టెంబరు 16.—

క్రిమినలు లాలోని కొన్ని నిషేధపుటుత్తరువులను అతిక్రమించినందులకై శిక్షింపబడిన వారిలో చాలామంది తిరువాన్కూరు సంస్థానమువారు విడుదల చేయదలచిరి సంస్థానములో అల్లరులు ఆందోళనలు కొలదిమాసములయిడియు లేవు. అందువల్ల యిప్పుడు యీఖైదీలు విడుదల చేయబడుచున్నారు. ఇట్టి తరగతి ఖయిదీలు 91 మంది కలరు వీరిలో 73 మంది జట్లుగా విడుదల చేయబడుదురు. మొదటిజట్టుగా 25 మంది శనివారం నాడు విడుదల చేయబడిరి నేడు ఆరుగురు విడుదల చేయబడుదురు.

తిరువాన్కూరులో ఋణపరిహారచట్టము

మహారాజాగారు చట్టమును ఆమోదించుట

తిరువనంతపురం, సెప్టెంబరు 16.—

తిరువాన్కూరు సంస్థానములోని రెండు శాసనసభలను తిరువాన్కూరు ఋణపరిహారచట్టమును ఆమోదించెను. ఆ చట్టమును నేడు తిరువాన్కూరుమహారాజాగారుకూడా ఆమోదించిరి అందువల్ల యీ చట్టము వెంటనే అమలులోనికి వచ్చినది. (అ. ప్రె.)

శరచ్చంద్రబోసును

కాంగ్రెసు ప్రెసిడెంటు ఆహ్వానింపకపోవుట

బెంగాలు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఆగ్రహము

కలకత్తా, సెప్టెంబరు 15 —

బొంబాయిలో జరుగుచుండిన అ. భా. కాంగ్రెసుకమిటీ సభకు విచ్చేయవలసినదిగా శరచ్చంద్రబోసుగారికి ఆహ్వానమునుపంపెడి విషయములో, కాంగ్రెసు ప్రెసిడెంటు బొంబాయిలోని పత్రికలలో తన అభిప్రాయమును ప్రకటించెను. ఈ అభిప్రాయ ప్రకటన విషయమై విమర్శించుటకు బెంగాలుకాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సెప్టెంబరు 18 తేదిని పార్టీయొక్క డిప్యూటీ నాయకుడగు సంతోషకుమార బాసుగారి అధ్యక్షతను సమావేశమై యీ క్రిందిరీతిగా తీర్మానించిరి. ఏకగ్రీవంగా ఆమోదింపబడిన యీ క్రింది తీర్మానము సదరుపార్టీ ప్రధాన కార్యదర్శియగు కిరణశంకర రాయిగారు కాంగ్రెసు ప్రెసిడెంటు అగు మౌలానా అజదుగారికి అందజేసిరి.

"బెంగాలుకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకులగు శరచ్చంద్రబోసుగారివిషయమై మీరు వెల్లడించినఅభిప్రాయమును బట్టిచూడగా తీర్పు నిర్ణయము లేకుండానే దండన విధించినట్లుగానున్నది. అట్టి అభిప్రాయ ప్రకటన బెంగాలుకంతికును అవమానకరము. ప్రస్తుతపరిస్థితులలో ఈపార్టీలో మీరు సంప్రదించకుండా మినహాయించుట చాలాశోచనీయము. కాబట్టి యీవిషయమై బాగా ఆలోచించండి.

(అ. ప్రె)

బొంబాయిసభకుఆహ్వానం

శరతుబోసుగారి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 16.—

బొంబాయిలో జరుగుచున్న అఖిలభారత కాంగ్రెసుసంఘసమావేశమునకు హాజరుకావలసినదని పిలుపువచ్చినట్లు తాను నిరాకరించినట్లు పత్రికలలో వార్తలు ప్రకటింపబడినవి అంతసంగతి యిది అంటూ బెంగాలు కాంగ్రెసు పార్లమెంటరీపక్షనాయకుడైన శరచ్చంద్రబోసుగారొక దీర్ఘమైన ప్రకటనచేశారు.

ఆయన చెప్పినదాన్ని సంగ్రహము:—నాకు మౌలానా అజదుగారికి ఒక విషయమున భేదాభిప్రాయంవచ్చి అందుసరించి ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. నేను నా పక్షములో పెద్దవాడన్ను ఇది చర్చ మాత్రమే అనుకొన్నాను కాని దాని అధికారయుత శిక్షావిచారణ యని మౌలానాగారు భావిస్తున్నట్లు ఇప్పుడు తేలినది. నేను అఖిలభారత కాంగ్రెసుసంఘసభకు ఆహ్వానం కావాలనని కోరలేదు డా॥ ప్రఫుల్లఘోషుగారు పట్టుబట్టి నాకు ఆహ్వానం పంపించారని చెప్పినందున నేను బొంబాయికి పోవడానికి ఒప్పుకొన్నాను. ఆహ్వానం బహుశాటపాలులో తప్పిపోయి యుంటుందని ఆయన చెప్పాడు. ఆయన మాటను సందేహింపవలసిన కారణంలేకపైగా బెంగాలు, పంజాబు కాంగ్రెసుపక్షనాయకులకు ఆహ్వానం పంపబడినదని పత్రికలలో బడినది. నేను సెప్టెంబరు 13 న బొంబాయికి బయలుదేరాలని ఏర్పాటుచేసుకొన్నాను

అయినా, 12 వ తేది సాయంత్రం కలకత్తా పత్రికలలో, నామీద క్రమశిక్షణ చర్యకు సంబంధించిన విచారణయున్నది నాకు ఆహ్వానం పంపలేదు, అని మౌలానా అజదుగారి ప్రకటన ప్రచురింపబడింది. మౌలానా అజదుగారు నా విషయమున ఎంత అమర్యాదగాప్రవర్తించగలరో ఇది బయలుపెట్టింది. బెంగాలు కాంగ్రెసు పార్లమెంటరీ పక్షము 13 వ తేదీన సమావేశమై ఇందు గురించి తమ అభిప్రాయాలను మౌలానాగారికి తంతియిచ్చారు. తీర్పు ముందు శిక్షవుండదనివారు అన్నారు. ఆలోచించండని కోరారు ఆ సాయంత్రము డా॥ ప్రఫుల్లఘోషుగారివద్దనుండి తంతి నాకువచ్చింది ఇవాళనే బయలుదేరు మౌలానాగారితో మాట్లాడి తర్వాత లాంఛనంగా ఆహ్వానంవస్తుంది అన్నాడు ఆయన ముందువాటి ప్రకటనను మౌలానాగారు నిస్సంకోచంగా ఉపసంహరించి, లాంఛనముగా నన్ను ఆహ్వానిస్తే తిప్ప, ఆత్మగౌరవము గలవాడెవ్వడును సభికుడౌడు అని నేను వాదించాను మళ్ళీ ఏమీ జరుగలేదు ఇందు తప్పొప్పులు నిర్ణయించడం నా పనిగాదు. కాని నేను ముందుగాగాని, అమర్యాదగాగాని ప్రవర్తించలేదని నేను చెప్పుకోగలను

వైస్రాయి కార్యవర్గం

సిక్కులు చేరుటకు ఒప్పుకొనరు

కాంగ్రెసుతో సిక్కులు ఏకీభవించెదరు

లాహోరు, సెప్టెంబరు 15.—

ఢిల్లీ అసెంబ్లీసభ్యులగు సర్దారు మంగళసింగుగారు కాంగ్రెసు ప్రెసిడెంటు మౌలానా అబుల్‌కలాంఆజదుగారికి యీక్రిందిరీతిగా తంతి వార్త పంపిరి

కాంగ్రెసుతోనే సిక్కులు ఏకీభవించెదరు. వైస్రాయికార్యవర్గంలో సిక్కుతరపున ఒక సభ్యుని చేర్చుకోవలసినదిగా కోరుచు తారాసింగుగారును ఆయన అనుచరులను పయత్నించుచున్నారు గాని వారి వైఖరిని జాతీయపక్షమునకు చెందిన సిక్కులందరును ఖండించుచున్నారు

అందమైన వైట్‌రోస్ యొక్క ఇంపైన వాసన . . .

మీగడను పోలు వినోలియా సబ్బుబిళ్లలో తెల్లరోజా పుష్పముయొక్క ఇంపైన వాసన ఉన్నది. సువాసనతోనిండిన దీని నురుగులో చేతులను కడుగుకొనుము. దాని ఇంపైన వాసనను ఆనందించుము. ఇది నీకు ఎంత చల్లదనమును, సువాసనను ఇచ్చుచున్నదో చూచితివా! ఎంత అందము! వినోలియా గొప్ప సుఖమునొసగు సోపు. దీనిని అందరును అనుభవించవచ్చును.

VINOLIA CO., LIMITED, LONDON, ENGLAND WR. 4-169 55 TL

సెంటుపాల్సు కెథీడ్రలు

బాంబును తప్పించిన వివరములు

లండను, సెప్టెంబరు 16 —

సెంటుపాల్సు కెథీడ్రలు పడమటికొస మీపంగా లండనులోపడిన బాంబులన్నిటి కన్న పెద్దదిపడినది. దానివల్ల ఆ ప్రార్థనా మందిరము నాశనము కాకుండా కాపాడి కథ దేశభద్రతా మంత్రివర్గ ప్రకటనలో తెలుపబడినది.

బాంబుపరిహారణదళము లెప్టెనెంటు డేవీసు గారి నాయకత్వమున త్రవ్వడానికి ప్రారంభించగా, ఆరు అంగుళముల పెద్దవాయువుగొట్టము బద్దలగుట చూచారు ముగ్గురు మనుష్యులు ఆ వాయువువల్ల పడిపోయి యుండిరి నుండుచుండిన ఆ పెద్దగొట్టము గంతి చూడవలెనని కోరగా కంపెనీవారువచ్చి గొట్టములోని వాయువు రాకుండజేసారు.

దళమువారు 27 అడుగులలోతు త్రవ్విన తర్వాత ఆ బాంబు కనపడింది. అది 8 అడుగుల పొడుగు, ఒకటన్నా బరువు. దానికి ప్రాణాంతకమును, తాకితే ఉపద్రవకరమునైన ఫ్యూజు (తీగెలు) ఉండినవి.

అతి కష్టము మీద, ప్రత్యేకమైన గొలుసులతో రెండులారీలు ఒకటివెనక నొకటి పెట్టి, ఆబాంబును పైకిలాగి, ఏనిమిషమైనా ప్రేలుడువల్ల ఉపద్రవము కలుగగలప్పటికినీ, లెప్టెనెంటు డేవీసు ఆలారీలను అతి గంగా హోక్నీ బురదగుంటలవద్దకు తోలుకొనిపోయి, ఆబాంబును అందులో పడవేసెను. కెథీడ్రలుకును, బురదగుంటలకును మధ్యనున్న వీధులలో జనులు లేకుండునట్లు పోలీసులు చూచిరి.

ఇవాళ, హోక్నీబురదగుంటలలో ఆబాంబు ప్రేల్చబడినది. అది వందఅడుగుల వెడల్పుకన్నము కలుగజేసింది. దూరాననుండిన కిటికీలు గజగజ లాడిపోయినవి.

బకింగుహాం రాజమందిరముపై బాంబులు

జననష్టము లేదు

లండను, సెప్టెంబరు 15 —

ఇవాళటి దాడులలో మళ్ళీ బకింగుహాంరాజ మందిరముపై బాంబులు వేయబడినవని తెలుస్తున్నది. జననష్టము ఏమీ కలుగలేదు.

రాజమందిరముపై బాంబులువేయుట ఇది మూడవసారి. రెండు బరువు బాంబులున్ను, కొన్ని చిన్న చిచ్చుబాంబులున్ను రాజమందిరముపై గురిపెట్టబడినవని తెలుస్తున్నది.

మొదటి హెచ్చరికలో రెండు బాంబులు, ఒకటి రాజమందిరభవనముపైను, రెండవది పచ్చికబయలు మీదను, పడినవి. ఏదికూడా ప్రేలలేదు. అదే సమయమున రాజమందిరప్రాంగణములో కొన్ని చిన్న చిచ్చుబాంబులు పడినవి. కొన్ని గడ్డిలో మంటలు కల్పించినవి. వీటిని రాజమందిరములోని ఏ ఆర్. పి. వారును, పోలీసులున్ను త్వరగా అణచివేశారు. అప్పుడు రాజు రాణి గార్లు అందు కొపురముండలేదు. నౌకర్లు కూడ కొద్ది మంది మాత్రం ఉండిరి. వారందరు భూగర్భ రక్షణలలో నుండిరి. జననష్టము కలుగలేదు

రాజదంపతులకు బొంబాయి గవర్నరు సందేశము

బొంబాయి, సెప్టెంబరు 15 —

బకింగుహాం రాజమందిరముపై బాంబులు వేసిన తర్వాత రాజుగారికి బొంబాయి గవర్నరు యీ క్రిందిదేశ సందేశము పంపెను. "రాజదంపతులు తమ రిరువురును నిరపాయముగా నున్నందుకు ఈ రాజధానివారంతా కృతజ్ఞతా సంతోషముతో నున్న సంగతి తమకు వినయవిధేయులతో తెలియబరుచుకొనుచున్నాను."

శత్రువిమానమును కూల్చుట

లండను, సెప్టెంబరు 15 —

ఇవాళఉదయం రెండు గనులకుడిచేవాలు తమఫిరంగులు ప్రయోగించి ఒక శత్రువిమానమును కూల్చినవి నావలలో జననష్టముకలుగలేదు-అని అడ్మిరాలిటీవారి ప్రకటన తెలుపుచున్నది.

ఫ్రెంచి కాలనీలు ఏకీభవించవలెను

న్యూ కాలిడోనియా ఫ్రెంచిగవర్నరు విజ్ఞప్తి

సిడ్నీ, సెప్టెంబరు 16:—

ఫ్రెంచి కాలనీలలోనివారందరును ఏకీభవించవలెనని జనరలు డెనెనుగారు విజ్ఞాపించుచు ఒక ప్రకటన చేసిరి

ఆస్ట్రేలియావద్ద నున్న న్యూ కాలిడోనియాలను ఫ్రెంచికాలనీకి వారు గవర్నరుగా నియమింపబడియున్నారు. వారు ఇంతకుపూర్వము దక్షిణ పసిఫిక్కు మహాసముద్రంలోని ఫ్రెంచి సైన్యమునకు అధిపతిగా వ్యవహరించుచుండిరి.

అమెరికాలో నిర్బంధ సైనికశిక్షణ శాసనము

165 లక్షలమందికి శిక్షణ మొసంగబడును

వాషింగటను, సెప్టెంబరు 16 —

అమెరికా సంయుక్తరాష్ట్రములలో, నిర్బంధ సైనిక శిక్షణ శాసనమునకు అనుమతించుచు ప్రెసిడెంటు రూజువెల్టుగారు సంతకము చేసిరి.

ఈ చట్టము అమలుపరిచే 165 లక్షలమంది నిర్బంధవిధిగా సైనికశిక్షణం పొంది సైనికులుగా చేరాలి 21 సం॥ వయస్సు మొదలు 35 సం॥ వయస్సు గలవారు పైజెప్పిన 165 లక్షల వరకు లెక్క తేలగలరు.

రూజువెల్టు ప్రకటన

రూజువెల్టుగారు యీ క్రింది రీతిగా ప్రకటన చేసిరి.

సైనికశిక్షణకు నిర్ణయింపబడిన వయస్సు గల వారందరు 16-10-40 తేదినుండి రిజిస్టరుచేయించుకోవలెను. పేర్లురిజిస్టరుచేయుట పూర్తిఅయిన ఒకమాసములో వారందరును సైనికదుస్తులను ధరించి పటాలములకు తయారుకావలెను. అటుపిమ్మట మరికొన్ని వాయిదాలుగా మరికొన్ని మురాలుగా మరికొంతమంది సైనికశిక్షణకుచేర్చుకోబడుదురు ఒక్కొక్కమురాలో 1లక్షమందిగాని లేక 1లక్ష 25వేలమందిగాని చేర్చుకోబడుచుందురు. జనవరి మాసంనాటికి 4లక్షలమంది చేర్చుకోబడవలెను. మార్చిమాసంనాటికి 9 లక్షలమంది చేర్చుకోబడవలెను.

దేశంలోని ఫ్యాక్టరీలనుకూడా అమెరికా ప్రభుత్వం వశపరచుకోగలదు. అనేకఫ్యాక్టరీలను ప్రభుత్వంవారే అద్దెయిచ్చేమరకులమీద వశపరచుకోగలరు. (రూటరు)

హంగరీవారిని పదినాళ్లు హింసించారట

రుమేనియా సైన్యమువెనిందట

ఉభయ దేశములస్థితి ఇంకా విషమముగానుండుట

బుడాపెస్టు, సెప్టెంబరు 15 —

హంగరీకి దత్తంచేయబడిన ప్రాంతాలలో నివసించుచుండిన హంగరీవారిని పదిదినాలు రుమేనియాసైన్యము హింసించి భీతావహరాజ్యాన్ని సాగించినదని అర్థాధికారప్రకటన నందిస్తున్నది

ఇంకా రుమేనియనుఅధికారం క్రిందనున్న 7 లక్షల హంగరీవారిపైనకూడ రుమేనియనులు కసిదీర్చుకొంటున్నారనిన్ని, ఉభయదేశ సంబంధములలో క్లిష్టత ఇంకా అలాగేఉండుట ప్రత్యక్షమనిన్ని ఆప్రకటనలో చెప్పబడింది.

అమెరికా ఫాక్టరీలో ప్రేలుడు తర్వాత

జర్మనుసుకాము సోదా

కెన్విలు (న్యూజెర్సీ), సెప్టెంబరు 15 —

సెప్టెంబరు 12 న హెర్కులీసు మందుఫాక్టరీలో ప్రేలుడు జరిగింది. దానికి పర్యవసానముగా ఇవాళ 18 మంది స్థానిక షెరీఫులు న్యూజెర్సీలోని అండోవరుదగ్గర జర్మను అమెరికనును నడుపుచున్న సుకాముపైదూకి, విప్లవ సారస్వతమును, పెలిస్కోపు దృష్టిగల తుపాకిని పట్టుకొనిరి తర్వాతసుకాముకు తరుచుగా వచ్చే వారిపేర్లను, ఫాక్టరీలో పనిచేసేవారి పట్టికలో పోల్చిచూచారు.

సెప్టెంబరు 12 ఫాక్టరీలో కొంతభాగమును భగ్నమొనర్చిన ప్రేలుళ్లలో 39 మంది హతులైనారట

సైనికశిక్షణ అక్టోబరు 15 తేదీ ఆరంభం

వాషింగటను, సెప్టెంబరు 17 —

అమెరికా సంయుక్త రాష్ట్రములలో అక్టోబరు 15 తేదీ నుండి 3,570 మంది సేవనలు గార్డులుగా సైనిక శిక్షణమును పొందుటకై హాజరు కావలెను. నేడు 60 500 మంది శిక్షణకు హాజరైరి. వీరుగాక పైజెప్పిన వారు అక్టోబరు 15 తేదినుండి రక్షణ పొందవలెను. (రూటర్)

మెల్బోర్ను, సెప్టెంబరు 16 —

ఆస్ట్రేలియాలో బ్రిటిషు సామ్రాజ్యావసరములకై వైమానికులను తర్ఫీదుతేయుటకు మరొక 7 శిక్షణాలయములు యీ సంవత్సరాంతములోగా యేర్పాటు చేయబడునని ఆస్ట్రేలియా ప్రధాని మెంజీసుగారు తెలియజేసిరి.

బ్రిటిషు వైమానికుల ప్రతాపమును అభినందించుట

లండను, సెప్టెంబరు 16 —

జర్మనీలో నున్నట్టియు, జర్మనీచే ఆక్రమింపబడినట్టియు ప్రాంతాలలోని రేవులలోని నావలమీదను, అచట సైనికస్థావరములను ధ్వంసము చేసివచ్చినందుకు బ్రిటిషు వైమానికులను అభినందించుచు బ్రిటిషు విమానదళ శాఖామంత్రి సర్ ఆర్చిబాల్డు సింక్లేరుగారు ఒక అభినందన సందేశమును పంపిరి. (రూటరు)

శత్రుదేశములపై బ్రిటిష్ విమానదాడి

విపరీతనష్టము కలుగజేయబడెను

లండను, సెప్టెంబరు 16. —

యుద్ధము ప్రారంభమైనతరువాత మొదటిసారి గతరాత్రి బర్లినులో రెండు విమానదాడి హెచ్చరికలు గావింపబడెను.

వేకువజామున బర్లినుపై దాడి

నేడు వేకువజామున బర్లినుపై గావింపబడిన దాడివిషయమై విమాన మంత్రివర్గమువారి న్యూస్ సర్వీసు ఈ క్రిందివిధముగా చెప్పుచున్నది

గొప్ప బ్రిటిషు విమానదళము జర్మను రాజధాని పట్టణముపైకిపోయి వాయవ్యదిక్కున సైనిక ప్రాముఖ్యముగల స్థానములను బాంబు వేసెను. టెంపెల్ హోఫ్ ఎయిర్‌పోర్టు, పవర్ స్టేషనుపై మరల బాంబులు వేయబడెను. ఇవి పూర్వదాడులలో నష్టపడియుండెను. మన విమానములపై శత్రువుల ఫిరంగులు వేల్పబడెను, కాని మనవిమానములకు దెబ్బతగులలేదు బర్లినులో గాలిదుమారమువచ్చుటచేత మన విమానములో నొకదానికి ఒకఇంజను చెడిపోయెను. కాని వైమానికుడు ఒకయింజనుతో విమానమును నడుపుకొనుచు టెంపెల్‌హోఫ్ ఎయిర్‌రోడుపై బాంబులు వేసెను. 45 నిమిషములైనతరువాత చెడిపోయిన ఇంజను పనిచేయదొడగెను.

ఆదివారము రాత్రి దాడులలో డచ్చి, బెల్జియను, ఫ్రెంచితీర శత్రుస్థానములపై బాంబులు వేయబడెను. ఏ ప్రదేశములనుండి శత్రువులు ఇంగ్లాండుపై దాడిపడలుదురని అనుమానముగా నున్నదో ఆ ప్రదేశము లన్నిటిపైనను బాంబులు వేయబడెను. గత రాత్రి వలెనే ఈ రాత్రికూడ ఆంట్వర్పులోని నావలపై బాంబులువేయబడెను. ఇంగ్లండుపై దండయాత్రచేయు నుద్దేశ్యముతో యిచ్చట కొన్నివారములనుండియు చాలనావలు ఏకత్ర పంపబడుచుండెను.

దాడివివరములు

గతరాత్రి ఆర్. ఏ ఎఫ్. వారు బర్లినులో సైనికస్థానములపై బాంబులు వేసిరి అని ఒక విమాన మంత్రివర్గము వారి ప్రకటన తెలుపుచున్నది మరియు దానిలో నీ క్రిందివిషయములు కలవు. హాంబర్గు, విల్ హెల్మ్‌స్ హెవెను, ఫ్లషింగు, ఆస్టెండు, డన్‌కర్కు, కెలే, బోలోన్, హాం, ఆస్నబ్రక్, సోస్టు, క్రెఫెల్డు అను ప్రదేశములలో రేవుస్థలములలో నావలపై బాంబులు వేయబడెను. హాంబర్గులో గుడ్సుస్టేషనులోను, రీన్ యందలి రైల్వేజంక్షనుపైనను బాంబులు వేయబడెను. టెర్‌షెలింగ అను ప్రదేశమువద్ద ఒక శత్రు యుద్ధనావపై సూటిగా బాంబువేయబడెను. ఎల్బనది ఎగువరేవులో ఒకనూసెనావమీదను పప్లయి ఓడమీదను బాంబులు వేయబడెను డచ్చి కోస్తాలోని కెన్వాయిలమీద బాంబులు వేయబడెను. రెండు పప్లయి నావలు ముంచబడెను. తక్కినవి తీవ్రముగా వత్తపరుపబడెను. లీహావరు డాకులపైగూడ దాడులు జరిగెను అచ్చట నావలమీదను, నావలు కట్టివేయబడిన రేవులమీదను బాంబులు వేయబడెను. మన విమానము లన్నియు క్షేమముగా తిరిగివచ్చెను విమానదాడి రాత్రి 10-30కు ప్రారంభమై సెన్నెలలో 8 గంటలు జరిగెను. క్రిందినుండి ఫిరంగులు నిరంతరము ప్రేల్చబడుచుండెను మనబాంబర్లు నిర్ణీత స్థానములలోనికి వెళ్లి బీభత్సము గావించెను. ఓడలపై బాంబులుపడి అవి తగులబడెను.

రాత్రి 8 గంట లసమరికి ఒకరేవు సంపూర్ణముగా అగ్నిజ్వాలతో నిండిపోయెను. ఐదను దాడి ఆగలేదు రేవుస్థానములు, జెట్టీలు, పరుకులనావలు, తగులబెట్టబడెను. ఆస్టెండు, బోలోనలలో చాల నష్టము కలిగింపబడెను. హాంబర్గైల్వేస్టేషనులో బాంబులుపడి చాలనష్టము కలిగెను ఈపట్టణము జర్మనీరైళ్ల కేంద్రస్థానము కెలేవద్ద కాన్‌గ్రెజ్ నెజ్‌లో బారుఫిరంగులపై బాంబులు వేయబడెను చుట్టుప్రక్కల అడవులు నిప్పంటుకొని ఈఫిరంగులమీదికి కమ్ముకొనెను.

దండయాత్రకు అంతరాయములు

బ్రిటిషువారు శత్రుస్థానములపై బాంబులు వేయుటవలన ఇంగ్లండుపై దాడికి అంతరాయములు కలిగినట్లు ప్రెస్ అసోసియేషను విమానవిలేఖరి వ్రాయుచున్నాడు జర్మనులు ఇంగ్లండుపై దాడి వెడల బ్రయత్నించునో ఇంగ్లండు మధ్యభాగస్థలములయందు యిప్పటి కంటె యెక్కువ గొప్పదాడులు జరుగవలసి యున్నదని అంగీకరింపబడుచున్నది. బ్రిటిష్ బాంబర్లు దండయాత్ర యెక్కడనుండి ప్రారంభమగునో ఆప్రదేశములకు చాలనష్టము కలిగించి శత్రువుల యేర్పాటులన్నిటిని తారుమారుచేసిరి. ఇది శత్రువులసన్నాహములకు చాలవరకు అంతరాయము కలిగించెను. కాని జర్మనులు హెచ్చుగా తమసామగ్రిని సమకూర్చుటను పూర్తిగా ఆపలేదు ఇదివరకుమాదిరిగా జర్మనీవారు విమానములను ఉత్పత్తిచేయలేకపోరు ఇంగ్లండుపై వారికి చాలనష్టముకలిగినది. జర్మనీలో నూనె టాంకులు మున్నగు వానిపై హెచ్చుగా బాంబులు వేయబడెను. కనుక నూనెకు జర్మనీ యిబ్బందిపడవలసివచ్చెను. రుమేనియా, రష్యాలనుండి వచ్చు నూనె జర్మనీకి చాలదు బ్రిటిషు నౌకాదళము తూర్పుమధ్యధరా సముద్రములో నుండిగా ఈ రెండుదేశములనుండి వచ్చు నూనెలో చాలభాగము రయిలు మీదగాని, డాన్యూబ్ నదిమీదగాని రావలసియుండును. కనుకవిస్తారముగా వచ్చుటకు వీలుండుగు రయిలుమార్గములను బ్రిటిషువారు బాంబువేయుటచేత తోడ్లపై వారు యుద్ధ సామగ్రి తెప్పించుకొనవలసియుండును. బ్రిటిష్ బాంబర్ల చర్యలవలన జర్మను ప్రజలు నిరుత్సాహపడుచున్నారని తెలియుచున్నది. ఇందువల్ల బ్రిటిష్‌వారికి ప్రోత్సాహకరమగు స్థితిగతులేర్పడినట్లు విలేఖరి వ్రాయుచున్నాడు.

రాజుగారు విండ్సర్ ప్రభువు అభినందనములు

లండను, సెప్టెంబరు 16 —

రాజుగారు బకింగుహాం ప్యాలెస్ దాడిలో రక్షింపబడినందుకు భూమాన్ ప్రజలపక్షమునను, ప్రభుత్వపక్షమునను విండ్సర్‌డ్యూకు తంతివార్తనంపియున్నారు. ఇట్టి సందేశములు సామ్రాజ్యమంతటినుండియు వచ్చినవి.

బ్రిటిషువారి ధైర్యమునకు అమెరికావారి ప్రశంస

న్యూయార్కు, సెప్టెంబరు 16 —

ఉదయము పత్రికలన్నిటిలోను బ్రిటిష్‌వారి ధైర్యసాహసములను ప్రశంసింపబడుచున్నవి '175 జాజీ విమానములు పడగొట్టబడినవి' అని పెద్దశీర్షికలు పత్రికలనిండ కలవు. తమ లండను విలేఖరులనుండి వచ్చిన వర్ణనలతో పత్రికలు నిండియున్నవి.

న్యూయార్కు హెరాల్డుట్రిబ్యూన్ యిట్లు వ్రాయుచున్నది —

బ్రిటిష్ ఫైటర్ విమానదళములను ధ్వంసము చేసి లోనికి ప్రవేశింపవలెనని ఆదివారమునాడు జర్మనులు ప్రయత్నించిరి. కాని వారు అట్లు చేయలేకపోయిరి. నాగరకతను రక్షించుచున్న ఆంగ్లవిమానదళము చెక్కు చెదరకున్నది నాజీ బాంబరు యింతకొద్దిగా వచ్చినందుకు లండను వాసులు ఆశ్చర్యమందుచుండిరి ఇందుకు బ్రిటిష్ ఫైటర్లే కారణము చాల జర్మనువిమానములు నేలకొరు మరల్చబడెను. బ్రిటిషు విమానములనుండి నిమిషమునకు 960 బాంబులు కొల్చబడుటయాపి భయపడి తక్కినవి పారిపోయెను అని పత్రికవ్రాసెను.

న్యూయార్కు టైమ్సు

బ్రిటిషువారు ధైర్యముగా ప్రతి ఘటించుచున్నారు లండనుప్రజలు బలహీనతను ప్రకటించుటలేదు ఆర్.ఎ.ఎఫ్ వారు జర్మనీలోను, జర్మనీవారు జయించిన యితర ప్రదేశములలోను బాంబులు వేయుచున్నారు. దీనివలన నష్టము విశేషముగా జరుగుచున్నది. కాని నష్టమును ప్రపంచమునకు నాజీలు తెలియనిచ్చుటలేదు

ఆఖరువరకు బ్రిటను తన్ను రక్షించుకొనును

జపానీస్ డోమీ యేజన్సీ ప్రధాన విలేఖరి ఈవిధముగా తెలుపుచున్నాడు.

బ్రిటిష్ వైమానికరక్షణము, కొత్తబెలూను బ్యారేజి యిదివరకుకంటె చాల అభివృద్ధి చేయబడినది. చాలమైళ్లవరకు బ్రిటిష్‌వారి రక్షణ యేర్పాటులు కలవు మూడువేలలక్షతము యిట్టి యేర్పాటు లుండునని యూహింపుట వీలయ్యెడిది కాదు. జర్మనులు దండయాత్రకు గడంగవలసినచో వెంటనే గడంగవలెను. కాని ఆఖరువరకు బ్రిటను తన స్వదేశమును రక్షించుకొనును. (రూటరు)

మాజీ ఫ్రెంచి ప్రధానులు జెయిలులో ఉంచబడిరి

వారు జర్మనీతో ఫ్రాన్సును యుద్ధానికి పురికొల్పిరను నేరారోపణము

లండను, సెప్టెంబరు 16.—

ఇదివరలో ఫ్రాన్సుకు ప్రధానమంత్రులుగా నుండిన రేనోగారును, డెలాడీరుగారును, బంగారును, మాండెలుగారును చెరసాలలో ఉంచబడిరి వారు ఫ్రాన్సును జర్మనీతో యుద్ధానికి పురికొల్పుటకు కారకులని నేరారోపణ చేయబడెను.

వారు వేర్వేరు చెరసాలలో ఉంచబడిరి వారు జెయిలు వార్డరులతో కలిసి భోజనంచేయుచున్నారు వారి భోజనపు ఖర్చును వారే భరించుచున్నారు.

జర్మనీలోని మార్గరైను ఫ్యాక్టరీలు మూయబడుట

తిరిగి యీమాసం పని ప్రారంభించును

లండను, సెప్టెంబరు 16:—

వెన్నకు బదులుగా అంగుకు సమానమైన మార్గరైను అను పదార్థమును తయారు చేసే ఫ్యాక్టరీలు జర్మనీలోనివి గత 2 మాసములనుండియు మూయబడిన పనియు తిరిగి యీ మాసంలో ఆ ఫ్యాక్టరీలు పని చేయునరియు జర్మను రేడియోలో చెప్పబడెను.

3 అమెరికావిమానాలు న్యూఫవుండ్లాండు చేరినవి

సెయింటుజాను, సెప్టెంబరు 16 —

న్యూఫవుండ్లాండులో కొన్ని నౌకాశ్రయములను రేవులను విమానాశ్రయములను అమెరికా సంయుక్తరాష్ట్రములకు ఇచ్చుటకు ఇంగ్లాండు ఒప్పుకొన్నది. కనుక న్యూఫవుండ్లాండులో ఏ రేవులు ఏ విమానాశ్రయములు అమెరికాకు అక్కరకు రాగలవో పర్యాలోచన చేయుటకై 3 అమెరికనువిమానాలు న్యూఫవుండ్లాండులోని ఒక విమానాశ్రయానికి చేరినవి అమెరికాప్రభుత్వంతాలూకు ప్రవీణులు అడ్మిరలు గ్రేస్సు హేడ్ గారి నాయకత్వంక్రింద కొందరు న్యూఫవుండ్లాండు చేరిరి. (రూటరు)

అట్లాంటికుమహాసముద్రంలో అమెరికను యుద్ధనౌకాశ్రయములు

యుద్ధనావలు పంపబడుట

సాంటియాగో (కాలిఫోర్నియా) సెప్టెంబరు 17 -

అమెరికా సంయుక్తరాష్ట్రముల తాలూకు యుద్ధనావలు నిన్న హోనోలూలూ లంకనుండి అమెరికా సం॥ రా॥ పసిఫిక్కు తీరములోని రేవులకు పోయినవి. అమెరికా సం॥ రాలు, నౌకాశాఖా కార్యదర్శి కర్నలు నాక్సుగారు యిట్లు తెలియజేసిరి. ఈ యుద్ధనావలు మరమ్మతుకొరకై పసిఫిక్కు మహాసముద్రములోని హోనోలూలూ లంకనుండి అమెరికాకు తిరిగి వచ్చినవి ఆ యుద్ధనావలలోని నౌకాదళమున 15 దినములు విశ్రాంతి ఉండుట కొరకై ఆ నావలు రప్పింపబడినవి. ఇప్పుడు వచ్చినవి గాక మరొక రెండు మురాలుగా మరికొన్ని నావలు రాగలవు ఒక్కొక్క మురాలో 30 నావలు ఉండును.

అట్లాంటికుమహాసముద్రంలో అమెరికావారికి బ్రిటిష్‌వారిచే యివ్వబడిన కొన్ని నౌకాశ్రయములను అమెరికా ప్రభుత్వం వెంటనే ఆక్రమించుకొని ఉపయోగపరచుకొనును కాని ఆలస్యము చేయదు.

నికారగువాగండా ఒక కాల్వను నిర్మించుటనుగూర్చి నేను ప్రస్తుత పరిస్థితులనుబట్టి అంగీకరింపజాలను.

పనామాకాల్వలో మరొకలాకును నిర్మించడం పని చాలా చురుకుగా జరుగుతున్నది ఇది చాలా ముఖ్యమైనది. పనామాకాల్వమీదకు విమానాలతో మాత్రమే శత్రువులు దండెత్తి రాగల్గుదురు. అందువల్ల ఎక్కువవిమానాలు, సిద్ధపరచబడుచున్నవి. ఎక్కువ విమానాశ్రయములు ఏర్పాటు చేయబడుచున్నవి.

విమానదాడి బాధితుల సహాయనిధి

ఆస్ట్రేలియాలో విరాళములవసూలు

మెల్బోర్ను, సెప్టెంబరు 16 —

విమానదాడులవల్ల బాధితులను వారిసహాయార్థం 260 కేలపౌనులు విరాళములద్వారా వసూలుచేయబడెను. ఇంకను విరాళములు వచ్చుచున్నవి (రూటరు)

ఆఫ్రికాలో విరాళముల వసూలు

26,000 పౌన్లు

డర్బాన్సుబర్గు, సెప్టెంబరు 16 —

లండనులో విమానదాడులవల్ల నష్టపడి బాధపడుచున్నవారి సహాయార్థం ఆఫ్రికాలో విరాళములు వసూలుచేయబడుచున్నవి. డర్బనులో 17 వేల పౌనులు డర్బాన్సుబర్గులో 5 వేల పౌనులు కేపుటవునులో 6 వేల పౌనులు వసూలైనవి.

రాజదంపతులను యీజిప్టురాజు అభినందించుట

ప్రాణగండము తప్పినందుకు సంతోషము

కైరో, సెప్టెంబరు 16.—

బకింగుహాం రాజమందిరంమీద బాంబులు పడినప్పుడు ప్రాణగండం తప్పినందుకై రాజదంపతులను అభినందించుచు యీజిప్టురాజు అరు ఫరూకుగారు 'ఇంగ్లాండు రాజదంపతులను అభినందించుచు తంతివార్త నంపిరి. వారికి యిట్టే భగవంతుడు తోడ్పడి వారిని రక్షించవలెనని ఫరూకుగారు కోరిరి. బాంబులు పడుచున్న ప్రాంతాలను పరిశీలించుటకు రాజదంపతులు పాహాసీంని పర్యటనం చేయుచున్నందుకు ఫరూకురాజుగారు తామెంతయు రాజదంపతుల ధైర్యమును కొనియాడుచున్నామని తెలియజేసిరి.

కాంగ్రెసేతరపక్ష మంత్రివర్గముల ఏర్పాటు

బొంబాయిలో ఆలోచన జరుగుతుందట

పాగీగారు సభను సమావేశపరచుట

నాగపూరు, సెప్టెంబరు 16:—

మధ్యరాష్ట్రములలో కార్మికశాసనసభ్యుడైన జి. యస్. పాగీగారు సెప్టెంబరు 29 న బొంబాయిలో కాంగ్రెసేతర సర్వపక్షనాయకుల సమాలోచనసభ సమావేశపరచ సంకల్పించి, యం. ఏ. జిన్నా, సర్ చిమన్‌లాలు సెటల్వాడు, డా॥ అంబేద్కరుగారు, సర్ కావాస్జీ జిహాంగీరు, సర్ హెచ్. పి. మోడీ, జమ్నాదాసు మెహతా, కే. యఫ్. నారిమను, డా॥ యస్. బి. ఖరే, యం. యస్ అనే, వి డి సావర్కరుగారు, గోదావరీ శమిశ్రాగార్లకు, ఇతరులకు ఆహ్వానములు పంపినారట.

రాష్ట్రములలో కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గములను ఏర్పాటు చేయడానికి వీలవుతుందా అని చర్చించుటకును, అది సాధ్యపడకపోతే, యుద్ధనిర్వహణలో అనధికారాభిప్రాయము కలిసి పద్నాలుగున ముఖ్యపక్షముల ప్రతినిధులను అనధికార సలహాదారులను నియమించవలసినదని బ్రిటిషుప్రభుత్వమీద ఒత్తిడి కలగజేయడానికిన్నీ ఈసభ సమావేశపరుపబడుచున్నదట

సార్వభౌమునికి అభినందన సందేశములు

మదరాసు, అసాముగవర్నరులుపంపుట

ఉదకమండలం, సెప్టెంబరు 16:—

శుద్ధిపూర్వకముగా బకింగుహాము రాజమందిరముపై గావింపబడిన విమానదాడినుండి అవృషదళమున తప్పి క్షేమముగానున్నందుకు రాజదంపతులకు రాజధాని ప్రజలందరి సంతోషమును తెలుపుచూ విధేయతతో మదరాసు గవర్నరుగారు సందేశము నంపిరి.

అసాముగవర్నరు సందేశము

షిలాంగ్, సెప్టెంబరు 16:—

దైవానుగ్రహముచే రాజదంపతులు క్షేమముగానున్నందుకు అసాముప్రజల అభినందనములను రాజదంపతులకు అసాము గవర్నరుగారు తెలుపుచూ కేబిలుపంపిరి. (అ. ప్రె)

కడపటి వార్తలు

పైలు ఇంజను భటులు మరణించిరి

లండను, సెప్టెంబరు 17:—

గత రాత్రి లండనుపై జరిగిన విమానదాడిలో మంటలను ఆర్పుటకు వచ్చిన ఫైరు ఇంజను భటులు కొందరు మరణించిరి. లండను ఆస్పత్రిలో రోగులశాల యొకటి నాశనమైనది. కాని జనహాని కలుగలేదు. పూలుండే భాగ మొకటి గొప్ప ఫ్యామనులకు నిలయమైన భాగము నాశనమైనది. మరొక భాగంలో 200 మంది ఒకనేల సొరంగములో దాగియుండుటవల్ల ప్రాణగండమును తప్పించుకొనిరి.

నేటి మొదటి విమానదాడి

నేటి మొదటి విమానదాడి హెచ్చరిక ఉదయము చేయబడెను. భద్రనాదములు 5-25 గంటలకు చేయబడెను లండను వాయవ్యభాగంలో ఒక జర్మను విమానం బాంబులను వేసెను.

నిమ్లండ్సులో ఒక పట్టణంమీద ఒక జర్మను విమానం పడగొట్టబడెను.

ఈ ఉదయం విమానదాడి హెచ్చరిక

లండను, సెప్టెంబరు 17 —

ఈ ఉదయం రెండోసారి లండనులో విమానదాడి హెచ్చరిక 7-2 గంటలకు చేయబడెను 46 నిమిషము లైనతరువాత భయం లేదని ప్రకటించారు. (రూటరు)

ఉచితము ఉచితము ఉచితము

ఫ్యాన్సీ రిస్టువాచీలు 1940 మోడలు

6 గుండ్ల ఆటోమాటిక్ రివాల్వరు లైసెన్సులేదు



దాని ఆకారముపైన చూపబడినది. నిజమైన రివాల్వరువలె కనబడి అంత శబ్దము చేయును బరువు 15 ఔన్సులు. పొడుగు 7 అంగుళం. దీనితో ఆరు గుండ్లను వరుసగా కాల్చవచ్చును దాని గొప్ప ధ్వనితో అడవి మృగములను గూడ పారద్రోలవచ్చును. నిజముగా దొంగలనుండి శత్రువుల నుండి తప్పించుకొనుటకు మంచి రక్షణము. లైసెన్సులేదు. ఖరీదు 777 సెంటు 35 గుండ్లతో రు 4-8-0 లు. 888 సెంటు మంచిది గట్టి శిక్షు, 45 గుండ్లతో రు 5-13-0 లు. ప్రత్యేకముగా 1000 గుండ్ల ఖరీదు రు 3/-లు. బెల్టు కలిగిన కేసు రు 1-12-0. రివాల్వరు కూడ రు 0-12-0 లు పోస్టేజి వేరు.

ఉచితము:—ప్రతి రివాల్వరుతో 2 ఫ్యాన్సీ రిస్టువాచీలు యివ్వబడును. ఒకేసారి 3 రివాల్వర్లు కొన్నవారికి 6 ఫ్యాన్సీ రిస్టువాచీలున్ను, పోస్టేజి ఉచితము.

American Pistol Co.,
P. B. 27, (A. P. D. 100) AMRITSAR. (India.)

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ భాద్రపద బ॥ ద్వితీయ
సెప్టెంబరు 18 బుధవారం
బు॥ ద్వి రా 10-34 రేవతిపూర్తి వర్జం
సా 4-54 మొ 6-40 కు.
బ॥ తృతీయ సెప్టెంబరు 19 గురువారం
గు॥ తృ రా 12 38 రే ఉ 6-12 వర్జం
తె 4-26 మొ బృహస్పత్యస్తమయం



ఆంధ్రపత్రిక
1940-వ సం॥ సెప్టెంబరు నెల 17
మంగళవారము

అ. భా. కాంగ్రెసు

సంఘ నిర్ణయము

నిన్న అఖిలభారత కాంగ్రెసు సంఘము వర్కింగుకమిటీ తయారుచేసిన తీర్మానమును అధికసంఖ్యాకబలముతో నంగీకరించినది. ఆ తీర్మానముయొక్క ప్రాముఖ్యమును, విమర్శలన్నియు నైన పిదప, గాంధిమహాత్ముడు వివరించెను. "స్వరాజ్యమునకు మూలాధారమగు వాక్స్వాతంత్ర్యమును, పౌర స్వాతంత్ర్యమును ప్రతిపౌరుడును అనుభవించవలెను." అను సిద్ధాంతమే ఈ తీర్మానముయొక్క పరమార్థము.

స్వాతంత్ర్య సంపాదనమును గూర్చి యీ తీర్మానమున నేమియును లేదనియు, సమష్టిశాసనోల్లంఘనము నందుకు ప్రారంభించవలెననియు జేసిన విమర్శలకు మహాత్ముడు సమాధానమిచ్చుచు "మనము స్వాతంత్ర్యము నడుగుట కిది సమయము కాదు. దానిని పొందుటకు ప్రసాదించుట బ్రిటిషుప్రభుత్వపు శక్తికి మించినదని. భారతదేశము స్వతంత్రమైన దని బ్రిటిషు ప్రభుత్వమన్నంతమాత్రమున భారతదేశము స్వతంత్రదేశము గాజాలదు. భారతదేశము బ్రిటిషువారు పోయినపుడు తన్నుదాను రక్షించుకొన గల్గినపుడే స్వతంత్రముగ నుండగలదు. విదేశీయులెవరైనను పైకెత్తివచ్చినపుడు వారి నెదుర్కొనుటకు మనకు స్వయంశక్తి, బలము గావలెను." అని చెప్పిరి. ఆ బలము యెటుల గలుగగలదో మనమే నిర్ణయించుకొనవలెను. ఆయుధబలము నీదేశము గోరునో, అన్యదేశ సహాయమును గోరునో, లేక దౌర్జన్య రాహిత్యమార్గములను పటుతరముగ జేయునో ఆ విషయములను భారతీయులే నిర్ణయించుకొనగలరు. అనగా యిది స్వయంనిర్ణయ సూత్రమును ప్రతిపాదించుచున్నది. అదియే స్వాతంత్ర్యము.

గాంధిమహాత్ముడు యిపుడు స్వాతంత్ర్య సంరంభమును సమష్టిమార్గముల ప్రారంభింపక యేదో ఒక సారాంశముమీద వ్యక్తిగతముగ నాందోళన జేసి దానిని సాధింప దలపెట్టినను అది చాల ముఖ్యమైనది. ఆయన ఇప్పుడీయుద్ధమున భారతదేశము పాల్గొనరాదని దౌర్జన్య రాహిత్యమార్గముల ప్రచారము జేయగోరుచున్నాడు. అందుచేత నాజీ విజయమును ఆయన గోరుటలేదు. బ్రిటిషు అపజయమును గోరుటలేదు. అట్టియెడ యీ వైఖరి సమన్వయము జేసుకొనుట యెట్లు అని సామాన్యముగ నందరకును క్లిష్టముగ గాన్పించును. బ్రిటను అపజయము నపేక్షించనపుడు భారతదేశము మనుష్యులను ధనమును యుద్ధసహాయమునకై అర్పణ జేయుట అవసరము గాదాయని ప్రశ్నింపవచ్చును. అక్కడనే గాంధిమహాత్ముని అభిప్రాయములతో భేదకారణం మేర్పడుచున్నది. ఆయన దౌర్జన్య రాహిత్య మార్గముల నవలంబించి యుద్ధమునందు బ్రిటిషు అపజయము జరుగకుండ వలెనని కోరుచున్నాడు. ఆ మార్గములనే నాజీ దౌష్ట్యమును అణచివేయ వలెననియు గోరుచున్నాడు. వానినీ దేశమున బోధించవలెనను వాక్స్వాతంత్ర్యమునే యీ తీర్మానము గోరుచున్నది. ఈ ప్రచారము బ్రిటిషు ప్రభుత్వమువారి కార్యక్రమమును జరుగకుండ ప్రతిబంధకము గ నుండునని భయపడ నక్కర లేదనియు, వారి ప్రచారమును వారు జేసుకొన వచ్చునని యును గాంధిమహాత్ముడు చెప్పెను. జమీందారులు ధనవంతు లెందరో ధనసహాయమును జేసెదరు. యుద్ధమున పోరాడుటకు అనేక విధముల నాకార్యములందు సహకారము జేయుట కెందరో ముందుకు వచ్చెదరు. కాంగ్రెసు మాత్రము దౌర్జన్య రాహిత్య మార్గములనే అనుసరించుచు, యీ యుద్ధమును, జననాశమును, ఆస్తి నాశనమునుమాత్రము పనికిరాదని ప్రబోధింపగోరును. అందువలన శాంతమార్గముల రాయబారములు జరుగగలవని గాంధిమహాత్ముని నమ్మకము.

కాని యీ వాదము వైస్రాయి గాంకిగాని, బ్రిటిషు ప్రభుత్వమునకుగాని నచ్చుట కష్టము. బ్రిటను కీ సమయమున మనః క్లేశమును గలుగజేయుట యిష్టము లేదనుచు యీ మార్గము నవలంబించుట అట్టిదికాదా అను నభిప్రాయ మప్పుడే సిమ్లాలో నేర్పడినట్లు దెలియుచున్నది. ఇదివరలో వైస్రాయి చేసిన ప్రకటనలో దెల్పిన మార్గమును కాంగ్రెసు అంగీకరింపక యీ పద్ధతి నవలంబించుచున్న దే యని విచారించువారును గలరు. కాని మహాత్ముని యుద్దేశములను గమనించిన యెడల ఆయనకు నిజముగా బ్రిటనును కష్టపెట్టు భావమేలేదని తెలియగలదు. సమష్టి శాసనోల్లంఘనమును ప్రారంభించుట లేదనియు, అందుకు దగిన కాలమును దాసే నిర్ణయించు కొందుననియు, వైస్రాయితో మాట్లాడి అన్ని విషయములును ఆయనకు వివరించి చెప్పెదననియు, తరువాతనే కార్యనిర్ణయమును జేసెద ననియు గాంధిమహాత్ముడు చెప్పిన మాట లా అనుమానములను లేకుండ చేయవలెను. అఖిలభారత కాంగ్రెసుసంఘనిర్ణయము భారతదేశమున నధికసంఖ్యాకాభిప్రాయమును ప్రకటించు ననుటకు సందేహములేదు. జాతీయ ప్రభుత్వమును నిర్మించవలెనని అదివరలో కోరినపుడు బ్రిటిషుప్రభుత్వము దెల్పిన కారణము లిపుడు అడ్డురానక్కర లేదు. ఈ సమస్యను వీక్షించుటలో దృష్టి భేద ముండవలెను. దాని సరియైన విధమున పరిశీలించి వ్యక్తిగతముగ గాని, సమష్టిగ గాని యెట్టిశాసనోల్లంఘనమును జరుగుట కవకాశములు లేకుండ జేయుటకు వైస్రాయియు బ్రిటిషుప్రభుత్వమును ప్రయత్నించునని నమ్మెదము.

స్పెయిను

స్పెయిను దేశీయాంగమంత్రి యగు సనరుగారి బర్లిను యాత్రకు నేటి పరిస్థితులయందు ప్రత్యేకమగు ప్రాధాన్యము గలదనుట నిస్సంశయము. ఈ సంగ్రామమున స్పెయిను తుదివరకును ఎట్టి వైఖరియం దుండునో ఆంగ్ల దేశమున చాల మందికి అనుమానముగనే యున్నది. ఇటీవల కామన్సుసభయందుపన్యసించుచు లాయడు జార్జిగారు గూడ స్పెయిను తాటస్థ్యమునుగురించి తన కంత నమ్మకము లేదని పలికిరి. జిబ్రాల్టరును గురించి ఇటీవల స్పెయినునందు జరుగుచున్న ఆందోళనయు, ఫ్రాంకో సేనానియు ఇతర అధికారులును అపుడపుడు గావించుచున్న ప్రకటనలును, ఈ యనుమానముల నే మాత్రము తగ్గించుట లేదు. సనరుగారు, బర్లినునకు ప్రయాణమగుచు స్పెయినుకుగూడ సామ్రాజ్యవాంఛలు గలవని వెల్లడించిరి. ఐరోపాయందు మాత్రము తామ్రక్రొత్తిగ గోరు హక్కులు లేవని తెలుపుచు— తమ ఆస్తిని తమకు తిరిగి ఇచ్చుట — 'కోరిక' క్రిందకు రాదనిరి. అట్లనుటలో నతడు, జిబ్రాల్టరు నుద్దేశించి యుండును. ఆ రేవు ముదట స్పెయిను లోనిదే యైనను రెండువందలవత్సరములకుపైగా బ్రిటిషువారి స్వాధీనమున నున్నది. ఈ లోగా దానిని తిరిగి ఆక్రమించుటకు స్పెయిను ఎన్ని యో సారులు ప్రయత్నించెను గాని నెగ్గలేదు జిబ్రాల్టరు, అట్లంటికు మహాసముద్రమునుండి మధ్యధరాసముద్రమునకు ద్వారము వంటిది. అందుచే, ప్రాచ్య దేశములలో అపారమగు సామ్రాజ్యముగల బ్రిటను ఆ రేవును తన స్వాధీనమునం దుంచుకొనుట కింత వరకును ఎన్ని యో త్యాగముల నొనర్చి యుండెను. అయినను సంగ్రామానంతర మీ రేవు పరిపాలనయందు స్పెయినుకు గూడ భాగ మొసగుటకు బ్రిటిషుప్రభుత్వమువా రిటీవల వాగ్దానమొనర్చినటుల తెలియుచున్నది. కాని ఇది స్పెయినును పూర్తిగ సంతృప్తి పరచినటుల లేదు.

అయినను, హిట్లరు బలవంతపెట్టునో తప్ప, ప్రస్తుతము ఫ్రాంకో సేనాని జిబ్రాల్టరు నెపముగా, సంగ్రామమునకు దిగ సాహసించునని చెప్పుటకు వీలు లేదు. ఫ్రాంసునందలి, జర్మను అక్రమిత ప్రదేశములు, రాయలు విమానదళములకు గురియై ఏమగుచున్నవో ఫ్రాంకోసేనాని చూచుచునే యున్నాడు. అతిదారుణమగు సివిలు సంగ్రామమునుండి ఇటీవలనే బయటపడిన ఫ్రాంకోసేనాని, ఇంతత్వరలో స్పెయిను ప్రజలను మరియొక సంగ్రామ జ్వాలలకు గురిచేయుటకంటె అవివేకముండదు. బ్రిటను పైదాడి వెడలుట—కుప్పిగంతుల పంటిది గాదని తెలిసికొనిన హిట్లరు, తన ఆతురతలో బాగుగ నాలోచింపక, స్పెయినుమీదనూడ తనవైపున యుద్ధమున దింపజూచుట సహజము. జిబ్రాల్టరునకు తొందర గలుగజేసి, మధ్యధరాసముద్రద్వారమును మూసివేయునో, బ్రిటిషునౌకాదళము చీలిపోయి దుర్బలమగుననియు బ్రిటిషుప్రతిష్ఠ శిథిలమైపోవుననియు హిట్లరుఆశ గావచ్చును. స్పెయినుతీరమునుండి బ్రిటిషునౌకా వాణిజ్యముపై సులభముగ దాడిసలుపవచ్చునని గూడ అతడు భావించి యుండవచ్చును. కాని, స్వార్థపరమగు హిట్లరు సూచనలకు లొంగి, స్పెయిను తనతాటస్థ్యము భంగపరచుకొనునో, జర్మనివలెనే బ్రిటిషు దిగ్బంధమునకును, విమానదాడులకును గురియై అలమటించదలసివచ్చును.

వ్యాఖ్యలు — విమర్శలు

ధనవంతుల్లగ్రుంచే యుద్ధచందాలు వసూలు చేయవలసిందనీ, చిన్న చిన్న ఆసాముల్ని చంగాలు అడగనే వద్దనీ, తహశీల్దారుగారు గాని, అంతకంటె తక్కువహోదాగల ఉద్యోగస్థులు గాని, చందావసూళ్లకు వెళ్లకూడదనీ, మధ్యరాష్ట్రాల ప్రభుత్వంవారు కొత్తగా ఒకవుత్తరువు జారీచేసినట్లు తెలుస్తోంది. చిన్నవుద్యోగస్థులకు ఈచందావసూలు పనులు పొప్పజెప్పటంవల్ల చిక్కులకేకం కలుగుతున్నట్టు ఈవుత్తరువువల్ల విశద మవుతూనే వుంది.

* * *

యేలేటిపాడులో యుద్ధచందాలు పోగు చేయటానిగ్గాను వచ్చిన తాశీల్దారుగారు సదరు గ్రామపంచాయితీ అధ్యక్షుణ్ణి నానా మాటలాడినట్టు, పంచాయితీ అధ్యక్షుడావిషయం యావత్తు జిల్లాకలెక్టరుకు వ్రాసుకున్నట్టు నిన్నటి పత్రికలో ప్రకటించాం. బలవంతపు వసూళ్లను గురించి ఇలాంటి ఫిర్యాదులనేకంగా గ్రామాధికారులనుంచీ, గ్రామస్థులనుంచీ వొస్తూవున్నవి. అధికారుల ఆగ్రహానికి గురి అవతామేమో అన్నభయం చొప్పున కొందరు తమపేర్లు బహిరంగంగా ప్రకటించుకునేందుకు భయపడుతున్నారు: యుద్ధచందాలు వసూలు చేయటంలో ఏమాత్రం నిర్బంధ కూడదని ప్రభుత్వంవారి మధ్యనే ఉత్తరువు ప్రకటించారు కాని, శాసనోల్లంఘనం చేయులవారు కాంగ్రెసు వారిలోనే కాదు తమ తాబేదార్లల్లో కూడా వుంటారని ప్రభుత్వంవారు నమ్మలేనిమ్మ, ఆలాంటి అతిక్రమణం జరక్కుండా తగిన కట్టుగిట్టం చెయ్యాలి ఈసందర్భంలో మధ్య రాష్ట్రాలవారిని మద్రాసు ప్రభుత్వం వారను పరిస్తేనో?

* * *

అధికారాభిలాషతోను, పదవులమీద ధ్యాసతోను కాంగ్రెసులోజేరి స్థానికసంస్థల మొదలైన వాటిని అలంకరించే వేషధారుల రంగు ఎప్పుడోహెచ్చుడు బయట పడకతప్పదు. కాంగ్రెసులో ఇలాంటిప్రముఖులెంతమందుంటే దేశంలో కాంగ్రెసుప్రతిష్ఠ అంత కొండెక్కుతుంది అంచేత మొదట ఈ అభ్యర్థుల్ని నియమించుటేప్పుడే కాకులూ కోకిల్లూ, ఏ జాతికి చెందినవారో సూక్ష్మంగా పరిశీలించవలసివుంటుంది అయితేనేమో అయింది కాంగ్రెసుకు వికసుత్వం, కట్టుబాటు, క్రమశిక్షణ అత్యవసరమైన ఈ తరుణంలో సంధ్యా, తాడిపత్రి, తిరపతి కాంగ్రెసు మ్యునిసిపల్ ఎన్నికలమీద ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘమువారు డిసిప్లినరీ చర్య పుచ్చుగోటం చాలా సమయోచితం. ఇంటికి పాడట్టు దుంపట్టు గోడలకు వెల్లవేసినట్టు కాంగ్రెసుభవనంలో అప్పుడప్పుడే చెదలుపుట్టలను తుడిచివేయటం కూడా అవసరమే.

* * *

కార్పొరేషను పరిపాలనా నిర్వహణంలో కమిషనరు పుల్లారెడ్డిగారు చూపిస్తున్న శ్రద్ధాభక్తులూ, శక్తిసామర్థ్యాలు, పారక్షేమం కోరే వారందరి ప్రశంసకు పాత్రంకాకపోవు మద్రాసు పాకీపనివాళ్లు పెద్దసంఖ్యలో ముద్దుబిడ్డలు. వారిరుణభారాన్ని గురించి యీసారి చెప్పనక్కరలేదు. ఏనెలతీరు ఆనెల వడ్డీకే జమ అయిపోతూ వుంటుంది. నెలపాడుగూడా వాళ్లు చేయవలసింది వాయుభక్షణే పుల్లారెడ్డిగారు వాళ్ల పరిస్థితులు ప్రత్యక్షంగా చూశారు. కార్పొరేషనుకో అపరేటివు వుద్యోగస్థులుసైతం వాళ్ల విషయంలో నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారని కనిపెట్టారు వారి కష్టనివారణకు తగినప్రయత్నం చేస్తామన్నారు. అధికారులంతా తమ వుద్యోగానికి వొక గిరి గీసుకొని తమ వుద్యోగవిధిని నిర్వర్తించు కుంటున్నామని తృప్తిపడకుండా ప్రజల కష్టసుఖాలిలాగ విచారిస్తే ప్రజాదరణకు పాత్రులుకాకేం?

* * *

యుద్ధసమయంలో శత్రుభయంలేకుండ మద్రాసునగర సంరక్షణకు అవసరమయిన యేర్పాటన్నీ సకాలంలో నిర్వహించవలసిందిగా ఇదివరలో అనేక పార్లమెంట్రికలు చేశాం. విమానదాడి సంభవించే పక్షంలో మద్రాసు వాస్తవ్యుల ధన, ప్రాణ సంరక్షణ నిమిత్తం ఇంతవరకూ తగిన ప్రయత్నం యేమీ జరిగివుండలేదు. బొంబాయి, కరాచీ, కలకత్తా, లాహోరు మొదలయిన పట్టణాలీ విషయంలో ముందుగానే జాగ్రత్త పడ్డాయి. మద్రాసులో విమానదాడులనుండి సంరక్షణకుగాను ప్రత్యేకంగా నియమింపబడిన సి ఆర్. చార్లీగారు మొన్న పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, నగరరక్షణ విధానాన్ని గురించి కొన్ని సూచనలు చేశారు. బొంబాయి నగరంలో వర్తకవాణిజ్య కేంద్రభవనాలు, పరిశ్రమా గారాలు ముఖ్యభవనాలన్నీ బాంబుప్రయోగంవల్ల నష్టపడకుండా వుండేట్టు తగిన కట్టుబాటు చేసుబడినవని చార్లీగారు చెప్పారు. బాంబులవల్ల జనించే పొగమంటలను చల్లార్చటానికి అవసరమైన ఆధునిక యంత్రసామగ్రి సమృద్ధిగా వుందన్నారు. ప్రస్తుతం మద్రాసులో సామాన్యమైన అగ్నిప్రమాదాలను, యెదుర్కొటానికే ఫైరుబ్రిగేడులు సమర్థం కాకుండా వున్నవి యికవిమానాలనుంచి శత్రువులు బాంబులు విసరినప్పుడు నగరపరిరక్షణకు ఎంతైనా యంత్రసామగ్రి కావలసి వుంటుంది

* * *

యంత్రనిర్మాణంతోబాటు, విమానదాడి సంభవించినప్పుడు ప్రజలు ఆందోళనపడి, అనవసర భయభ్రాంతులకులోను కాకుండా పూనికతోను మెలకువతోను ప్రవర్తించుకోటం చాలా అవసరం నాజీలు ఆహోరాత్రాలు లండనుపై అగ్నివర్షం కురిపిస్తున్నప్పటికీ లండను నగరవాసులు ధైర్యంతో ప్రవర్తించటంవల్లనే హిట్లరు హతాశుడవుతున్నాడు. కాబట్టి ప్రజలు ఏలాంటిపరిస్థితుల్లోను ధైర్యం వదలకుండావుండటం, విమానదాడి తటస్థించినప్పుడెలా నడుచుకోవాలో అనిబంధనలను అనుసరించటం చాలాముఖ్యం ఇందుకుగాను పౌరులందరికీ ముందుగా శిక్షణయివ్వటం అధికారుల కర్తవ్యం.

ఇంపీరియలు రికార్డు ఆఫీసు

పాత మిలిటరీ ఫైలులో పేజీలు కనబడకుండుట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:—

భారత ప్రభుత్వపు ఇంపీరియలు రికార్డు ఆఫీసులో పాత మిలిటరీ ప్రొసీడింగ్సు ఫైలులో 61 పేజీలు కనబడటం లేదని రికార్డుకీపరు డా. యస్. యిన్ సీన్ గారు పోలీసువారికి తెలియ జేసిరి ఈ రికార్డులకు మిలిటరీప్రాముఖ్యం లేదని చారిత్రకంగా అవసరమని తెలియు చున్నది. పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

(ఆ. ప్రె)

మూ: జీ-వైస్రాయి సంభాషణ

హిందూమహాసభ షరతులను తెలుపుట

పకిస్థానువిషయమై ప్రభుత్వవైఖరి తెలియగోరుట

సిమ్లా, సెప్టెంబరు 16:—

హిందూమహాసభ ఉపాధ్యక్షుడు డా॥ బి. యస్. మూంజీగారు ఇవాళసాయంత్రం వైస్రాయిగారిని దర్శించి, మాట్లాడారు.

వారియిద్దరు సమారు ఒకగంటసేపు సంభాషించారు హిందూమహాసభ భావములను తెలిపి, ఇవాళ నావర్కాలుగారి ప్రకటనలోని అంశములను డా॥ మూంజీగారు గట్టిగా నొక్కి, అవి ముఖ్యములని చెప్పారట.

సంభాషణా ఫలితములను బొంబాయిలో సెప్టెంబరు 20, 21 న సమావేశపరుపబడిన హిందూమహాసభవర్కింగుకమిటీకి డా॥ మూంజీగారు తెలుపగలరు.

వివరములు

సిమ్లా, సెప్టెంబరు 16:—

డా॥ మూంజీగారు ఇవాళసాయంత్రం 6-30 మొదలు 55 నిమిషములు వైస్రాయిగారితో సంభాషించారు.

సంభాషణలధోరణి డా॥ మూంజీగారు తెలపడానికి యిష్టపడకపోయినా, ముస్లింలీగు ప్రతిపాదించిన పకిస్థానుపద్ధతిగురించి ప్రభుత్వవైఖరి ఏమిటో అసందిగ్ధముగా బహిరంగపరచుమ ఒక ప్రకటనచేయవలసినదని వైస్రాయిగారిని డా॥ మూంజీగారు గట్టిగా కోరారట.

కార్యవర్గములో స్థానములు

వైస్రాయిగారి కార్యనిర్వాహక విస్తరణ విషయమున, ముస్లింలీగుకు రెండుస్థానము లిచ్చినట్లయిన ముస్లిమేతరులకు 6 స్థానములు ఇవ్వవలెను. ఇందులో ఒకటి మహాసభ ఆమోదించిన నిమ్నజాతి ప్రతినిధికి, ఒకటి లిబరలులకు, 3 హిందూ మహాసభకు ఇవ్వవలెను, ఇవి హిందూమహాసభ కనీసమరుతు లని వైస్రాయిగారికి తెలిపారట. సిక్కులు, నిమ్నజాతుల ప్రతినిధులు గాక మరి రెండు స్థానములకు తక్కువ హిందూమహాసభ అంగీకరింపజాలదని వైస్రాయిగారికి డా॥ మూంజీగారు స్పష్టంగా చెప్పారట.

వైస్రాయిగారి వైఖరి

పకిస్థానువిషయంలో వైస్రాయిగారి వైఖరి మహాసభకు అనుకూలంగా ఉన్నదని యునైటెడు ప్రెస్సుకు తెలుస్తున్నది. ముస్లిమేతరులకు 6 స్థానములు కావాలని హిందూమహాసభవారు కోరిన విషయంలో వైస్రాయిగారి వైఖరి ఎలా ఉంటుందోగాని ముస్లింలీగుకు 2 స్థానములు ఇస్తారనిన్నీ, ముస్లిమేతరులకు మూడు స్థానముల కంటె ఎక్కువ ఇవ్వరనిన్నీ యునైటెడుప్రెస్సు చెప్పగలదు

ప్రభుత్వశాఖా విభాగమునుగురించి, తన యిష్టప్రకారము శాఖలను సభ్యులకు ఇవ్వడానికి వైస్రాయిగారి కొక్కరికే అధికారం ఉంటుందని తెలుస్తున్నది.

సభ్యుల ఎన్నిక

కార్యనిర్వాహకవర్గములో తమ ప్రతినిధులుగా నుండగలవారి పేర్ల పట్టీ ఇవ్వడానికి హిందూమహాసభకు ఇష్టం లేదని వైస్రాయిగారికి తెలుపబడినది. ముస్లింలీగును ఏవిధంగా చూస్తారో అలాగే మహాసభను గూడ చూస్తారని వైస్రాయిగారు డా॥ మూంజీగారికి హామీ యిచ్చారట. హిందూమహాసభ మరతులు నాలుగు పేజీలు పైబడునని డా॥ మూంజీగారు వైస్రాయిగారికి అందజేసారని యునైటెడు ప్రెస్సుకు తెలుస్తున్నది. మహాసభవైఖరిని ఇంకా వివరంగా తెలుపుతూ, లేఖ మరికొన్ని లిఖిత పూర్వక విజ్ఞాపనలు పంపబడునని తెలుస్తున్నది.

బ్రిటనుజయిస్తేఇండియాకు స్వాతంత్ర్యము వస్తుంది

బెంగాలుమంత్రి-ఉద్బోధన

కలకత్తా, సెప్టెంబరు 16:—

"యుద్ధంలో బ్రిటను జయముతోపాటు, ఇండియాయొక్క రాజకీయాశయములు, అనగా స్వాతంత్ర్యము, సఫలమగును," అని నిన్న సాయంత్రం సింగూరు (హూగ్లీ)లో జరిగిన గొప్ప బహిరంగసభలో బెంగాలు ప్రభుత్వ రెవిన్యూమంత్రి సర్ బిజయప్రసాదసింహరాయి గారు పలికారు. ప్రస్తుత యుద్ధంలో భారతీయుల కర్తవ్యాన్నిగురించి చర్చించడానికి సభ ఏర్పాటుచేయబడినది

"ఇవాళ బ్రిటనును ఎదుర్కొన్న అగ్నిపరీక్షలతో ఇండియా పంచుకొనవలెను" అని సర్ బిజయగారన్నారు "ఈదేశాన్ని బలపరచవలసిన అవసరమును బ్రిటను యిప్పుడు గుర్తించిందిగాబట్టి, స్వయంసంపూర్ణత్వశృంగములో ఇండియా గత కొద్దిమాసాలలో చాలాముందుకు నడిచిందని అంగీకరించక తప్పదు," అని ఆయన చెప్పాడు.

యుద్ధ ప్రతికూలసభలు

పశ్చిమకోస్తాలో పోలీసు కాల్పులు

5 స్థలములలో జనులకు పోలీసులకు సంఘర్షణ

మరికొందరు సబ్ ఇన్ స్పెక్టరు చనిపోయిరి పలువురకు గాయములు

కొయిలకట్టు, సెప్టెంబరు 16:—

నిన్న సాయంత్రము యిక్కడనుండి 40 మైళ్ల దూరముననుండిన తెలిచ్చేరిలోఅసమ్మతి దినోత్సవ సభ సందర్భమున పోలీసువారు తమకు నెదురుతిరిగిన మూకపై తుపాకులు ప్రేల్చుట చేత యిద్దరు చంపబడిరి.

జిల్లామేజిస్ట్రేటు నిషేధపుటుత్తరువుకు వ్యతిరేకముగా గొప్ప బహిరంగసభ మైదానమున జరుపబడెను. సబ్ డివిజనలు మేజిస్ట్రేటు, పోలీసు దళము సహాయముతో సభాస్థలమునకు వచ్చియుండి జనులు చెదిరిపోవలెనని ఉత్తరువుచేసిరి. అపుడు జనులు పోలీసులపై రాళ్లు రువ్వినట్లును అనేకులకు తీవ్రగాయములు కలిగినట్లును ఆరోపింపబడినది. అటుపైని పోలీసులు లాఠీఛార్జి చేసిరి. కాని ప్రయోజనము లేకపోయెను. ఒక రాయి సబ్ డివిజనలు మేజిస్ట్రేటు ముఖమునకు తగిలి నెత్తురు కారునట్లయ్యెనని తెలుపబడుచున్నది. ప్రజలపై ఖరీదౌర్జన్యముగా నుండినందున పోలీసుల జనులను ముందుగా హెచ్చరించి తుపాకులు ప్రేల్చవలసివచ్చెనని తెలుపబడుచున్నది తుపాకిసుండ్లు తగిలి యిద్దరు చనిపోయిరి. పలువురికి గాయములు తగిలెను.

19 మందిని అరెస్టుచేయుట

కొయిలకట్టులో అసమ్మతి దినోత్సవము సందర్భమున ఆంక్ష ఉత్తరువు నుల్లంఘించి సభజరిపినందుకు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ. హెచ్. మంజునాథరావుగారితో సహా మొత్తముమీద 19 మంది నిన్న సాయంకాలము అరెస్టుచేయబడిరి. సభలో రాళ్లు రువ్వబడెననియు, లాఠీఛార్జియును జరిగెననియు తెలుస్తున్నది. అరెస్టుచేయబడ్డవారిని తీసుకొనిపోయిన పోలీసు వానుడ్రైవరును జనులు కొట్టిరి.

కన్ననూరులో లాఠీఛార్జి

కొయిలకట్టు, సెప్టెంబరు 16:—

కన్ననూరు కోటమైదానమందు నిన్నసాయంకాలము బ్రౌను కాంగ్రెసుకమిటీ యాజమాన్యమున జరుపబడ్డ గొప్పబహిరంగసభలో పోలీసువారు లాఠీఛార్జి చేసిరనియు కొందరికి గాయములు తగిలెననియు వార్త తెలియవచ్చెను. స్థానిక కాంగ్రెసుకమిటీతోసహా యిద్దరు అరెస్టు చేయబడిరి.

మొరాజాలో సబ్ ఇన్ స్పెక్టరును రాతితో చంపుట

కొయిలాండీస్సేరికి సమీపమున మొరాజాలో కక్షకుల ప్రత్యేక సమావేశమందు ఆగ్రహపడిన జనులు బాలియపటం పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు శ్రీ యం కుట్టికృష్ణమీనన్ గారిని రాళ్లకొట్టి చంపినట్లు కన్ననూరుకు వచ్చిన తంతివార్త తెలుపుచున్నది జనులపై పోలీసులు కొన్నితుపాకి సుండ్లు ప్రేల్చినకూడా తెలుస్తున్నది.

9 పోలీసుబంట్రోతులకు గాయములు

పట్టనూరు, కొల్లియస్సేరి, తలిపారంబాలందు తీవ్రముగా గాయపరుపబడిన 9 పోలీసు బంట్రోతులు కన్ననూరు ఆసుపత్రిలో చేర్చబడిరి. గాయపడ్డవారిలో పట్టన్నూరు సబ్ ఇన్ స్పెక్టరు శ్రీయం. ఆనందన్ గారుకూడా కలరు. ఒకపోలీసు బంట్రోతు గాయములవల్ల ఆసుపత్రిలో చని పోయెను.

మదరాసుప్రభుత్వ ప్రకటన

జిల్లామేజిస్ట్రేటు తెలిపిన వివరములు

మదరాసు, సెప్టెంబరు 16:—

మదరాసు ప్రభుత్వము యీ క్రింది ప్రకటన గావించుచున్నది

అసమ్మతి దినోత్సవసభలు నిషేధించుమా గావింపబడిన ఉత్తరవు సెప్టెంబరు 15 వ తేదీని అయిదుస్థలములలో నుల్లంఘింపబడి యీక్రింది ఫలితములు కలిగినట్లు మలబారుజిల్లా మేజిస్ట్రేటు నివేదించెను.

పాప్పినేస్సరిలో సబ్ ఇన్ స్పెక్టరు చంపబడెను. 8 మంది పోలీసుబంట్రోతులు గాయపడిరి. వారిలో ఒకడు తరువాత మరణించెను. మట్టన్నూరులో సబ్ ఇన్ స్పెక్టరు 5మందిపోలీసులు గాయపడిరి. వారిలో ఒకనికి తీవ్రగాయములు కలిగెను. తెలిచ్చేరిలో జాయింటుమేజిస్ట్రేటు పోలీసులపై రాళ్లు రువ్వబడెను లాఠీఛార్జివల్ల ప్రయోజనములేక పోలీసులు తుపాకులు ప్రేల్చవలసి వచ్చెను. కాల్పులలో 8 మందికి గాయములు తగిలెను. అంగుముస్సరు చనిపోయిరి. 9పోలీసు బంట్రోతులకు, జాయింటు మేజిస్ట్రేటుకు కొద్దిగా గాయములు కలిగెను, కన్ననూరులోను క్యాలికట్టులోను జనులగుంపులు లాఠీఛార్జివల్ల చెదరగొట్టబడిరి ఎవరికిని ఎక్కువ గాయములు కలిగినట్లు వార్త యిప్పటికి రాలేదు. ఇపుడు పరిస్థితి శాంతించినట్లున్నది. జిల్లామేజిస్ట్రేటు నుండి యింకా పూర్తి వివరములు రాగానే ప్రకటింపబడును.

(ఆ. ప్రె)

అఖిల భారత కాంగ్రెసు సంఘపు నిర్ణయము

వాక్స్వాతంత్ర్యపు హక్కును స్థాపించుకొనుట

స్వరాజ్యసంపాదనకు సాధనమగును

సత్యాగ్రహం ఎప్పుడు ప్రారంభించవలెనో నాకు తెలియును

అఖిలభారతకాంగ్రెసుసంఘములో మహాత్ముని ప్రకటన

మహాత్ముని అనుసరింప సోషలిస్టుల సంసిద్ధత

కార్యసంఘం తీర్మానం అత్యధికసంఖ్యాకులచే ఆమోదింపబడుట

బొంబాయి, సెప్టెంబరు 16:—

నేటిదినము మధ్యాహ్నము 2 గంటలనుండి రాత్రి 8-30 గంటలవరకు అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశము జరిగినది. నిన్నటిదినము జవహరిలాలుగారు రుపపాదించిన తీర్మానముపై సమగ్రముగ చర్చ జరిగినది.

చర్చ వివరములు

త్రియంతులు రాజగోపాలాచారి, సర్దారు పటేలు, పండిత నెహ్రూ, ప్రకాశంగార్లు కార్యసంఘపు తీర్మానమును బలపరచుచు మాట్లాడిరి. వెంటనే సమష్టి శాసనోల్లంఘనోద్యమమును ప్రారంభింపవలయునని కొంతమంది సవరణల నుపపాదించిరి. అత్యధికసంఖ్యాకులచే సవరణలు నిరాకరింపబడెను.

సోషియలిస్టుపక్షము వైఖరి

సోషియలిస్టుపార్టీ పక్షమున యూసఫ్ మెహరాలీగారు మాట్లాడుచు ఈసమయమున గాంధి మహాత్ముని నాయకత్వము అత్యవసరమైనదనియు వెంటనే శాసనోల్లంఘనోద్యమము ప్రారంభము కావలయునని సోషియలిస్టులు కోరుచున్నను మహాత్ముని నాయకత్వమును సోషియలిస్టులు పూర్తిగ అంగీకరించి వారిని అన్నివిధముల అనుసరింపగలరని ప్రకటించిరి.

మహాత్ముని ఉద్బోధన

వోట్లు తీసికొనుటకు పూర్వం మహాత్ముడు చిన్న ఉపన్యాసం చేశారు వాక్స్వాతంత్ర్యపు హక్కును స్థాపించుకొనుటకు ప్రధానసమస్యగ లేవనెత్తి పోరాటము సాగించవలయుననియు, ఈ హక్కును మనమీవిధమున స్థాపించుకొనగలిగిన, అది స్వరాజ్యసంపాదనకు సాధనముకాగలదనియు చెప్పెను. సమష్టిశాసనోల్లంఘనోద్యమమును ప్రారంభించుటకు తనకు సమయ మదియేయని తనకు తెలియుననియు, ఈవిషయమై మంచిచెడ్డలకు తనకు పూర్తిగ వదలివేయవలయునని మహాత్ముడు కోరెను. అహింసకు గల ప్రాముఖ్యమును మరల నొక్కి చెప్పి మహాత్ముడు తన ఉపన్యాసమును ముగించెను.

వోటింగు వివరములు

హాజరైన రెండువందలమంది సభ్యులలో పండితనెహ్రూగారి తీర్మానమునకు వ్యతిరేకము 7 మందిమాత్రమే సమ్మతుల నొసగిరి. మిగిలినవారందరు అనుకూలముగ సమ్మతులనొసగిరి. 6 సవరణలలో రెండుసవరణలు ఉపసంహరించుకోబడెను. మిగిలిన నాలుగుసవరణలకు అనుకూలముగ నాలుగైదుమంది మాత్రమే సమ్మతుల నొసగిరి.

రెండవరోజు సమావేశం

బొంబాయి, సెప్టెంబరు 16:—

ఈవాళ మధ్యాహ్నం 2 గంటకు మళ్లీ భారత కాంగ్రెసుసంఘపతి మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారి అధ్యక్షతక్రింద ఈస్టుఇండియాకాటను ఆపోసియేషన్‌హాలులో జరిగింది.

సర్దార్ కర్తారుసింగు (ప్రతికూలురు)

జవహరలాలుగారు రుపపాదించిన తీర్మానానికి ప్రతికూలంగా పంజాబుసభ్యుడు సర్దారు కార్తారుసింగుగారు మాట్లాడుతు యీలాగు చెప్పారు.

"ఇదివరకు కాంగ్రెసువారు కోరిన మరతుల నన్నిటిని బ్రిటను దొరతనంవారు తిరస్కరించిన మాట నిజమేగాని భారతీయులు యుద్ధంలో చేరగూడదని ప్రచారం చెయ్యడానికి కాంగ్రెసుకు స్వేచ్ఛ వుండాలని మహాత్ముడిప్పుడు చేసిన సూచనకు దొరతనంవారంగీకరించడానికి అవకాశం వుంది. ఇందుకు వారు బహుశా అంగీకరించవచ్చును. దేశంలో చాలామంది కాంగ్రెసువారిని అధికారులు నిష్కారణంగా అరెస్టు చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. వెంటనే సమష్టి సత్యాగ్రహమును ప్రారంభించవలెనే నేను కోరుతున్నాను. యుద్ధసమయంలో సమష్టి సత్యాగ్రహం ప్రారంభిస్తే దొరతనంవారికి యిబ్బంది కలుగుతుంది గనక ప్రస్తుతం సమష్టి సత్యాగ్రహమును ప్రారంభించ దలచుకోలేదని గాంధిమహాత్ముడు చెప్పాడు. వ్యష్టి సత్యాగ్రహంచేస్తే మాత్రం దొరతనంవారికి యిబ్బంది కలగదా? కాంగ్రెసు సంఘంవారు ప్రస్తుతపరిస్థితులను సరిగాన ర్థించి యింకా యెక్కువ చురుకుగా పనిచేయవలెను. భారతదేశంలో స్వరాజ్యం యేర్పరచబడడం నిమిత్తం మనంచేసే ప్రయత్నంలో విదేశీయులెవరు మనకు లోబడం చెయ్యరని నేను నిర్ధారణగా చెప్పగలను. వారెవరు మనపట్ల సానుభూతిని కూడా చూపరు. అమెరికా సంయుక్తరాష్ట్రాలవారు కూడా మనకేమీ సహాయం చెయ్యరు. సానుభూతిని కూడా చూపరు. భారతదేశీయులు సహజమైన తమశక్తిమీదను తమ బలములమీదను మాత్రమే ఆధారపడవలెను. గాంధిమహాత్ముడు తాను చేయదలచిన పనినిగురించి యింకా స్పష్టంగా తెలుపవలెనని కోరుతున్నాను."

మహేశదత్తుగారు (ప్రతికూలురు)

సంయుక్తరాష్ట్రాల సభ్యుడు మహేశదత్తుగారు తీర్మానానికి అనుకూలంగా మాట్లాడుతూ యీలాగు చెప్పారు.

"ఈ తీర్మానంలో ముందు జరగవలసినపని కొంతవరకు నిర్ధారణగా తెలుపబడెను. ఈ యుదంతల్ల ఇండియా కేవిధమైన లాభమూ కలగదు. కాబట్టి భారతీయులు తమ ప్రాప్తమైన ఆధారపడేపనిచేస్తూవుండాలి. అందుకు యీ తీర్మానంలో కొంత అవకాశం వుంది. వెంటనే సమష్టి సత్యాగ్రహమును ప్రారంభించవలసిందనే నేనుకూడా కోరుతున్నాను కాని యిప్పుడది వీల్లేదని గాంధిమహాత్ముడు నిర్ధారణగా చెప్పాడు గనుక నేనందుకు వప్పుకొంటున్నాను.

డాక్టరు అమరఫుగారు (ప్రతికూలుడు)

డాక్టరు అమరఫుగారు దామోదరంగారి సవరణను బలపరుస్తూ యీలాగు చెప్పారు.

వెంటనే సమష్టి సత్యాగ్రహమును ప్రారంభించవలసిందని దామోదరంగా రుపపాదించిన సవరణను నేను బలపరుస్తున్నాను. గాంధిగారి సిద్ధాంతప్రకారం చూస్తే యీ తీర్మానం సరియైనదేకాని నేను గాంధిగారి సిద్ధాంతమును అంగీకరించను. గాంధిగారిసిద్ధాంతమును అనుసరిస్తూ వుండడంవల్ల దొరతనంవారితో రాజీపడుతూ వుండవలెనన్న భావం కాంగ్రెసువారిలో క్రమక్రమంగా అధికమవుతూవుంది. కాంగ్రెసువారు తమ నిర్ణయాలను తరుచుగా మార్చుకోవడం కూడా తటస్థిస్తూవుంది. యిది మంచిదే అయినా వీటివల్ల స్వరాజ్యం రాదు. అనగా దేశానికి పరాధీనత తొలగదు. సెంట్రలుగవర్నమెంటులో జిన్నాగారు ప్రధానమంత్రిగా వుండవలెనని రాజగోపాలాచారిగారు చేసినసూచన నాలాంటానికరమైనది. ఇటువంటి సూచనలవల్ల హిందూముస్లింసమస్య పరిష్కారం కాదు. ఆర్థికాలకు సంబంధించిన సంఘర్షణను బరపడంవల్లమాత్రమే హిందూ ముస్లిం సమస్య పరిష్కరించబడుతుంది. ముందు చురుకుగా పనిచేయడమునుగురించి యీతీర్మానంలో నిర్ధారణగా యేమీవ్రాయబడలేదు. అంతా అస్పష్టంగానేవుంది."

మహమ్మదాలీగారు (ప్రతికూలుడు)

మహమ్మదాలీగారీలాగు చెప్పారు.

"దేశంలో వెంటనే సమష్టిసత్యాగ్రహం ప్రారంభించబడుతుందని యీ తీర్మానంలో తెలుపబడలేదు. ఇప్పుడు జరుగుతున్న యుద్ధమును యీతీర్మానంలో నైతికములైన కారణాలవల్ల నిరసించారుగాని ఇది సామ్రాజ్యకాంక్షతోనే జరుపబడుతోందని తీర్మానంలోలేదు. రాంఘరు తీర్మానంలోను పూనాతీర్మానంలో వున్నలోపాలన్నీ దీనిలోకూడా వున్నాయిగాని వాటితోవున్న సుగుణాలుమాత్రం దీనిలోలేవు."

మౌలానానూరుద్దీను బెహోరీగారు (ప్రతికూలుడు)

ఢిల్లీసభ్యుడు మౌలానా నూరుద్దీనుగారీలాగు చెప్పారు.

కాంగ్రెసుకు బ్రిటిషువారిమీద ద్వేషంలేదనడం పూర్తిగా కాపట్యమే అవుతుంది. ఇది బ్రిటిషువారిని బుద్ధిపూర్వకంగా మోసపుచ్చడమే. బ్రిటను ఇండియాదేశాలవారికి పరస్పర స్నేహభావం లేశమైనా లేదని యీ రెండుదేశాలవారికిన్నీ కలసంబంధమునుగురించి చెప్పే చరిత్రవల్ల నిర్ధారణగా తెలుస్తూనేవుంది. ప్రస్తుతం సమష్టిసత్యాగ్రహమును ప్రారంభించడం నాకుకూడా యిష్టంలేదు. అందుకు యిది తగినసమయం కాదు. అందుకు కాంగ్రెసువారింకా కొంతకాలంవరకు నిరీక్షిస్తూ వుండాలి"

దివాను చమనలాలుగారు

"కాంగ్రెసువారు స్నేహభావంతో చేసిన సూచనలను ఆమోదించడంవల్ల తమకు అత్యధికమైన లాభంకలుగుతుం దన్నవిషయమును గ్రహించడానికి తగిన భావనాశక్తి బ్రిటిషు దొరతనంవారికి లేకపోవడం చాలా విచారకరం. వారి సూచనలను ఆమోదించడానికి వీల్లేదు ఈయుద్ధం యిండియా దేశపు సరిహద్దులవరకుకూడా వ్యాపించేలాగుంది. ప్రస్తుతం కలిగిన యధార్థస్థితిని కాంగ్రెసువారు సరిగా తెలుసుకుని కార్యకారిణిగల కార్యక్రమమును నిర్ణయించవలెను"

మియాను ఇఫ్తకరుద్దీనుగారు (ప్రతికూలుడు)

పంజాబురాష్ట్రీయ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు మియాను ఇఫ్తకరుద్దీనుగారు యీలాగు చెప్పారు.

"మనం వెంటనే సమష్టి సత్యాగ్రహమును ప్రారంభించడమే ముఖ్యకర్తవ్యమైవుంది. స్వరాజ్యమును బడయడానికి భారతీయులు దీక్షపూనారన్న గట్టినమ్మకం ఇతరదేశాలవారికి కలిగించడానికిదొక్కటే సాధనం. కాంగ్రెసువారికి అహింసయందు గట్టి నమ్మకంవుంది. సాయుధమైన సైన్యాల సహాయంతో యుద్ధాలు చెయ్యడం కాంగ్రెసువారికంతమాత్రం యిష్టంలేదు. ప్రపంచంలో యే దేశంలోనుకూడా సేనలు వుండగూడదని కాంగ్రెసువారభిప్రాయపడుతున్నారు. గనక ప్రజాప్రతినిధి సంఘం యేర్పడడానికిన్నీ, ఆ సంఘంవారు నిర్ణయించిన రాజ్యాంగ విధానం ప్రకారం మనదేశంలో స్వరాజ్యం యేర్పడడానికిన్నీ బ్రిటను దొరతనంవా రంగీకరించినా కూడా దౌర్జన్యమే ప్రధానంగల యీయుద్ధంలో భారతీయులు బ్రిటిషువారికి సహాయం చెయ్యడాని కంతమాత్రము వీల్లేదు. మనం సమష్టిసత్యాగ్రహమును ప్రారంభిస్తేగాని మనకు అహింసయందు గట్టినమ్మకం వుందన్న సంగతినిర్ధారణకాదు గనక గాంధిగారి దృష్టిప్రకారంగాని, నీతిశాస్త్రం ప్రకారంగాని, హేతువాదం ప్రకారంగాని యీతీర్మానం సరియైనదిగా నాకు కనబడలేదు."

ఘులాంమహమదుఖానుగారు (ప్రతికూలుడు)

సరిహద్దురాష్ట్రం సభ్యుడు ఘులాంమహమదుఖానుగారీలాగు చెప్పారు.

"వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించకుండా తప్పించుకోవడానికి రాంఘరు కాంగ్రెసుమహాసభ ప్రయత్నంచేసినట్లే యీ సభలోకూడా మళ్లీ ప్రయత్నంచేశారు. సత్యాగ్రహం త్వరలోనే ప్రారంభమవుతుందని రాంఘరులో భారత కాంగ్రెసు కార్యసంఘంవారు వాగ్దానంచేశారు. అటుతరువాత వాగ్దానాలు ఆ పద్ధతిని వదిలేశారు. పిమ్మట పూనాలో జరిగిన భారత కాంగ్రెసు సంఘసభలో రాంఘరులో నిర్ణయించబడిన పద్ధతిని పూర్తిగా రద్దుచేశారు. గనక నేను శాస్త్రులసింగుగారి సవరణను బలపరుస్తున్నాను. వెంటనే సమష్టి సత్యాగ్రహం ప్రారంభంకావాలి. నాకు గాంధిమహాత్మునియం దత్యధికమైన పూజ్యభావంవుంది. మహాత్ముడు కేవలం రాజకీయనాయకుడు మాత్రమే కాడు గనక అనేకదృక్పథాలనుంచి ఆలోచించకుండా యేవిషయంలోను కర్తవ్యమును నిర్ణయించడు. అందువల్ల భావికర్తవ్యమును నిర్ణయించడం విషయంలో బాధ్యతను ఒక్క గాంధి మహాత్మునకే వదలగూడదు.

యూసఫు మెహరాలీగారు (అనుకూలుడు)

మెహరాలీగా రీలాగు చెప్పారు:—

"భారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారి తరఫున నేనీ తీర్మానమును బలపరుస్తున్నాను. జవహరలాలుగారు తీర్మానమును చదివిన వెంటనే దాని కొక సవరణ నుపపాదించవలెననే మెదట నాకు తోచింది దీనికి ప్రతికూలంగా మాట్లాడవలెనని కూడ నేననుకున్నాను కాని గాంధిమహాత్ముడు చేసిన వుపన్యాసమును విన్న తరువాత మొదటి అభిప్రాయాలు కూలిపోయాయి. కాంగ్రెసువారు సంఘర్షణమును జరుపవలెననే ముఖ్యంగా కోరేయెడల అందుకీ తీర్మానం మిక్కిలి బాగా పనికి వస్తుంది." అని మహాత్ముడు నిన్న చెప్పడంవల్ల యీ సభవారి కందరికి నమ్మకం కలిగింది. సార్వజనికమైన సంఘర్షణమును దేశమం దంతటా జరపగల సామర్థ్యం మనదేశంలో ఒక్క కాంగ్రెసు పార్టీకి తప్ప మరేపార్టీకిగూడా లేదు. ఇప్పుడు మళ్లీ గాంధిమహాత్ముడు కాంగ్రెసుకు ప్రధానైక నాయకుడైనాడు. మహాత్మునితో వేగడం చాలా కష్టమన్న అభిప్రాయం ప్రజలలో చాలా మందికి వుందని నే నెరుగుదును. భారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారికి మాత్రం మహాత్ముని పట్ల యిటువంటి దురభిప్రాయం లేదు. దేశంలో సార్వజనికమైన సంఘర్షణమును ప్రారంభించనికి పించగలవాడు మహాత్ముడొక్కడే మహాత్ముని సంబంధం లేకుండా కాంగ్రెసువారిటువంటి గొప్పప్రయత్నాలను కొనసాగించజాలరు. గాంధిమహాత్ముని తిలనరికి దానిని సోషలిస్టు పార్టీ శరీరానికి తగిలించి ముందుకు సాగిపోవాలని మాపార్టీవారు చాలాసారులు ప్రయత్నించారు. కాని వారిప్రయత్నం కొనసాగలేదు. ఈసభవారందరు మనఃపూర్వకంగా మహాత్ముని ఆజ్ఞలను నెరవేరుస్తూవుండవలెను. మహాత్ముడు సత్యనిరతుడని మీకందరికీ బాగా తెలిసేవుంది. తానుచేసిన వాగ్దానమును మహాత్ముడెన్నడు భంగపరచడు. నిన్నటిసభలో మహాత్ముడు వాగ్దానం చేశాడు. ఈసభవా రీతీర్మానమునామోదించడంవల్ల దేశంలో సంఘర్షణం తప్పకుండా ప్రారంభమవుతుందని తీర్మానమును మహాత్ముని ఉపన్యాసమును కలిపి చదివితే మీ కందరికి స్పష్టంగానే తెలుస్తుంది. సంఘర్షణం వెంటనే ప్రారంభం కావాలని వక సంవత్సరంనుంచి మీరందరూ కోరుతూవున్నారు. అది యీ తీర్మానంవల్ల సిద్ధిస్తుంది. యుద్ధానికి ప్రతికూలంగా అహింసాసిద్ధాంతంప్రకారం కాంగ్రెసువారు ప్రచారం చెయ్యడానికి రాజప్రతినిధి యెంతమాత్రం అంగీకరించడని నేను నిర్ధారణగా చెప్పగలను. పూనాతీర్మానమును దొరతనంవారేలాగు తిరస్కరించారో అలాగే యిప్పుడు మహాత్ముడు చేయదలచిన సూచనను కూడా వారు తిరస్కరిస్తారు. సంఘర్షణంలో వాయకుని పట్ల ఆసలే అపనమ్మకం వుండగూడదు. ఆపనమ్మకం వుంటే యీ సంఘర్షణం యొక్క మూలాధారాలకే మోసంవస్తుంది. స్వరాజ్యమునుగురించి యీ తీర్మానంలో యేమీలేదని మరికొందరన్నారు. మహాత్మునికి స్వరాజ్యం యిష్టంలేదని వీరి అభిప్రాయమా లేక మహాత్ముడు స్వరాజ్యమునుగురించి ఆలోచించడం లేదని వీరి వుద్దేశమా? స్వరాజ్యమునుగురించిన వాక్యమును యీ తీర్మానంలో చేర్చక పోవడానికి ప్రబలమైన కారణాలున్నాయి. అవి మీకు తెలియక పోవచ్చును గాని మహాత్మునకు తెలిసేవున్నాయి. ఎవరిమీద యెప్పుడు కొత్త సాధనమును వుపపాదించవలసినదిన్నీ మహాత్మునికి బాగా తెలిసేవుంది. ఇప్పుడు బ్రిటను దొరతనమునకు ప్రత్యేక పరిస్థితులు యేర్పడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో సత్యాగ్రహ సాధనమును ఉపయోగించగూడదు. ఇటువంటి సమయంలో సత్యాగ్రహమును జరపడంవల్ల మనంకోరిన ఫలితం కలగదు. మనదేశంలో కూడా ప్రత్యేక పరిస్థితులు యేర్పడ్డాయి. ఇటువంటి సమయంలో సత్యాగ్రహంవల్ల స్వరాజ్యం రాదు. సత్యాగ్రహసాధనం యితర సాధనాలవంటిది కాదు దానిని వుపయోగించడానికి పరిస్థితులు సురిపకరీతిగా వుండాలి. అవి యిప్పుడు లేవుగనక నే యీ తీర్మానంలో మహాత్ముడు దానిని చేర్చలేదు. దేశంలో సంఘర్షణమును ప్రారంభించడానికి చాలాకారణాలున్నాయి. దానిని ప్రారంభించకపోతే కాంగ్రెసు మూలాధారాలకే మోసంవస్తుంది. కాంగ్రెసు నామరూపాలు లేకుండాచేస్తామన్న బెదరింపులు కూడా బయలుదేరాయి. సంఘర్షణమును జరపడానికి మనకున్న సామర్థ్యమును మనం వెంటనే వుపయోగింపకపోతే మనవుత్సాహం అంతరించిపోను ది. తాత్కాలికంగా జాతీయ జ్యోతి కూడా ఆర్పివేయబడుతుంది.

సంఘర్షణ తప్పదు

కాబట్టి సంఘర్షణమును జరపకతప్పదు. సత్యాగ్రహ పద్ధతుల ప్రకారమే మనం దీనిని జరపవలెను. అందువల్ల యీ సంఘర్షణం విషయంలో మహాత్ముడు కొన్ని మరతులను యేర్పరిచాడు. ఈ సంఘర్షణంలో మనం వెగ్గిపడ్డట్టయితే మన జాతీయప్రతిష్ఠ చాలా అధికమవుతుంది. మహాత్మునివిషయంలో పూనాలో నిర్ణయించబడిన పద్ధతికిన్నీ యిప్పుడు నిర్ణయించబడిన పద్ధతికిన్నీ యేమీ భేదంలేదని నేను చెప్పడంలేదు. పూనాసభలో వెనుకటితీర్మానానికి ప్రతికూలంగా మాట్లాడినవా రందరు యీ సభలో యీ తీర్మానానికికూడా ప్రతికూలంగానే మాట్లాడారు. ఆతీర్మానం విషయంలోను యీ తీర్మానంవిషయంలోను కూడా దృక్పథంలో అయిక్యభావం కలగడం చాలా వింతగానేవుంది. మహాత్మునకు సంబంధించినంతవరకు ఆ తీర్మానానికీ యీ తీర్మానానికి చాలా తేడావుంది. దొరతనంవారు తాత్కాలికంగా దౌర్జన్యమును వుపయోగించవచ్చునని పూనా తీర్మానంలోవుంది. దేశరక్షణం నిమిత్తం తాత్కాలికంగా దొరతనంవారు నేనలను వుపయోగించవచ్చును. వారికి దేశీయులన్ను కాంగ్రెసువారున్ను సహాయంచేస్తారు అని ఆ తీర్మానంలోవుంది. ఆ తీర్మానమును యీ సభవారామోదించారు, గనక దొరతనంవారు దేశరక్షణంనిమిత్తం తాత్కాలికంగా దౌర్జన్యమును ఉపయోగించడానికి పూనాలో యీ సభవారంగీకరించారన్న మాట. దేశరక్షణంలో దేశీయులు మనఃపూర్వకంగా సహాయం చేస్తారని పూనా తీర్మానంవల్ల యీసభవారు దొరతనంవారికి తెలియజేశారు. ఆసూచనను దొరతనం వారు తిరస్కరించారు. అది వారి తప్పు కాని మనతప్పుకాదు. దొరతనంవారు పూనా తీర్మానమును తిరస్కరించడంవల్ల దేశరక్షణం విషయంలో దౌర్జన్యమును వుపయోగించవచ్చునని కాంగ్రెసు వారంగీకరించవలసిన ఆవశ్యకత యిప్పుడు తొలగిపోయింది. దౌర్జన్యమును పూర్తిగా వదలివేయడానికి భారతకాంగ్రెసు సంఘాలవారున్ను నాయకులున్ను అంగీకరించి ఆ ప్రకారంగా మహాత్మునకు వాగ్దానం చెయ్యడంవల్లనే మహాత్ముడు మళ్లీ నాయకత్వం వహించడానికి అంగీకరించి యీ సభలో ఉపన్యాసం చేశాడు.

పూనా తీర్మానం విషయంలో పూనాలో నాకు వున్న అభిప్రాయాలు నాకు యిప్పుడుకూడా వున్నాయి. నా అభిప్రాయం లేవీ మారలేదు. దానిని దొరతనంవారు కారణాంతరాలవల్ల తిరస్కరించారు. అందువల్ల

పూనా తీర్మానాన్ని ప్రభుత్వం నిరాకరించడం వల్ల కాంగ్రెసుబలం అధికమైనది

తీర్మానంలో స్వరాజ్యప్రస్తావన లేకుండుటకు కారణం

అఖిలభారత కాంగ్రెసుసంఘసభలో రాజాజీ ఉపన్యాసము

అందువల్ల కొన్నివారాలలోనే దేశంలో సంఘర్షణం ప్రారంభ మవుతుంది. సమష్టి సత్యాగ్రహమును వెంటనే ప్రారంభించవలెనని మా పార్టీవారుకూడా కోరుతున్నారు గాని యిందుకు గాంధిమహాత్ము డంగీకరించలేదు. మహాత్ముని నిర్ణయం మాకిష్టమున్నా లేకపోయినా మేము దానికి బద్ధులమవుతాము. రొట్టెకుదాచుకోవాలంటే దానిని తినగూడదు. తినాలంటే దాచుకోగూడదు. రెండూకూడా సాధ్యంకాదు. కాంగ్రెసుకు మహాత్మునినాయకత్వం ముఖ్యంగా వుండాలని ఈ సభవారు కోరేయెడల మహాత్మునిమరతులకు మీరు అంగీకరించడమే గాకుండా ఆమహాత్ముని ఆజ్ఞలను సరిగా నెరవేరుస్తూకూడా వుండాలి. కాంగ్రెసుకు మహాత్ముడు నాయకుడుగా వుండడం ముఖ్యావసరమనడాని కేమీ సందేహంలేదు. సమష్టి సత్యాగ్రహవిషయంలో మహాత్ముని నిర్ణయానికి మా పార్టీవారు మనఃపూర్వకంగా బద్ధులవుతారు. కాని అత్యల్పకాలంలో నే దేశంలో సమష్టి సత్యాగ్రహం ప్రారంభమవుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈసభవారు యీ తీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించవలెను.

సి. రాజగోపాలాచారిగారు

సి. రాజగోపాలాచారిగా రీలాగు చెప్పారు.

"మెహరాలీగారు నన్ను ఇటలీ నాకాదళంతో పోల్చారు. ఇటలీ నాకాదళం ఇపుడు యుద్ధం చెయ్యడంలేదు. గనక నన్ను దానితో పోల్చగూడదు. నేనీ తీర్మానమును బలపరచడానికి లేచాను.

పూనాతీర్మానం

ఈ సభ పూనాలో జరిగినప్పుడు నే నా సభలో ప్రధాన తీర్మానమును వుపపాదించినందుకు నన్నును ఆ తీర్మానమును ఆమోదించినందుకు యీ సభవారినిన్నీ మెహరాలీగారు మొదలైనవారు విమర్శించారు. బ్రిటను దొరతనంవారు వివేకం లేకుండా ఆ తీర్మానమును తిరస్కరించారు. అందుకు మెహరాలీగారు మొదలైనవారికి దొరతనంమీద చాలా ఆగ్రహం కలిగిందిగాని దొరతనంవారిని వారేమీచేయజాలరు గనక వీరు తమ ఆగ్రహమునంతా నామీద చూపించారు. వీరు నన్ను నిరసించడం న్యాయం కాదు. తీర్మానం పూనాలో యీ సభలో ఆమోదించబడినప్పుడు మెహరాలీగారు తటస్థంగా వున్నారు. అనుకూలంగానుప్రతికూలంగానుకూడా వోటు చెయ్యలేదు. ఆ తీర్మానం ఆమోదించబడింది ఆ తీర్మానం సరియైనదే అని నేనప్పుడు కూడా తెలుపుతున్నాను. ఇప్పుడు యీ సభలో యీ తీర్మానమును నేను మనఃపూర్వకంగా బలపరుస్తున్నాను గాని పూనాలో నేను తెలిపిన అభిప్రాయాలను మార్చుకోవడానికి యిప్పుడు కూడా నేనంగీకరించజాలను. "ఆ తీర్మానమును దొరతనంవారు నిరాకరిస్తే వచ్చేనష్టమేమీ లేదు. అందువల్ల కాంగ్రెసుకు బలం మరింత అధికమవుతుంది" అని నేను పూనాసభలో కూడా చెప్పాను. అంతకంటె అధికమైన హక్కులను బడయడానికి కాంగ్రెసుకు అర్హతవున్న మాట నిజమేగానిపూనాతీర్మానంస్వల్పవిషయంకాదు. అది చాలా ముఖ్యమైనదే కాని దొరతనంవారు దానిని దేశానికంతా మహదర్థకం కలిగే రీతిగా తృణీకరించారు. దొరతనంవారు దానిని తిరస్కరించడంవల్ల యిటుపైని దేశంలో సంఘర్షణమును జరిపేవిషయంలో కాంగ్రెసుకు బలం మరింత అధికమయింది.

సత్యాగ్రహము-అహింస

"వెంటనే సత్యాగ్రహమును ప్రారంభించవలెను. అది నాయకుల కిష్టంలేక తప్పించుకోవడానికి ఒకసాధనంగా యీ తీర్మానమును వుపపాదించారు. దీనిలో ముఖ్యవిషయమేమీలేదు" అని యీ సభలో చాలామంది ఆక్షేపించారు. ఇండియాలో 150 యేళ్ల నుంచి బ్రిటిషువారి ప్రభుత్వం జరుగుతూ వుంది. వారు ప్రభుత్వం ఆరంభమైనప్పటి నుంచీ సమష్టి సత్యాగ్రహమును జరపవలసిన అవసరం కలుగుతూనేవుంది. కాని దేశీయులు దానిని ప్రారంభించలేదు. వారు అహింస అనే వక ప్రత్యేకసాధనమును అంగీకరించడంవల్లనే సమష్టి సత్యాగ్రహమును జరుపలేదు.

మహాత్ముని నాయకత్వము

గాంధిమహాత్ముడు నాయకుడుగా వుండవలెనని మనమందరం కోరివస్తున్నాము. ఆలాగు వప్పుకొన్నప్పుడు యెవరికీ కూడా మనసులలో మహాత్మునిపట్ల అవిశ్వాసం వుండగూడదు. మహాత్ముడు తప్పు చేశాడని యెవరూ అనగూడదు. సైనికులకు సేనానాయకునియందు అపనమ్మకం వుండగూడదు. అహింసతో కూడిన సంఘర్షణంలో నాయకుని పట్ల ఆసలే అపనమ్మకం వుండగూడదు. అపనమ్మకం వుంటే యీ సంఘర్షణం యొక్క మూలాధారాలకే మోసంవస్తుంది. స్వరాజ్యమునుగురించి యీ తీర్మానంలో యేమీలేదని మరికొందరన్నారు. మహాత్మునికి స్వరాజ్యం యిష్టంలేదని వీరి అభిప్రాయమా లేక మహాత్ముడు స్వరాజ్యమునుగురించి ఆలోచించడం లేదని వీరి వుద్దేశమా? స్వరాజ్యమునుగురించిన వాక్యమును యీ తీర్మానంలో చేర్చక పోవడానికి ప్రబలమైన కారణాలున్నాయి. అవి మీకు తెలియక పోవచ్చును గాని మహాత్మునకు తెలిసేవున్నాయి. ఎవరిమీద యెప్పుడు కొత్త సాధనమును వుపపాదించవలసినదిన్నీ మహాత్మునికి బాగా తెలిసేవుంది. ఇప్పుడు బ్రిటను దొరతనమునకు ప్రత్యేక పరిస్థితులు యేర్పడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో సత్యాగ్రహ సాధనమును ఉపయోగించగూడదు. ఇటువంటి సమయంలో సత్యాగ్రహమును జరపడంవల్ల మనంకోరిన ఫలితం కలగదు. మనదేశంలో కూడా ప్రత్యేక పరిస్థితులు యేర్పడ్డాయి. ఇటువంటి సమయంలో సత్యాగ్రహంవల్ల స్వరాజ్యం రాదు. సత్యాగ్రహసాధనం యితర సాధనాలవంటిది కాదు దానిని వుపయోగించడానికి పరిస్థితులు సురిపకరీతిగా వుండాలి. అవి యిప్పుడు లేవుగనకనే యీ తీర్మానంలో మహాత్ముడు దానిని చేర్చలేదు. దేశంలో సంఘర్షణమును ప్రారంభించడానికి చాలాకారణాలున్నాయి. దానిని ప్రారంభించకపోతే కాంగ్రెసు మూలాధారాలకే మోసంవస్తుంది. కాంగ్రెసు నామరూపాలు లేకుండాచేస్తామన్న బెదరింపులు కూడా బయలుదేరాయి. సంఘర్షణమును జరపడానికి మనకున్న సామర్థ్యమును మనం వెంటనే వుపయోగింపకపోతే మనవుత్సాహం అంతరించిపోను ది. తాత్కాలికంగా జాతీయ జ్యోతి కూడా ఆర్పివేయబడుతుంది.

సంఘర్షణ తప్పదు

కాబట్టి సంఘర్షణమును జరపకతప్పదు. సత్యాగ్రహ పద్ధతుల ప్రకారమే మనం దీనిని జరపవలెను. అందువల్ల యీ సంఘర్షణం విషయంలో మహాత్ముడు కొన్ని మరతులను యేర్పరిచాడు. ఈ సంఘర్షణంలో మనం వెగ్గిపడ్డట్టయితే మన జాతీయప్రతిష్ఠ చాలా అధికమవుతుంది. మహాత్మునివిషయంలో పూనాలో నిర్ణయించబడిన పద్ధతికిన్నీ యిప్పుడు నిర్ణయించబడిన పద్ధతికిన్నీ యేమీ భేదంలేదని నేను చెప్పడంలేదు. పూనాసభలో వెనుకటితీర్మానానికి ప్రతికూలంగా మాట్లాడినవా రందరు యీ సభలో యీ తీర్మానానికికూడా ప్రతికూలంగానే మాట్లాడారు. ఆతీర్మానం విషయంలోను యీ తీర్మానంవిషయంలోను కూడా దృక్పథంలో అయిక్యభావం కలగడం చాలా వింతగానేవుంది. మహాత్మునకు సంబంధించినంతవరకు ఆ తీర్మానానికీ యీ తీర్మానానికి చాలా తేడావుంది. దొరతనంవారు తాత్కాలికంగా దౌర్జన్యమును వుపయోగించవచ్చునని పూనా తీర్మానంలోవుంది. దేశరక్షణం నిమిత్తం తాత్కాలికంగా దొరతనంవారు నేనలను వుపయోగించవచ్చును. వారికి దేశీయులన్ను కాంగ్రెసువారున్ను సహాయంచేస్తారు అని ఆ తీర్మానంలోవుంది. ఆ తీర్మానమును యీ సభవారామోదించారు, గనక దొరతనంవారు దేశరక్షణంనిమిత్తం తాత్కాలికంగా దౌర్జన్యమును ఉపయోగించడానికి పూనాలో యీ సభవారంగీకరించారన్న మాట. దేశరక్షణంలో దేశీయులు మనఃపూర్వకంగా సహాయం చేస్తారని పూనా తీర్మానంవల్ల యీసభవారు దొరతనంవారికి తెలియజేశారు. ఆసూచనను దొరతనం వారు తిరస్కరించారు. అది వారి తప్పు కాని మనతప్పుకాదు. దొరతనంవారు పూనా తీర్మానమును తిరస్కరించడంవల్ల దేశరక్షణం విషయంలో దౌర్జన్యమును వుపయోగించవచ్చునని కాంగ్రెసు వారంగీకరించవలసిన ఆవశ్యకత యిప్పుడు తొలగిపోయింది. దౌర్జన్యమును పూర్తిగా వదలివేయడానికి భారతకాంగ్రెసు సంఘాలవారున్ను నాయకులున్ను అంగీకరించి ఆ ప్రకారంగా మహాత్మునకు వాగ్దానం చెయ్యడంవల్లనే మహాత్ముడు మళ్లీ నాయకత్వం వహించడానికి అంగీకరించి యీ సభలో ఉపన్యాసం చేశాడు.

పూనా తీర్మానం విషయంలో పూనాలో నాకు వున్న అభిప్రాయాలు నాకు యిప్పుడుకూడా వున్నాయి. నా అభిప్రాయం లేవీ మారలేదు. దానిని దొరతనంవారు కారణాంతరాలవల్ల తిరస్కరించారు. అందువల్ల

"సమిష్టి శాసనోల్లంఘనోద్యమమును ఎప్పుడు ప్రారం

కాంగ్రెసు సహాయమును బ్రిటను తిరస్కరించినది

మహాత్మునిపట్ల మరల భక్తివిశ్వాసములను ప్రకటింపవలెను

అన్నియు మహాత్మునకు వదలివెట్టుడు

భారత కాంగ్రెసుసంఘసభలో సర్దారుగారి ప్రబోధము

యిప్పుడు యీ సభలో యీ తీర్మానమును ఉపపాదించడానికి దొరతనంవారు అటువంటి వుద్దేశం వారికి లేకుండానే పరోక్షంగా మనకు సహాయం చేశారు. నే నీ తీర్మానమును మనఃపూర్వకంగా బలపరుస్తున్నాను. నే నిందుకు సిద్ధపడవలసిన అవసరమేమీ నాకు కనబడలేదు.

డాక్టరు ఖానుసాహెబుగారు (అనుకూలుడు)

సరిహద్దురాష్ట్రం మాజీ కాంగ్రెసుప్రధాన మంత్రి డాక్టరు ఖానుసాహెబుగారు కీలకము చెప్పారు.

"నే నీతీర్మానమును బలపరుస్తున్నాను. సభ్యులు వకరినొకరు ఆక్షేపించడంలో కాలమును వ్యర్థపరచగూడదు మీ రందరు యేకీభవించి నాయకుని ఆజ్ఞలను మనఃపూర్వకంగా నెరవేర్చడానికి సిద్ధంగా వుండాలి మీరు సైనికులరీతిగా అత్యధికమైన విధేయతను చూపవలెను గాని రాజకీయనాయకులుగా పనిచేయగూడదు. మహాత్ముడు మతవిషయంలో చాలా గొప్పవాడని నేను గౌరవించడం లేదు. ప్రపంచంలో మహాత్మునితో సమానులైనధీరులు మరెవ్వరూ లేరు. గనుక నే నేను మహాత్ముని గౌరవిస్తున్నాను. సత్యాగ్రహమును ప్రారంభిస్తే మతసంబంధమైన అల్లరులు జరుగుతాయని భయపడడం మిక్కిలి అనుచితం. భారతదేశమును విభజించవలెనని భారత ముస్లిం లీగువారు పట్టుబడుతూ వుండడం వల్ల బ్రిటను దొరతనంవారికి కూడా దిగ్భ్రమ కలిగింది. వారి కేమీ తోచలేకపోవడంలేదు. సరిహద్దు రాష్ట్రంలోను చెలరేగిన ముస్లింలీగు వారికి లేశమైనా పలుకుబడి లేదు. ఆ రెండు దేశాలవారున్నూ గాంధి మహాత్ముని ఆజ్ఞలను శిరసా వహించడానికి సిద్ధంగా వున్నారు."

కేదారనాథ సైగలుగారు ప్రతికూలురు

సైగలుగారు రీలాసు చెప్పారు.

"నేను కార్దూలసింగుగారి సవరణను బలపరుస్తున్నాను. గాంధిమహాత్మునకు బ్రిటిషువారి మీద నమ్మకంవుంది గనకనే మహాత్ముడు కాంగ్రెసుకు ప్రధాన నాయకుడుగా వుండగూడదు. రాజకీయ విషయాలలో బ్రిటిషువారి మీద నమ్మకం లేనివారిని మరియొకరిని నాయకులుగా నియమించవలెను.

సయిగలుగారు మాట్లాడిన తరువాత ఉపాహారాల నిమిత్తం సభ చాలించబడెను.

పటేల్‌గారి గంభీరోపన్యాసం

తీర్మానమును బలపరుచుచు సర్దార్ వల్లభాయిపటేలుగారు తీర్మానమును ఏకగ్రీవముగా నెగ్గించి మహాత్మునిలో భక్తివిశ్వాసములను ప్రపంచమునకు చెల్లించవలెనని. "కాంగ్రెసులో జాతీయప్రభుత్వము నిర్మించుచో సైనికసహాయ మొనరించుటకు సంసిద్ధత తెలుపు పూనా తీర్మానమునుమూలంగా మనకు కలిగిన నష్ట మేమియులేదు. పైగా కొంతలాభమే కలిగినదని చెప్పవచ్చును. అట్టి సంసిద్ధత తెలుపుటను గురించి విమర్శచేయుటకు తగినకాలము గడచిపోయినది అట్లు తెలుపుటవల్ల మనకుగలిగినలాభ మేమనగా ఆ సంసిద్ధతను తిరస్కరించుచు బ్రిటిషుప్రభుత్వవారి దగ్గరనుండి విస్పష్టమగు ప్రత్యుత్తరము లభించినది. అంతేకాక, కాంగ్రెసును భారతీయుల జాతీయవాంఛలకు అగ్రద్రోహుడు మనవెవరింపుగూడ ఆ ప్రత్యుత్తరములో సూచనగా ఇమిడియున్నది. ఇంగ్లండు కష్టసమయములో చిక్కుకొని యున్నదిగదా అని కాంగ్రెసు సహాయము చేయబోగా ఆ సహాయము తిరస్కరింపబడినది కాంగ్రెసుకు నిజస్థితి స్పష్టముగా గోచరించింది పాశ్చాత్యదేశములలో రాజ్యాంగవిధానములను చూచి మనము నేర్చుకొనదగినది ఏమియు లేదు. ఇతరదేశముల సంపద కొల్లగొట్టుట ఆ రాజ్యాంగవిధానములకు పరమప్రయోజనముగా నున్నది. యూరోపులో ఈ పనియే జరుగుచున్నది. ఇండియాలో మైనను పరిస్థితులు వేరుగా లేవు.

ఇంగ్లండు దేశస్వాతంత్ర్యరక్షణకు సర్వము భారహోయవలెనని బ్రిటిషువారిని కోరుటకు చర్చిలుగారి కెట్టిహక్కు గలదో భారతదేశ స్వాతంత్ర్యరక్షణకొరకు భారతీయులందరు త్యాగము లొనరింపవలెనని కోరుటకు మహాత్మునికి గూడ అట్టి హక్కు గలదు.

బ్రిటిషుప్రభుత్వంవారి వైఖరి

బ్రిటిషుప్రభుత్వంవారు సందిగ్ధస్థితిలో చిక్కుకొని యున్నప్పుడు, వారికి ఇబ్బంది కలిగించు ప్రయత్నము తీర్మానములో లేదు. ప్రపంచ మంతయు మార్పు పొందుచున్నది కాని ఇంగ్లండు అభిప్రాయములలోమాత్రము మార్పు లేదు. ఇండియాపట్ల ఇంగ్లండు అవలంబించుచున్న వైఖరి చాలా దురదృష్టకరము. వైస్రాయి ప్రకటనను దేశీయులలో ఎవ్వరు హర్షించలేదు. అందరు దానిని ఖండించినవారే. ఇండియాను రేకెత్తించి శాసనోల్లంఘనాది ఉద్యమములకు పురికొల్పుచున్నది బ్రిటిషు ప్రభుత్వంవారే. కాంగ్రెసును జాతీయోద్యమమును అణచుటకు సకలమైన ప్రయత్నములు జరిగినవి మహాత్మాగాంధిగారి సమయమున, మనకు నాయకత్వము వహించుట నిజముగా మన అదృష్టమని చెప్పవచ్చును. మన మనుసరించవలసిన కార్యక్రమమును వారు తయారుచేసిరి.

మన చరిత్రలో చాలా విషమఘట్టము సంప్రాప్తమైనది. 12 నెలలుగా మనము చాలా ఓపికతో, బ్రిటిషు ప్రభుత్వంవా రెట్లు మెలగినను వారితో పోరాటము తెచ్చుకొనకుండ గడపితిమి. ఇంకను అట్టి ఓరిమితోనే ప్రవర్తింప దలచితిమి. ఇంకను నుముఖముగా సమస్య పరిష్కార మగునేమోయని మహాత్ముడు ప్రయత్నముచేయదలచుచున్నాడు.

అన్నియు మహాత్మునికి విడిచిపెట్టుడు

బ్రిటిషువారి అధికారమునుండి విడివడుటకే మనమిపుడు చర్యతీసికొనవలెను. శాసనోల్లంఘనము ప్రారంభించి దేశములో సమ్మెలు బయలుదేర తీయవలెనని కొందరు సలహా లిచ్చుచున్నారు. ఈసలహాలను గురించి నే నభిప్రాయము తెలుపుట కేమియు లేదు. మహాత్మునికి సర్వము తెలియును, దేశములో కట్టుబాటు సరిగా ఉండి, 1920, 1930ల లో వంటి పరిస్థితులు ఇప్పుడున్నచో, మహాత్ముడు ప్రజలందరు పాల్గొను సమష్టి శాసనోల్లంఘనమునకు అనుమతించి యుండెడివాడే.

సమష్టి శాసనోల్లంఘనమునకు వీలులేని కారణం

కాని అటువంటి కట్టుబాటు అటువంటి పరిస్థితులు ఇప్పుడు లేవు, హింసాతత్వము ప్రబలముగా నున్నది. ఐనప్పటికి, ఏపని చేయకుండ చేతులు ముడుచుకొని కూర్చొనుటకు దిక్కేమియును కాదు ఇప్పుడు ఏదో ఒకటి వెంటనే చేసితీరవలెను. మహాత్మునికి 72 ఏళ్లు. ఎల్లకాలము అతడు జీవించియుండి ఎల్లకాలము అతని మార్గదర్శకత్వము మనకు లభించుట సంభవముకాదు.

కాబట్టి వారి సలహాల కింకను ఆవకాశమున్నప్పుడే మనము వారు చెప్పినట్లు నడుచుకొని స్వాతంత్ర్యగమ్యస్థానము వంకకు శీఘ్రముగా పయనము సాగించుట అవసరము.

కమ్యూనిజమునకు తావులేదు

కమ్యూనిజమునకు ఈ దేశములో తావులేదు. కొంత మంది వ్యక్తులా సిద్ధాంతమును బట్టుకొని ప్రాకులాడవచ్చునుగాని ప్రజాసామాన్యమున కది ఎన్నడు నచ్చదు.

మనలో మనకు భేదములు లేవు. సవరణలన్నియు ఉపసంహరించుకొని తీర్మానమును ఏకగ్రీవముగా నెగ్గించి స్వాతంత్ర్య సంపాదనా నిశ్చయమును చెల్లడి చేయవలెను" అని పటేల్‌గారు ప్రబోధించిరి.

షాఫీఅహమ్మద్‌గారుమహాత్మునినాయకత్వము క్రింద దేశము పొందిన అఖండాభివృద్ధిని వివరించిరి.

ప్రకాశంగారు

తరువాత టంగుటూరి ప్రకాశంపంతులుగారిట్లుపన్యసించిరి:—

"యుద్ధములో సైనికముగా సహాయము చేసెదమని చెప్పచో, మన జాతీయవాంఛికమును ఇంగ్లండు అంగీకరించునను ఊహయే పూనా తీర్మానమున కాధారము. వెస్టుమినిస్టరు శాసనములో తెలుపబడినట్టి అధినివేశహోదాను పీలైనంతత్వరలో ప్రసాదింతుమని వైస్రాయి చెప్పుటకైనను కాంగ్రెసుబలమే కారణము. దేశములో ప్రజలందరు యుద్ధములో ఇంగ్లండుకే సహాయము చేయవలెనను భావముతో నున్నను, పూనాతీర్మానమును నిరాకరించి, స్నేహపైఖరిని తిరస్కరించిన, బ్రిటిషు రాజకీయవేత్తల అనాలోచితచర్యలకు నిజముగా విచారము కలుగుచున్నది. యుద్ధఫలితమేమైననుసరే, ఇండియాలో మాత్రము ఇప్పటి రాజ్యాంగవిధానముసే ఇప్పటివలెనే కొనసాగించుటకు బ్రిటిషుప్రభుత్వంవారు కృతనిశ్చయులై యున్నారు. ఇందుకు వలయు అధికారములను పార్లమెంటు ఆడిగి పుచ్చుకొనిరి. కాబట్టి కాంగ్రెసు బ్రిటిషుప్రభుత్వంవారితో పోరవలసియున్నది."

తీర్మానాక్షేపకులకు నెహ్రూగారి సమాధానము

అనంతరం నెహ్రూగారు చర్చకు ఇట్లు ప్రత్యుత్తరము చెప్పిరి:—

"ఈ తీర్మానమునకు తెచ్చిన సవరణలలో అనేకము వ్యక్తిగతాభిప్రాయప్రకటనగా నున్నదే గాని, వాటిలో సారము కనబడుటలేదు.

సమష్టిసత్యాగ్రహము కొనసాగించి సమ్మెలు, పన్నుల నిరాకరణము జరిపించవలెనని కొందరు విమర్శకులు తెలిపిరి. కాని ఉత్తమబలతో లాభము లేదు. ఇప్పుడు నెలకొనియున్న నితిగతులను గమనించవలెను. సమష్టి సత్యాగ్రహమునకు నేను ప్రతికూలుడను గాను. కాని కార్యసాధకత్వము ముఖ్యప్రయోజనముగా నుండవలెను గాని మన ఉత్సాహసంరంభమును ప్రకటించుకొనుటకు సమష్టిసత్యాగ్రహమునకు దొరకొనుట సముచితము గాదు. ఇంగ్లండు భారతదేశమును ఇష్టమువచ్చినంతకాలము స్వాధీనదేశముగా నుంచుకొనజాలదు. భారతదేశమునకు త్వరలో విముక్తి ప్రసాదించుశక్తులు పనిచేయుచున్నవి.

సామ్రాజ్యతత్వము తన్నుమొగము పట్టుచున్నది. అది పూర్తిగా తుడిచిపెట్టుకొని పోవునో పోదో చెప్పజాలను. దేశమునకు నాయకత్వమువహింపగల నాథుడెవ్వడు? ఇప్పుడు చెయ్యవలసిన పని ఏమి? ఇదేముఖ్యమగు ఆలోచనీయాంశములు. తీర్మాన విమర్శకులు ఈసంగతు లాలోచించుట లేదు. పైగా అనుచితమగు భావనగూడ వారి ఉపన్యాసములలో వాడిరి. తీర్మానము ఉన్నరీతిగా వారర్థము చేసికొనలేదు. తనహక్కులను రక్షించుటకొరకు పోరాటము సాగించుటకు భారతదేశమునకు హక్కుగలదు. అనేకవీరుల త్యాగబలిమిచేత వృద్ధిపొందిన ఈకాంగ్రెసుమహాసంస్థ వినాశమగు పరిస్థితిని సహించుట అసంభవము. బ్రిటిషు ప్రభుత్వంవారికి ప్రస్తుత యుద్ధపరిస్థితిలో ఇబ్బంది కలిగించుట కిష్టములేదుకాని కాంగ్రెసుఉనికికే హాని కలిగింపబడుచుండగా, ఊరకుండుటకు వీలులేదు. స్వాతంత్ర్యోద్యమమునకే అపాయమువాటిల్లుచున్నది. కాంగ్రెసుపోరాటమునకు దిగుచో అందుకు బ్రిటిషుప్రభుత్వంవారే బాధ్యులు.

తీర్మానమున కొకరు తెచ్చిన సవరణ చాలా నవ్వులాటగా ఉన్నది.

ఒకరు:— కాంగ్రెసును వైస్రాయిగారు సైనికసహాయ మిప్పుడు కోరినచో ఏమనును?

పూనాతీర్మానము చెల్లిపోయినది

నెహ్రూగారు:—సైనికసహాయమొసగు పరతు గల పూనా తీర్మానమున కిక విలువలేదు. అది ఇదివరకే అంతమైనది.

నెహ్రూగారు తమ ఉపన్యాసమును ఇట్లు ముగించిరి:—

నవి. మీరు దానినే స్థిరక్రియముగా నెంచుచో మీకోరికలు ఫలించగలవు.

స్వరాజ్యమునకు వాక్స్వాతంత్ర్యము పౌరహక్కులు పునాదులు

వాక్స్వాతంత్ర్యము, పౌరహక్కులు స్వరాజ్యమునకు పునాదులు, వీటికొరకు మీరు పాటుపడవలెను. ఇవి రెండు లేనిచో స్వరాజ్యము అసంభవము. ఈ సంగతి గ్రహించినచో, తీర్మానమును గురించి ఇంత చర్చ బయలుదేరియుండెడి కాదు. వీలైతే సమాధాన మార్గముగా నైనను, లేకపోతే పోరాటమువల్లనైనను ఈ వాక్స్వాతంత్ర్యమును సాధించితీరవలెను. ఇప్పుడు యుద్ధము జరుగుచున్నది ఈ తీర్మానముయొక్క లోతు పాతులను పరిశీలింపుడు. మన ఇష్టము వచ్చిన విధముగా ప్రచారముచేయుటకు హక్కుండవలెను స్వరాజ్యమను పదములో వ్యక్తిస్వాతంత్ర్యము, మత స్వాతంత్ర్యము సర్వము ఇమిడియున్నవి. హింసను బోధించనంతవరకు ఏవ్యక్తికి ఏది హితమని నమ్మునో దానిని ప్రచారము చేయుట కతనికి స్వాతంత్ర్యమవసరము. మన కోరిక ఇదే.

స్వాతంత్ర్యము కోరని కారణము

స్వాతంత్ర్యమునుకోరుటకిది సమయము కాదు. స్వాతంత్ర్య ప్రదానము బ్రిటిషు ప్రభుత్వంవారి శక్తిలో లేదు. మనకు స్వాతంత్ర్య మిచ్చినట్లు వారు చెప్పినంత మాత్రమున మనదేశము స్వతంత్ర దేశము కాదు. బ్రిటిషువారు పెడలిపోయిన తర్వాత తనను తాను రక్షించుకొను సమర్థత ఉన్నప్పుడే స్వతంత్ర దేశమగును. విదేశీయుల దాడుల నెదుర్కొనుటకు మనలో బలముండవలెను. వారి స్వాతంత్ర్యమే సందేహావస్థలో నున్నప్పుడు బ్రిటిషువారు మన కెట్లు స్వాతంత్ర్య మియ్యగలరు?

మనమిప్పుడు కోరుచున్నదే వాక్స్వాతంత్ర్యము. బ్రిటిషువారు యుద్ధములో చిక్కుకొనియున్నంత మాత్రమున మన వాక్స్వాతంత్ర్యమును నిరోధించుటకు వారికి హక్కుగలగదు. దేనికొరకు మనమిపుడు పాటుపడవలెనో అది స్థూలముగా ప్రత్యక్షముగ మీ మనస్సులకు స్పష్టమగునట్లుగా తెలియజెప్పితిని. ఆనిర్వాచ్యమగు దేనికొరకో గాక, స్పష్టముగా నొకదానికొరకు పోరుట నా పద్ధతి.

స్వాతంత్ర్యము కొరకు పోరుచున్నా మనుటలో అర్థము లేదు. మా ఇష్టము వచ్చినది బయటచెప్పుటకు హక్కువలెనని ప్రత్యక్షముగ ఒక హక్కుకొరకు పోరుసలుపుచున్నట్లు స్పష్టము చేయవలెను. ఈ హక్కు స్వల్పమైన హక్కుగా నేను మొదట పరిగణించితిని. కాని దాని ఆపార ప్రాముఖ్యము నాకిపుడు గోచరించినది. దీనిని మనము సంపాదించుచో స్వరాజ్యమునకు కీలక మగుదానిని సంపాదించినట్లే. నన్ను మెప్పించుటకు మీరీ తీర్మాన మామోదింపవద్దు. మీకు పూర్తిగా ఇష్టమున్నచో నే ఆమోదింపవలెను. అప్పుడే నాకు నిజమగుబలము చేకూరును. ఈ తీర్మానము నెగ్గించుట మూలముగా మీరు కార్యరంగములోనికి దూకవలసిన సైన్యముగా మారిపోవుచున్నారు. ప్రతివారు నేనాధిపతి ఉత్తర్వును పాటించవలెను. మన పోరాటమునకు అహింస ఆధారము.

అహింసా ప్రాముఖ్యము

అహింసనివలనాడి హింసను అవలంబించినవాడు మనము నాశనమగుదుము.

సమష్టి సత్యాగ్రహమునకు వీలులేదు

సమష్టి శాసనోల్లంఘనము పన్నుల నిరాకరణము ప్రారంభింపవలెనని కొందరు కోరుచున్నారు. మిమ్ము ఇందుకు తయారుచేయుటకే, ఇన్ని సంవత్సరములు పాటుపడితిని గాని మీరు సంసిద్ధులు గాలేరు. అది నాతప్పుకాదు. ఉన్నసైన్యముతో ఎట్లువీలగునో అవిధముగా పోరాటము సాగింపవలసినవాడను. సమష్టి శాసనోల్లంఘనము ప్రారంభించుటకు ఎట్టిపరిస్థితులు అవసరమో నాకు బాగుగా తెలియును గనక ఆసంగతి నా విచక్షణకు ఒప్పగింపవలెనని మిమ్ము కోరుచున్నాను."

అజద్‌గారి ముగింపు ఉపన్యాసం

మౌలానా అబుల్ కలాం అజద్‌గారు సభా కార్యక్రమమును ముగించుచు ఇట్లుపన్యసించిరి.—

"అఖిలభారత కాంగ్రెసు కమిటీయొక్క అతి ముఖ్యమగు సమావేశము సమాప్తమగుచున్నది. పూనా తీర్మానమునకై రాజగోపాలాచారిగారిని కొందరు ఆక్షేపించిరి. ఆ విమర్శలు న్యాయమైనవి కావు. పూనా తీర్మానమునకు రాజగోపాలాచారిగా రెంత బాధ్యులో నేను కూడ అంత బాధ్యుడను. ఆ తీర్మానము నెగ్గుటకు నే నామోదము తెలిపితిని. నేను ప్రతికూలముగా నున్నచో రాజీనామా ఇచ్చియుండెడివాడనే. ఆ తీర్మానమునకు నేననుకూలుడను. ఆ తీర్మానమును ప్రోత్సహించి చర్చకు తగిన వాతావరణము లేర్పరిచితిని. కనుక నాసహచరుడే నిందనంతయు చూరగొనుట కంగీకరింపను. దానిలో నాకు గూడ పాలుగలదు. కాంగ్రెసువారు తమదృష్టిపథమును బ్రిటిషు ప్రభుత్వంవారు తమ దృష్టిపథమును వివరించిరి. స్థితిగతులు తేటతెల్లమైనవి. కాంగ్రెసు తనదారిత్రొక్కుకొనుటకు వీలైనది. బ్రిటిషు ప్రభుత్వ హృదయము తేటతెల్లమగుటకు పూనా తీర్మానము సాధనమైనది. ఇండియాపై గల అధికారమును ఏ మాత్రము వదలుకొను ఆలోచనలేదని బ్రిటిషు ప్రభుత్వంవారి ప్రత్యుత్తరము విశదము చేసినది. తనకు తానుంచుకొనుహద్దులలో అణగిమణగి ఒదిగియున్న కాంగ్రెసుకు స్వేచ్ఛకలిగినది.

ప్రభుత్వంవారితో ఇక రాయబారములు జరుగవు

ప్రభుత్వంవారితో ఇక రాయబారములు జరుగవు. కాంగ్రెసు తన గమ్యస్థానమును చేరుటకు ప్రయత్నించును. సభ్యులందరు తమ విభేదములను విస్మరించి మహాత్ముని నాయకత్వమును శిరసా వహించవలెను."

భూలాభాయి దేశాయిగారు అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశము జరుపుటకు వసతి ఏర్పరిచి నందుకుగాను ఈస్టిండియా కాటన్ అసోసియేషనువారికి వందనములు తెలిపిరి.

వందేమాతరం పాటలతో సమావేశము ముగిసెను. (అ. ప్రె.)

కాంగ్రెసువర్కింగుకమిటీ

బొంబాయి, సెప్టెంబరు 17:—

కాంగ్రెసు వర్కింగుకమిటీ యివ్వాళ మధ్యాహ్నం బిర్లాహౌసులో సమావేశమైనది. అ. భా. కాంగ్రెసుసంఘము చేసిన తీర్మాన అంతరార్థముల గూర్చియు, దాని నాచరణలో బెట్టు విధానమునుగూర్చియు, వైస్రాయితో మాట్లాడుటకు ఆయనకు గాంధిజీ వ్రాయు లేఖనుగూర్చియు చర్చలు జరిగినట్లును, గాంధిజీ యీ చర్చలలో ప్రాముఖ్యముగ నున్నట్లును తెలియుచున్నది. ఇవ్వాళ సాయంత్రం రేపు గూడా వర్కింగు కమిటీ సమావేశము గావచ్చునని తెలియుచున్నది. (యు. ప్రె.)

* * *

రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాల అధ్యక్షకార్యదర్శుల సభ

బొంబాయి, సెప్టెంబరు 17:—

భూలాభాయి దేశాయిగారి యింట్లో యీ వాళ్ళ వుదయం వివిధరాష్ట్రాలనుంచి బొంబాయి వచ్చిన రాష్ట్రీయకాంగ్రెసు సంఘాల అధ్యక్షులతోను ప్రధాన కార్యదర్శులతోను కూడిన సభ జరిగింది. ఈసభకు విలేఖరులను రానీయలేదు. ఈసభకు 100 మంది వచ్చారు. భారత కాంగ్రెసు కార్యసంఘసభ్యులలో మౌలానా అబులకలాంఆజదు, సర్దారు వల్లభాయిపటేలు, రాజగోపాలాచారి, పండిత గోవిందవల్లభపంతు, శంకరరావుదేవు, భూలాభాయి దేశాయిగార్లు సభకు వచ్చారు. మౌలానాగారున్నూ పటేలుగారున్నూ మాట్లాడారు. తరువాత సభ్యులందరూ కలిసి ముఖ్యసమస్యలను గురించి చర్చించారు. వీరు తమతమ రాష్ట్రాలలో శ్రద్ధగా కట్టుబాటును కలిగిస్తారని తెలిసింది. "ఇటుపైని వెంటనే దేశంలో జరగవలసిన పనినిగురించి మేము ఆలోచించాము" అని సభ ముగియగానే వకసభ్యుడు చెప్పాడు. (యు. ప్రె.)

* * *

సిమ్లా అనధికారాభిప్రాయము

సిమ్లా, సెప్టెంబరు 16:—

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమై నెగ్గించిన తీర్మానమును గురించి ఇక్కడి ఇండియా ప్రభుత్వాధికారుల అభిప్రాయము లింకను తెలియవచ్చుటలేదు. తీర్మానము మహాత్ముని ఉపన్యాసము మిషమగు ధోరణిలో నున్నదని ఇక్కడి అనధికార ప్రముఖు లభిప్రాయపడుచున్నారు. జైలుకు పోవుటకు ఉత్సహించుట లేదని మహాత్ముడు చెప్పినమాటలకు వీరు ఎక్కువ ప్రాముఖ్యమిచ్చుచున్నారు. తీర్మానములో తెలిపిన కొన్ని కోరికలకు వైస్రాయి సమ్మతింపనిచో, కాంగ్రెసుకు ఇష్టము లేకపోయినను పోరాటమునకు దిగవలసి వచ్చుననియు తీర్మాన మావిధముగ నున్నదనియు విమర్శించుచు, వైస్రాయిగారి ప్రకటనలో కాంగ్రెసు ఇంకనమన్మక ముందనందుకు ఆశ్చర్యము వెలిబుచ్చుచున్నారు.

మహాత్ముడు వైస్రాయిని సందర్శించి ఇంకను చర్చలు సలుపునమాట మాత్రము వారికి కొంచెము ఊరటకు కారణముగా నున్నది. (అ. ప్రె.)

* * *

భారత కాంగ్రెసు సంఘసభ్యులు పెక్కురు బొంబాయి వదలి తమ స్వస్థలములకు వెళ్లుచున్నారు. అజదుగారు రేపటిదినము బొంబాయి నుండి ప్రయాణమయ్యెదరు.

* *

బొంబాయి, సెప్టెంబరు 16:—

పండిత జవహరలాలు నెహ్రూగారుపపాదించిన తీర్మానం సభలో అత్యధిక సంఖ్యాకులవల్ల ఆమోదించబడెను. సభకు 200 మంది సభ్యులు వచ్చారు. వారిలో 7 గురుమాత్రమే తీర్మానానికి ప్రతికూలంగా వోటుచేశారు.

మొత్తం 6 సవరణలలోను రెండు సవరణలను సభ్యులు వదులుకున్నారు. తక్కిన సవరణలలో దేనికీ కూడా రీసరికలేకపోయినంది అనుకూలంగా వోటుచేయలేదు. అవన్నీ వీగిపోయాయి. వోట్లు పుచ్చుకోవడానికి ముందుగా మహాత్ముడు మళ్లీ సభలో మాట్లాడాడు. రాత్రి 8½ గంటలకు సభ ముగిసింది. (అ. ప్రె.)



కాంగ్రెసు కార్యసంఘ సమావేశ చర్చలలో పాల్గొనుటకు బిర్లాభవనము నెదుట బండిదిగుచున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సతి.

మనకాప్తను చుక్కాణిని చేతపట్టాడు!

ఖాదికవచము ధరించి దూరప్రయాణానికి సిద్ధముకండు

గాంధిజయంతి—పండిత నెహ్రూప్రబోధము

బొంబాయి, సెప్టెంబరు 16:—

పండిత నెహ్రూగారిట్లు ప్రబోధిస్తున్నారు:-

"గాంధీజయంతి తిరిగి వచ్చుచున్నది. మన చుట్టూఉండే సముద్రాలన్నూ, ఆకాశమున్నూ ఉరుములతో నిండియున్నది. మళ్లీ మనజాతి కెప్తాను చుక్కాణిదగ్గరకు వచ్చాడు. తుపాను నెదుర్కొని, తరంగ రౌద్రమును ఎదిరించడానికి మనము సిద్ధమవుతున్నాము. అందువల్ల, మీ రందరు ఖాదీకవచము ధరించి, దూరప్రయాణానికి తయారుకండు. దిట్టమైనసుండె, గట్టిచేతులతో, ఈ స్వాతంత్ర్య చిహ్నావసనముతో మనం కల్లోలిత సముద్రాన్ని దాటి మనవాంఛిత నౌకాశ్రయమును చేరెదము. అందువల్ల, స్వాతంత్ర్య వసనమైన ఖద్దరునుధరించండి. భారత స్వాతంత్ర్యానికి మీరుకూడ యోధులని ప్రపంచానికి తెలపండి. ఖద్దరు ధరించి, మీ సోదరుడైన రైతుకు మిత్రహస్తము నందీయండి. ఖాదీ ధరించండి. తద్వారా, మీరుగూడా స్వరాజ్య యాత్రలోతోడి ప్రయాణీకులన్న ప్రమాణమును, గుర్తును మనకెప్తాను, మనజాతికి జన్మదినపబహూకృతిగా అర్పించండి."

లక్నో, సెప్టెంబరు 16:—

సెప్టెంబరు 28 న ప్రారంభమగు గాంధీజయంతి సప్తాహోత్సవమునకు ఈ రాష్ట్రము నందంతటా సన్నాహాలు జరుగుచున్నవి.

సమష్టిశాసనోల్లంఘనము చివరకు తప్పదు

తీర్మానము యొక్క అర్థమును మీకు వివరించెదను. ప్రజలందరు పాల్గొను సమష్టి సత్యాగ్రహమును ప్రారంభింపనని మహాత్ముడు చెప్పెను. పరిస్థితులు అనుకూలముగానున్నచో మహాత్ముడు సమష్టి శాసనోల్లంఘనము ప్రారంభించెడివాడే నని పటేలుగారుచెప్పిరి. చివరకు సమష్టి శాసనోల్లంఘనము ప్రారంభించెడివాడేనని పటేల్‌గారు చెప్పిరి. చివరకు సమష్టిశాసనోల్లంఘనము ఎట్లును తప్పదు. మన కిష్టమున్నను ఇష్టము లేకపోయినను అది జరిగియేతీరును. కాంగ్రెసు సంస్థ అక్రమ సంస్థ అని ప్రభుత్వంవారునిషేధించుచో అంతకంటె ఇతర మేమి జరుగును.

మహాత్ముని ప్రత్యుత్తరము

అనంతరము మహాత్మాగాంధి గారిట్లుపన్యసించిరి:— ఇంకను నేను మీకు నేనాధిపతి కాలేను. మీ రీ తీర్మానము నెగ్గించినచో నా కాహోదా సంప్రాప్తమగును. నేను కాంగ్రెసు చందాదారుడనైనను కానని మీకు తెలియును. అధ్యక్షులను అజద్‌గారును, కార్యసంఘమువారును నాకు అనుమతి ఇచ్చుటవల్లనే ఇక్కడ నుండుటకు నా కధికారమున్నది. మీకుపన్యసించుటకు నిన్న అధ్యక్షు లనుమతించిరి. నేను చెప్పవలసినదంతయు నిన్ననే చెప్పినట్లు అధ్యక్షులు మీతో చెప్పిరి. తీర్మానము నెగ్గినచో నాయకత్వభారము నాపైపడును. ఎవరికి నాయకత్వము వహించుచున్నారో, వారి అభిప్రాయము లెట్టివో తెలిసికొనుటకు నా కవకాశముండుట అవసరము గనుక నేడు మానదినమైనప్పటికిని మీ అభిప్రాయములను స్వయముగా తెలిసికొనుట కీసభకు వచ్చితిని.

ఈ తీర్మానము స్వరాజ్యమునకు ముఖ్యమగు సోపానము, స్వరాజ్యమను మాటకు నిర్వచనము చెప్పుటకష్టము. నాకొపని చేత కాలేదు. ఎవరైనను సమగ్రమగు నిర్వచనము తెలుపగలుగుచో తెలిసికొనుటకుసిద్ధముగా నున్నాను. పదమును నిర్వచింప జాలక పోయినను, స్వరాజ్య స్వరూపమును మీకు వివరించగలను. ఇతర ఎన్ని పదములకో నిర్వచనగా అర్థము చెప్ప గలిగితినిగాని ఈపదమునకు మాత్రము చేత కాలేదు. ఐతే స్వరాజ్యమునకు పునాదులు ఏమో అవి ఈ తీర్మానములో వివరింపబడినవి. మీరు దానినే స్థిరక్రియముగా నెంచుచో మీకోరికలు ఫలించగలవు.

స్వరాజ్యమునకు వాక్స్వాతంత్ర్యము పౌరహక్కులు పునాదులు

వాక్స్వాతంత్ర్యము, పౌరహక్కులు స్వరాజ్యమునకు పునాదులు, వీటికొరకు మీరు పాటుపడవలెను. ఇవి రెండు లేనిచో స్వరాజ్యము అసంభవము. ఈ సంగతి గ్రహించినచో, తీర్మానమును గురించి ఇంత చర్చ బయలుదేరియుండెడి కాదు. వీలైతే సమాధాన మార్గముగానైనను, లేకపోతే పోరాటమువల్లనైనను ఈ వాక్స్వాతంత్ర్యమును సాధించితీరవలెను. ఇప్పుడు యుద్ధము జరుగుచున్నది ఈ తీర్మానముయొక్క లోతు పాతులను పరిశీలింపుడు. మన ఇష్టము వచ్చిన విధముగా ప్రచారముచేయుటకు హక్కుండవలెను స్వరాజ్యమను పదములో వ్యక్తిస్వాతంత్ర్యము, మత స్వాతంత్ర్యము సర్వము ఇమిడియున్నవి. హింసను బోధించనంతవరకు ఏవ్యక్తికి ఏది హితమని నమ్మునో దానిని ప్రచారము చేయుట కతనికి స్వాతంత్ర్యమవసరము. మన కోరిక ఇదే.

స్వాతంత్ర్యము కోరని కారణము

స్వాతంత్ర్యమునుకోరుటకిది సమయము కాదు. స్వాతంత్ర్య ప్రదానము బ్రిటిషు ప్రభుత్వంవారి శక్తిలో లేదు. మనకు స్వాతంత్ర్య మిచ్చినట్లు వారు చెప్పినంత మాత్రమున మనదేశము స్వతంత్ర దేశము కాదు. బ్రిటిషువారు పెడలిపోయిన తర్వాత తనను తాను రక్షించుకొను సమర్థత ఉన్నప్పుడే స్వతంత్ర దేశమగును. విదేశీయుల దాడుల నెదుర్కొనుటకు మనలో బలముండవలెను. వారి స్వాతంత్ర్యమే సందేహావస్థలో నున్నప్పుడు బ్రిటిషువారు మన కెట్లు స్వాతంత్ర్య మియ్యగలరు?

మనమిప్పుడు కోరుచున్నదే వాక్స్వాతంత్ర్యము. బ్రిటిషువారు యుద్ధములో చిక్కుకొనియున్నంత మాత్రమున మన వాక్స్వాతంత్ర్యమును నిరోధించుటకు వారికి హక్కుగలగదు. దేనికొరకు మనమిపుడు పాటుపడవలెనో అది స్థూలముగా ప్రత్యక్షముగ మీ మనస్సులకు స్పష్టమగునట్లుగా తెలియజెప్పితిని. అనిర్వాచ్యమగు దేనికొరకో గాక, స్పష్టముగా నొకదానికొరకు పోరుట నా పద్ధతి.

స్వాతంత్ర్యము కొరకు పోరుచున్నామనుటలో అర్థము లేదు. మా ఇష్టము వచ్చినది బయటచెప్పుటకు హక్కువలెనని ప్రత్యక్షముగ ఒక హక్కుకొరకు పోరుసలుపుచున్నట్లు స్పష్టము చేయవలెను. ఈ హక్కు స్వల్పమైన హక్కుగా నేను మొదట పరిగణించితిని. కాని దాని అపార ప్రాముఖ్యము నాకిపుడు గోచరించినది. దీనిని మనము సంపాదించుచో స్వరాజ్యమునకు కీలక మగుదానిని సంపాదించినట్లే. నన్ను మెప్పించుటకు మీరీ తీర్మాన మామోదింపవద్దు. మీకు పూర్తిగా ఇష్టమున్నచో నే ఆమోదింపవలెను. అప్పుడే నాకు నిజమగ

చెన్నపురి ధరలు

మదరాసు, సెప్టెంబరు 17:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-29/32
బి. సి. రేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16 టు
బ్యాంకులు కొనుగోలు	17-31/32
డిటో డిటో	18-3/32
అమెరికా డాలర్లు బ్యాంకులు-అమ్మకము దర్శనం	రు 333½ లు 100 డాలరులకు
అమెరికా డాలర్లు బ్యాంకులు-కొనుగోలు దర్శనం	రు 329 లు 100 డాలరులకు
స్టెర్లింగు డాలర్లు బ్యాంకులు-అమ్మకము దర్శనం	రు 158 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి.	రు 85 లు 100 డాలరులకు
షాంఘై బ్యాంకులు- అమ్మకం దర్శనము లేక టి. టి.	రు 22 లు 100 డాలరులకు
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి.	రు 81¼ లు ఎన్నులకు (నానుకము) 100
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి.	55½ గిల్డర్లు 100 రూపాయలకు
లండన్ న్యూయార్కు	4.03½ నుండి 4.02½ 4.03½ డాలర్లు స్టర్లింగుకు
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు	2%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	8%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

	రు. అ. పై.
2½% ఋణము 1948-52	95-12-0
3% ,, 1963-65	90-4-0
3% ,, 1941	101-6-0
3% ,, 1946	100-8-0
3% ,, 1951-54	96-12-0
3½% జి. పి.	90-0-0
3½% ఋణము 1947-50	101-13-0
4% ,, 1948	104-8-0
4% ,, 1960-70	105-6-0
4½% ,, 1955-60	110-0-0
5% ,, 1940-43	100-8-0
5% ,, 1945-55	112-0-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952	97-0-0
3% ,, 1958	97-0-0
3% ,, 1959	92-12-0

మైసూరు ప్రభుత్వము

	రు. అ. పై.
3% ఋణము 1956-61	101-4-0
3½% ,, 1951-58	108-12-0
4% ,, 1958-68	109-12-0
5% ,, 1955	121-0-0
6¾% ,, 1940	100-8-0
6½% ,, 1941-51	104-12-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము 1956-61	101-4-0
5% ,, 1943-54 104-4-0	104-8-0
3% ,, 1956	102-0-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ చిల్లునూలు ధరలు (17-9-1940)

	రు. అ. పై.
60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	5-1-0
40 (10 పౌనులకట్ట) కోయం బత్తూరు మిల్సు	5-10-0 5-11-0
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	2-9-6

ఇత్తడి రాగి రేకుల ధరలు

ఫ్లాట్ షీట్స్ "డిటోమాబ్" ఎ. సి. సి	265-0-0
	265-0-0
రాగిరేకులు (పాతవి)	325-0-0

సిమెంటు ధరలు

గిబ్సన్ ("చెయ్యి" బ్రాండు) పీపా 1-కి	17-0-0
,, 94 పౌను బస్తా 1-కి	8-8-0
"నీలగిరి" ఎ. సి. సి. బ్రాండ్ సిమెంటు మూట 112 పౌనులు	1-11-0

పదును చేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (8-8½) ఆక్ కంట్రీ	రు 0-9-9 టు 0-10-0
పదును చేసిన ఆవుతోలు ఆక్ కంట్రీ (7-7½) ,,	రు 0-10-0 టు 0-10-6
,, (5-5½)	రు 0-11-3 టు 0-11-9
,, (8-8½)	రు 0-10-0 టు 0-10-9
పదును చేసిన (5-5½)	రు 0-11-9 టు 0-12-3
ఎద్దుతోలు (10 పౌ 12)	రు 0-8-0 టు 0-8-6
(రకం) టు	0-9-3 టు 0-9-9
గేదెదూడతోలు	రు 0-13-6 టు 0-15-0
ఆవుదూడతోలు	రు 0-9-6 టు 0-9-9

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 16:—

మార్కెటుధరలు కొంతవరకు నేడు నిలుకడతోనుండెను. బొగ్గులు నిలుకడతోనుండెను. తేయాకులు, మరి ధరలుకూడా వ్యాపారము జరుగక స్థిరముగానుండెను. నారమరలు తక్కువపెలలకు గిరాకియుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడతో మార్పులేకుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోషియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 16:—

గిరాకి లేనందున మార్కెటు మందముగా నుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 16:—

వెండి 100 తులములకు తయారు	63-0-0
మొదటి వాయిదా (డ్యూటీతో)	63-0-0
రెండవ వాయిదా ,,	63-1-6
టంకశాల బంగారు తయారు తు 1-కి	42-0-6
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-0-6
రెండవ వాయిదా ,,	42-0-9
సవరను 1-కి	

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 16

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలుకడగా ఉండెను. ముగింపుధర క్రింది విధముగా ఉన్నవి:— రూ. అ. పై

క్రోప్ న్యూ ఏప్రిల్-మే (1941)	197-4-0
ఉప్రా డిసం-జనవరి (1940)	175-8-0
బెంగాల్ డిసం జనవరి ,,	141-8-0
క్రోప్ (ఏప్రిల్-మే) అత్యధికధర	198-0-0
,, అత్యల్ప ధర	196-12-0

మూడిధర మందముగా ప్రారంభమై తరువాత మిల్లులు కొనుటవల్ల కొంతపెరిగెను. మరల మందగించెను. వేరము కొద్దిగా నుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, సెప్టెంబరు 16:—

నేటి మధ్యా. 2-15 గం. రబ్బరు వెలయిన విధముగా నుండెను.

షీట్ 54¼ శాతం 52 సెంట్లు

శనివారమునాటి ముగింపుధర అదే.

సిలోనులోపు పంటలు

కొత్తేర (బాగున 1-కి) రూ. 27/00

కొత్తేరమూసి (ఆఫ్ ఎ. బి. టన్ను 1-కి) రూ 190/00 (వేరముజరిగెను) (అ. పై.)

బొంబాయిపంటలు

బొంబాయి సెప్టెంబరు 16 —

గోధుమలు	మే	రూ. 3-14-3
అవిసెగింజలు	మే	5-14-9
వేరుసెనగలు	ఫిబ్ర	29-3-6

(అ. పై.)

వేరుసెనగలు

చెన్నపురి, సెప్టెంబరు 17:—

కోరమాండల్ పెషిన్ వస్త్ర ఆఫీసులిచ్చిన కొత్తది పెషిన్	27-2-0
గ్రామకొనుగోలు	
వేరుసెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండిచ్చేరి అంకు కడలూరు కడప, పొద్దుటూరు రెడి	58-0-0
చెక్కురకం	56-8-0 57-0-0
పెంకాయితుమూసె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	67-0-0
ఆముదము (మిల్ డిలివరి) ఎప్పుడైనా ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	90-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 17:—

ఉయ్యూరు చక్కెర 6½ మణుసుల్లో బస్తా 1-కి 20-4-9

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)

ప్యారిస్ "యస్" షుగర్ బస్తా

జావా రెడి

స్వదేశీ కృష్ణపట్నం పంచదార

మాండేయా ఇండియన్ షుగర్ 27-4-9

సైంధ్రా బ్రిటిష్ చక్కెర

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 17:—

సరను 1-కి (టోకుధర)	28-7-6
సరను 1-కి (చిల్లరధర)	28-8-0
మిటాయిదార్ గోల్డుసులు 1-కి (రెడి)	41-11-0
,, ,, (వా)	41-12-0
గోల్డుమూసా తులము 1-కి	41-3-0
సీమపెంకి తులము 100-కి (రెడి)	63-12-0
పెంకి ,, (వాయిదా)	62-11-0
పెంకిపంచదార 1-కి	0-10-3

నుంగంబాక్కం డివిజను ఉపఎన్నిక వివాదము

తమిళరాష్ట్ర సంఘాధ్యక్షుని ప్రకటన

ఆంధ్రమండలి కాంగ్రెసు సంఘ కార్యదర్శి ఖండన

మద్రాసు సెప్టెంబరు 16:—

తమిళనాడు కాంగ్రెసుసంఘాధ్యక్షులు కె. కామరాజనాడార్ గారిట్లు వ్రాయుచున్నారు:— నుంగంబాక్కండివిజనుకు చెన్నపురి ఆంధ్ర జిల్లా కాంగ్రెసుసంఘమువారి నామినేషనులు దాఖలు చేయవలసినదిగ పత్రికలకు ప్రకటన పంపినట్లు చూచితిని. నేనీ సందర్భమున ప్రకాశంపంతులుగారితో వుత్తరప్రత్యుత్తరములజరుపుచున్నాను. పెగా ప్రభుత్వము ఈ డివిజను కెన్నిక ఎప్పుడు జరుగవలెనో ప్రకటించి యుండలేదు. ఇదిఒక్క డివిజను ఉపఎన్నికకు మాత్రమే సంబంధించి యుండుటచే ప్రకాశంపంతులు గారును నేనును నిర్ణయముచేసిన పరిపోవును. ఆంధ్ర తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘములు ఇంతకాలముగ పాటించుచువచ్చిన మర్యాదను మద్రాసు ఆంధ్ర జిల్లాకాంగ్రెసుసంఘము, నామినేషనుల దాఖలుచేయవలసినదిగ కోరేయెడల వమ్ముచేసినట్లే యగును.

మదరాసు, సెప్టెంబరు 16:—

చెన్నపురి ఆంధ్ర జిల్లా కాంగ్రెసుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. దళవాయిగారిట్లు వ్రాయుచున్నారు.

నుంగంబాక్కం డివిజనుకు జరుగబోవు ఉపఎన్నిక సందర్భమున నామినేషన్లను పిలుచుటకు మాకు గల హక్కును తమిళసంఘమువారు ప్రశ్నించుచూ పత్రికలకు ఎగబ్రాకుట నాకు ఆశ్చర్యమును కలిగించినది. మా సంఘమును సంప్రదించక తమిళసంఘము పత్రికలకు పరుగెత్తి దుందుడుకుతనము కనుపరచినందులకు నేను విచారించుచున్నాను. ఇటువంటి గృహసమస్యను పత్రికలలో చర్చించుటకు మా సంఘము ఒప్పుకొనదు. ఈసందర్భమున తగు చర్య గైకొనవలసిందిగ మాసంఘమువారిని కోరుచున్నాను. మా సంఘమువారు అనాదిగ వచ్చుచున్న సంప్రదాయము భిన్నము జేసిరను దురభిప్రాయము ప్రజలలో గలిగించినందున దానిని తొలగించవలసిన విధి నాపైనున్నది. సంప్రదాయమును మట్టుపెట్టినామని మా సంఘమును దూషించుచూ ఆ సంప్రదాయమెద్దియో ప్రజలకు దెలుపుటలేదు. తమిళ సంఘమువారు గావించిన భద్రవాగ్దానము గూర్చి యిచ్చట తడవుచూ మా చర్యను నేను సమర్థించదలచుకొనలేదు. ఈ సందర్భమున గత మేయరు ఎన్నికలలో తమిళ సంఘమువారు తెచ్చిన తమిళ పేచీ అందరకు విదితమే. స్థానిక సంస్థలకు సంబంధించిన కాంగ్రెసు కాన్‌స్టిట్యూషను 14 (ఏ) నిబంధన ననుసరించి జిల్లా కాంగ్రెసు సంఘము నామినేషన్లను పిలుచుటకు హక్కు కలిగి యున్నది. ఇట్లుండినను యీ సంఘమువారిదే ఆఖరు నిర్ణయమనుచున్నామని తలంపజనదు. ఉభయరాష్ట్ర సంఘాధ్యక్షులు ఉభయమండల సంఘాధ్యక్షులు గల ఆడ్‌హాక్ కమిటీ యీ నామినేషనులు పంపబడును. ఈమండల కాంగ్రెసు సంఘాధ్యక్షుల ఆడ్‌హాక్ కమిటీనుండి ఎన్నికని తొలగింపవలెనని తమిళ సంఘమువారు గావించుచున్న యత్నములు అసలు సంప్రదాయములను నిబంధనలను భగ్నమొనర్చుచున్నవి. ఈ విషయమున ఉభయరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు కూర్చొని నిర్ణయించవలెను. ఉపఎన్నిక కానిందు. నిబంధనల సాంప్రదాయములు ఒక్కమాదిరికనే నుండుగాని వాటిని తేలికగా త్రుణీకరించుటతగదు. మా సంఘము పొద్దుమీరి ప్రవర్తించలేదని ఋజువుచేసియుంటినని ఆశించుచున్నాను. ఇట్టిసందర్భమున పత్రికలకెక్కుట తగనిపనియని మరల హెచ్చరించుచున్నాను. ఎంతజేసిన మనము యిరువురము ఒకేమాతృసంస్థకు చెందినవారగుటచే పరస్పరము కలసిమెలసి వర్తించుట ఉభయశ్రేయస్కరము కాగలదు.

లండను మార్కెట్టు

(యూ. స్వి. కేబిల్)

లండను, సెప్టెంబరు 16:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారము మందముగానుండియు ధరల ధోరణి నిలుకడగానే యుండెను. అన్నివాటాలవెల సామాన్యముగా నుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారము స్థిరముగా నుండెను.

విదేశధరలు

(యూనైటెడు ప్రెస్టికపర్వీస్)

లండను వెండి బంగారు

లండను, సెప్టెంబరు 16:—

	కడపటి ధర	తొలిధర
వెండి బోజరు	23-7/16	23 3 8
నాణెము	23-1/4	23 5 16
కొన్నుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

వివరాలులేనిదూది మార్కెటు

లివర్పూలు, సెప్టెంబరు 16:—

తొలిధర్పూలు ప్రారంభధర

అక్టోబరు 7.73 జనవరి 7.43

(మార్కెటు మందముగా నుండెను.) (యూటరు)

గవర్నరు యుద్ధనిధి

రూ 33 లక్షలు దాటుట

మదరాసు, సెప్టెంబరు 14:—

వైస్రాయి నిధికి యీరోజువరకు అందినవి నికరమొత్తం రూ 3329313-2-7, జిల్లావారిగా నేడు అందిన మొత్తములివి.

మదరాసు రు 80-3-0, బళ్లారి రు 16-9-0, కొయంబత్తూరు రూ 784, కడప రు 491-14-0 తూర్పుగోదావరి రు 210, గుంటూరు రు 6-5-0, నెల్లూరు రూ 46, మలబారు రూ 12404-1-11, నీలగిరీలు రూ 50 ఉత్తర ఆర్కాడు రు 64-1-0, రామనాడు రూ. 1140-7-4, దక్షిణ ఆర్కాడు రు 223 దక్షిణ కనరా రూ 10 తంజావూరు రూ 1083-4-0 తిరునల్వేలి రూ 65871-0-3 విశాఖపట్నం రూ 48-12-0 పశ్చిమ గోదావరి రూ 1459-5-0 (మొత్తం) రూ 85884-7-6.

జిల్లావారిగా నేటివరకు నికర మొత్తములిరు

మదరాసు రూ 646260-13-9 అనంతపూరు రూ 47564-4-0 బళ్లారి రూ 70590-13-5 చిత్తూరు రూ 29393-13-9 కొయంబత్తూరు రూ 109073-5-6 కడప రూ 44215-10-10 తూర్పు గోదావరి రూ 144149-6-9 గుంటూరు రూ 121097-13-0 కృష్ణా రూ 117640-13-10 కర్నూలు రూ 195355-1-5 మధురై రూ 333762-6-1 మలబారు రూ 140921-13-0 నెల్లూరు రూ 583-8-11 నీలగిరీలు రూ 65110-11-10 ఉత్తర ఆర్కాడు రూ 2021-12-0 రామ్నాడు రూ 170354-3-7 సేలం రూ 179511-2-8 దక్షిణ ఆర్కాడు రూ 69015-9-10 దక్షిణ కనరా రూ 21008-9-5 తంజావూరు రూ 175253-13-0 తిరునల్వేలి రూ 76454-8-0 తిరుచినాపల్లి రూ 116569-0-8 విశాఖపట్నం రూ 178819-9-8 పశ్చిమ గోదావరి రూ 97363-11-8 చెంగల్పట్టు రూ 1921-11-0 తిరువనంతపురం రూ 63 మొత్తం రూ 3329313-2-7.

చేనేత రాయబారులు

వాణిజ్యసభ్యునితో మాట్లాడుట

మదరాసు, సెప్టెంబరు 16:—

మద్రాసు సెంటు జార్జికోట యందు శుక్రవారమున చేనేతపారిశ్రామికసంఘ రాయబారులు చేనేత పారిశ్రామికసంఘాధ్యక్షులు శ్రీ మహావాది సోమప్పగారు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండెం వెంకటరాములుగారు వాణిజ్యపు మెంబరు, సర్ రామస్వామి ముదలియారుగారిని ఈ దినము (16-9-40) పుదు మండపము నందు 4-30 నిముషములకు కలుసుకొని తమ నివేదికను సమర్పింపబడినది. 25 నిముషములు కర్తవ్యమునుగూర్చి చర్చింపబడినది. రాష్ట్రప్రభుత్వములవద్దనుండి జవాబులు రాగానే సమావేశమును జరుపబడునని తెలిపియున్నారు.

(ఎ. పి.)

శ్రీ నవరాత్ర మహోత్సవము

కర్నూలు—తెంకాశి

తిరునల్వేలిజిల్లా తెంకాశికి సమీపమునందు కుర్తాల (తిరుకూటాల) క్షేత్రమునందు మరాఠీయులు, శ్రీ సిద్ధేశ్వరి పీఠస్థాపనాచార్య, శ్రీమన్ మహామహోపాధ్యాయ పరివ్రాజకాచార్య శ్రీ శివానందస్వరస్వతీ స్వాములు అతి సుప్రసిద్ధులగు శ్రీ శ్రీమాధవానందస్వరస్వతీ స్వాములవారిచే నిర్మింపబడియుండు శ్రీ దత్తాత్రేయ మందిరములోని శ్రీరాజరాజేశ్వరీ సన్నిధియందును, శ్రీ మణుముఖ స్వామి సన్నిధియందును, శరన్నవరాత్ర మహోత్సవము ఈ విక్రమనామసంవత్సర ఆశ్వయుజ శుద్ధ 1 బుధవారము (2-10-40) మొదలు శుద్ధ 10 గురువారము (10-10-40) వరకు శాస్త్రోక్తవిధానముగా జరిపింపబడును. ఈ మహోత్సవమునందు కుమారీ పూజ, మహాగుద్రము, కుంకుమాభిషేకము, శ్రీ చక్రమేరు నవావరణపూజ, సువాసినీపూజ, శ్రీ మహాచండీయాగ మహాహోమము మున్నగు నవవిశేష వైభవములు దర్శనార్హములు గానున్నవి. కోవున జాజాకేశ వినాసులకు భక్తకోటులందరు విచ్చేసి ఈమహోత్సవమును చక్కగ జరిపించి శ్రీరాజరాజేశ్వరీ ప్రసాదమును శ్రీ మహానంద సరస్వతీస్వాముల వారి అనుగ్రహభాగ్యమును పొందుదురుగాత అని భక్తజనులు కోరుచున్నారు.

'ఆస్ప్రో'

12 మందుల పనిని చేయును

'ఆస్ప్రో' చేయు పని ఇది

వసివిద్ద సయితము 'ఆస్ప్రోను' నిర్భయముగా వాడవచ్చును

మలేరియా జ్వరమును నివారించును

అయిదు నిమిషాలలో తలనొప్పులను పోగొట్టును.
ఒక్కరాత్రిలో కీళ్లనొప్పులను పోద్రోలును.
పది నిమిషములలో జ్వరాన్ని తగ్గిస్తుంది.
నరముల బాధను తక్షణమే నివారించును.

మీకు కమ్మని నిద్ర పట్టునట్లు చేయును.
స్త్రీల బుతుశూలలను పోగొట్టును.
జలుబులకు, ఇన్‌ఫ్లు యెంజాకు 'ఆస్ప్రో' ఎంతో మంచిది; అన్నివిధముల జ్వరబాధలకును ఉపయోగమయినది.

'ఆస్ప్రో' గుండెకుగాని కడుపుకుగాని చెడుపు చేయదు

'ఆస్ప్రో' అతి శీఘ్రముగా గుణము నిచ్చును

చెమ్మతగులకుండునట్లు ప్రసిద్ధమయిన సీల్‌ఫైట్ ప్యాకెట్లలో ఉండుటవలన "ఆస్ప్రో" సంవత్సరాల పర్యంతము తాజాగాను, శుభ్రముగాను ఉండును.

నేవు 'ఆస్ప్రో' సీల్‌ఫైట్ ప్యాకెట్టును నీదిలో ముంచవచ్చును బిళ్లలు మాత్రము తడిగాకనే ఉండును

వెల:- 3 బిళ్లలు 1 అణా
30 బిళ్లలు 10 అణా

డిస్ట్రిబ్యూటర్సు:
జె. యల్. మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్,
పోస్టుబాక్సు నంబర్ 1370, మద్రాసు
(ఫోన్: 3126): వారి బ్రాంచీలు

Tg. B.104

క్రొత్తరకము లిస్టరీన్ టూత్‌పేస్టును యావన్మంది ఉపయోగింపవలసియున్నది

నోటిలోని ద్రవముతో చేరినవెంటనే శుభ్రపరచు గుణము దానికి ఏర్పడుచున్నది - ఎప్పుడూ శుభ్రపరచనిచోట్లకు అది పోయి అచ్చట శుభ్రపరచును.

● లిస్టరీన్ టూత్‌పేస్టు తెల్లని మరుగు నోటిలో అద్భుత గుణమును కలుగజేయుచున్నది. నోటిలోని ద్రవముతో చేరినవెంటనే వేలకొలది తుంపరలు బయలుదేరి నోటిని శుభ్రపరచును. సామాన్య రకముల టూత్‌పేస్టులు, పొడరులు పోజాలని మారుమూలలకు అది పోయి శుభ్రపరచును. క్రిములు ఉత్పన్నమగు చిగుళ్లలోనికి పోయి చిగురునకు రక్షణ యొసగి, పండ్లలోని మాలిన్యమును బాగుగ శుభ్రపరచును. తొందరపడు వాడిన చాలును, ఖర్చు చాల తక్కువ.

అ. భా. కాం. సంఘపు నిర్ణయము

ఆంధ్రపత్రిక

1940 సం. సెప్టెంబరు 17 తే॰ మంగళవారము

స్పెయిను సామ్రాజ్యము—
స్పెయినుదేశీయాంగమంత్రి ప్రకటన

ఇంగ్లండుపై జర్మనుల నిరంతర విమాన దాడులు

నిన్న 6 విమానదాడి హెచ్చరికలు జరుగుట

బహు స్వల్పనష్టముతో శత్రువిమానములు తరిమివేయబడెను

గోరింగుగారి లండను ప్రయాణము?

లండన్, సెప్టెంబరు 16 —

రాత్రి దాడి మగిసినట్లు హెచ్చరిక గావింపబడిన 4½ గంటలకు నేడు ఉదయము 9 80 కు లండనులోనికి మొదటిదాడి హెచ్చరిక గావింపబడెను ఈ హెచ్చరిక గావింపబడుటకు పూర్వము చాలదళముల జర్మనువిమానములు ఆగ్నేయకోస్తా దాటినమీదట దేశములోనికి చొచ్చుకొనిపోవ ప్రయత్నించెను కాని శత్రు విమానములు 10 నిమిషములలో దేశమును వదలి వెళ్లెను జర్మనువిమానములు కడుంగడు శీఘ్ర గమనమున తరిమివేయబడుటచే లండనులో విమానదాడి హెచ్చరిక గావింపబడనే లేదు నిన్న జర్మనులు విశేషముగా నష్టపడినమీదట నేడు వారు క్రొత్తపద్ధతుల నవలంబించిరి 9 డార్నియరులు ఒకటి నంటిపెట్టుకొని యొకటి వచ్చెను. తిక్కిన బాంబుగా దళమంతయు మూడు మూడుగా చేరియుండిరి అవి తీరమునుదాటి రాగానే విమానవిధ్వంసక శతఘ్నికలు సురితప్పకుండ కాల్చెను ఫిరంగిగుండ్లను తప్పించుకొనుటకు జర్మనులు బాంబర్లు వంకరటింకరగా తిరుగుట కానవచ్చెను జర్మను విమానములు కొంతదూరము లోనికిరాగానే ఆర్. ఏ ఎఫ్. పైటర్లు వానిని చిందరవందర చేసి, పారదోలిరి. జర్మను విమాన మొకటి ఛానెలమీదుగా వెళ్లుమందుటను ప్రేక్షకులుగా చిరకాలమునకై వచ్చిన మెసర్‌స్మిట్లపై అగ్నివర్షము కురియబడినదని చిందరవందరయై పారిపోయెను

9-38 గంటలకు విమానములు వెళ్లిపోయినట్లు హెచ్చరిక గావింపబడెను

రెండవ దాడి

విమానములు వచ్చుచున్నవను రెండవ హెచ్చరిక ఉ 9-56 గంటలకు గావింపబడెను

విమానములు వెళ్లిపోయినవను హెచ్చరిక 10-38 గంటలకు గావింపబడెను నష్టము జరిగినట్లు తెలియలేదు

మూడవ హెచ్చరిక

శత్రువిమానములు వచ్చుచున్నవను హెచ్చరిక తిరిగి 11-12 గంటలకు గావింపబడెను

మధ్యాహ్నము 1-12 గంటలకు విమానములు వచ్చుచున్నవను నాల్గవ హెచ్చరిక గావింపబడెను ఈదాడిలో లండను ప్రాంతమున బాంబులు వేయబడెను ఉదయము ఒకటివెంటనొకటి స్వల్పకాలములో మూడు విమానదాడిహెచ్చరికలు జరిగెను ఇంగ్లండుయొక్క ఆగ్నేయము, ఈశాన్యము, వాయవ్య దిక్కునగూడ శత్రువిమానములు వచ్చినట్లు తెలిసెను నాల్గవదాడివను యమున చాల తీవ్రమైన విమానవిధ్వంసక శతఘ్నికలయొక్కయు, మరఫిరంగులయొక్కయు మోత వినబడెను ఒక స్త్రీ చనిపోయెను ఆపెమగ్గురు పిల్లలు గాయపడిరి ఒక పోలీసువాడు పాడులో కూరుకొనిపోయెను ఆగ్నేయకోస్తాలో చాల శత్రువిమానదళములు కాపలా పెట్రోళ్లచే వెనుకకు తరిమివేయబడెను ఉదయము దాడులసమయమున నష్టముజరిగినటు తెలియలేదు నాల్గవవిమానదాడి ప్రారంభమై యిప్పటికి 3 గంటలైనది. విమానములు వెళ్లిపోయినట్లు సా॥ 5 గంటలకు హెచ్చరిక గావింపబడెను నాల్గవదాడి హెచ్చరిక జరిగిన మూడుగంటల తరువాత లండనుప్రాంతములో తీవ్ర విమాన విధ్వంసక ఫిరంగుల మ్రోత వినవచ్చెను

లండనుప్రాంతమున 5-వ విమానదాడిహెచ్చరిక రాత్రి 8-10 గంటలకు గావింపబడెను హెచ్చరిక గావింపబడగానే లండను మధ్యభాగమున విమానవిధ్వంసక ఫిరంగులు ప్రేల్చబడెను విమానములమోత వినబడలేదు కొద్ది కాలములోనే విమానములు రాజధానిపట్టణమునకు వచ్చుచున్నట్లు శబ్దము వినబడెను విమానములు లండనుమధ్యభాగము మీదికి రాగానే విమానవిధ్వంసకయేర్పాటులు తీవ్రముగా అమలుచేయబడెను

లండనులో 6 వ విమాన హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 17 —

6½ గంటల తరువాత రాత్రి 2-41 గంటలకు శత్రు విమానములు వెళ్లిపోయినట్లు హెచ్చరికలు గావింపబడెను, తిరిగి విమానములు వచ్చుచున్నట్లు హెచ్చరికలు 8-52 గంటలకు గావింపబడెను.

శత్రువిమానములు మిడ్లెండ్సుమీదుగా వెళ్లెను. అచ్చట బలూన్ బ్యాలేకిబిలిగను చెడగొట్టి ఒక శత్రు విమానము క్రింపగూలెను. విమానములను నడుపువారిలో నొకడు ఖైదు చేయబడెను. ఒక మిడ్లెండ్సు పట్టణమందు విరివిగా బాంబులు వేయబడెను. కాని చాలమందికి గాయములు తగులుటలేదు. ఆలస్యము ప్రేలుబాంబొకటివేయబడుటవలన కొన్ని కుటుంబములను వారి యిండ్ల నుండి యితర ప్రదేశములకు పంపవలసి వచ్చెను. మరియొక మిడ్లెండ్సు పట్టణములో హోంగార్డులు చిచ్చు బాంబులను నదిలో పారవేయుట వలన మంటలు తప్పిపోయెను (రూటర్)

నష్టము బహుస్వల్పము

కోస్తాలోనే జర్మనువిమానములలో చాల భాగము చెనుకకు తరిమివేయబడినట్లు కనబడెను బాంబులు వేయబడినట్లు యింతవరకు తెలియలేదు గత రాత్రి దాడులలో సేంట్ గ్యాలరీ నష్టపడినటు తెలియుచున్నది సెంట్ పాల్సులో నొక బాంబుపడుటవలన ఆపివేయబడిన ప్రార్థనలు నేడు ప్రారంభింపబడెన

మొత్తము 2143 విమానములు నష్టమయ్యెను

లండన్, సెప్టెంబరు 16 —

యుద్ధము ప్రారంభమైనది మొదలు 2143 జర్మనువిమానములు బ్రిటనుపై నాశనముచేయబడెను వీనిలో జూన్ 18 తారీఖునుండి 2069 పడగొట్టబడెను నిన్నటితో నంతమధ 5 వారములలో 1789 జర్మనువిమానములు పడగొట్టబడెను ఈకాలములో 460 బ్రిటిషువిమానములు నష్టమయ్యెను కాని 233 పైలాట్లు రక్షింపబడిరి

185 కంటె యెక్కువే పడగొట్టబడెను

లండన్, సెప్టెంబరు 16 —

నిన్న 185 విమానములు పడగొట్టబడెనని ప్రకటింపబడెను. కాని ఈ అంచనా తక్కువే యని నూచనలవలన తెలియుచున్నది వీనిలో విమాన విధ్వంసక శతఘ్నికలు 7 పడగొట్టెను కాని పడిపోయిన విమానములను పైదిసి లెక్క గట్టినప్పుడు ఆ శతంకంటె యెక్కువే లెక్క తేలువనిమీమానములోని పేరంగులను కొల్చువారు చెప్పుచున్నారు (రూటర్)

ఆదివారము రాత్రి విమానదాడులు

లండన్, సెప్టెంబరు 16—

గతరాత్రి జర్మను బాంబర్లు చిన్నచిన్న జట్లుగా చేరి లండనులో చాలభాగముపై బాంబులు వేసెను అని విమాన మంత్రిత్వశాఖ ప్రకటనయొకటి తెలుపుచున్నది ఇండ్లను, వ్యాపార గృహములకు, ఇతర భవనములకు నష్టము కలిగెను జర్మనుల దృష్టి మరలి ఆసుపత్రులవైపు సారింపబడెను యూదు ఆసుపత్రులు నష్టపడెను దేశమంతట గ్రామసీమలలో బాంబులుపడెను కాని వానివలన నష్టములుకలగలేదు ఇంగ్లండు వాయవ్యభాగమునను, ఆగ్నేయ భాగమునను, దక్షిణవేల్సు, దక్షిణఇంగ్లండులో నొకపట్టణములో కొంత నష్టముకలిగెను రాత్రి ఒక శత్రు బాంబు పడగొట్టబడెను

నిన్న 185 శత్రువిమానములు పడగొట్టబడెను వీనిలో 7 విమాన విధ్వంసకఫిరంగులచేతను, తక్కినవి పైటర్లచేతను సైయుండెను పడగొట్టబడిన శత్రువిమానములలో 131 బాంబర్లు కనబడలేదని యిది రకు తెలుపబడినవానిలో 5 తమ స్థానములకు వచ్చిచేరెను కాపున నిన్న బ్రిటిష్‌వారికి 25 పైటర్లు మాత్రమే నష్టమయ్యెను వీనిలో 12 విమానచోదకులు సురక్షితముగా నున్నారు

నిరంతర ఫిరంగిమ్రోత

లండన్, సెప్టెంబరు 17 —

రాత్రి లండను మధ్యభాగములో బాంబులు పడినప్పుడు గొప్ప ప్రేలుడుమ్రోతలు నగరమునందంతట మారుమ్రోగెను. వీధులలోపడు ఫిరంగిగుండ్లనుండి తప్పించుకొనుటకు 'తలపులుదాటు' పద్ధతి నవలంబింపవలసి వచ్చెను విమానశతఘ్నికలు ఉత్కటముగా కాల్చబడినప్పుడు చాల అవసరమైన పనులున్నవారే వీధులలోనికిపోయిరి అర్ధరాత్రి సమయమున అరగంటసేపు ఫిరంగుల మ్రోత యెడతెరిపిలేకుండ నుండెను. ప్రజలు భూమిక్రింద రైల్వేస్టేషను ప్లాట్‌ఫారములలోనికి వెళ్లదలచుకొనిరి శత్రువిమానములు మరలి వెళ్ళుచు త్రోవలో కొద్దిబాంబులను పడవేసెను అప్పుడు చర్చిలైటు వానిపై పరుపబడెను కొందరికి గాయములు తగిలినట్లు తెలియవచ్చినది ఒకబాంబు ఇంగ్లండు వాయవ్యభాగమున బాంబులువేయగా యిండ్లు నష్టపడెను.

ఇండ్లనుండి విడలిపోవలసిన లండను వాసులు లండనువదలి వెళ్ళుబలేదు. లండనులోనే వారు వసతులు చూచుకొనుచున్నారు. నగరముయొక్క పెట్టెండులో వారికి వసతిచూప వీలగునని సూచన చేయబడినది అచ్చట కొన్నియిళ్లు ఖాళీగానున్నవి. అవి యిందుకే ప్రత్యేకింపబడినవి. కొన్ని కుటుంబములవారు బంధువులతోను, మిత్రులతోను కాలము గడుపుచున్నారు. లండనులో మొదట విరివిగా బాంబులు పడుటవలన కలిగిన కొన్నియిబ్బందులు తృప్తికరముగా పరిష్కరింపబడుచున్నవి. ఇండ్లులేనివారికి యిండ్లు సమకూర్చుపని హెచ్చుగాచేయబడుచున్నది.

ఈజిప్టులో భారత సైనికులు

ఈజిప్టు లిబియా సరిహద్దులవద్ద శత్రుసేనల దాడిని ప్రతిఘటించుచున్న భారత సైనికులు.

లండనుకు గోరింగు విమాన ప్రయాణము?

జర్మను న్యూస్ ఏజన్సీ వార్త

బర్లిన్, సెప్టెంబరు 16 —

రాత్రి ఫీల్డు మార్షల్ గోరింగు ఫ్రాంసునుండి ఒక జర్మను బాంబరును స్వయముగా నడుపుకొనుచు లండనుమీదికి బోయెను అని జర్మన్ న్యూస్ ఏజెన్సీవార్త తెలుపుచున్నది

బకింగ్‌హాం ప్యాలెస్‌పై దాడి ఎవరములు

లండన్, సెప్టెంబరు 16—

ఆదివారము నాడు బకింగ్‌హాం ప్యాలెసుపై మూడవ బాంబింగుదాడి జరిగినప్పుడు జరిగిన విశేషము లిప్పుడు తెలియవచ్చినవి ఘోరాతిఘోర సమయమున దాడి జరిగినప్పుడు రెండుబాంబులు పడెన ఒకటి ప్యాలెస్‌భవనపు పైభాగమునకు మరియొకటి ప్యాలెసులో పడెను రెండు బాంబులే అని ప్రేలలేదు నిప్పు నార్పు యంత్రములవారును, పోలీసులు, మిలిటరి అచ్చటికి వెళ్లి బాంబును తీసి ప్యాలెస్ సరస్సు అంచునుంచిరి ప్యాలెస్ పచ్చిక బయలుమీద పడిన బాంబును గూడ యిట్టులే చేరి

గతరాత్రు లన్నిటికంటె నేడు విమానధ్వంసకయేర్పాటు చాల యెక్కువగా చేయబడెను విమానదాడి ప్రారంభమైన మొదటిగంటలో నిరంతరముగా ఫిరంగికాల్పులు జరుగుచుండెను ఒకటివెంట ఒకటి విమానములు శీఘ్రగమనమున వచ్చుచుండెను ఫిరంగుల మ్రోతగూడ నిరంతరముగా నుండెను

నష్టము హెచ్చుగానే జరిగెను

లండన్, సెప్టెంబరు 16 —

రాత్రి లండనుపై విమాన దాడులలో జరిగిన నష్టము యిటీవల రాత్రి సమయముల జరిగిన నష్టముకంటె హెచ్చే కాని నగరముపై మొదట దాడులు జరిగినప్పుడు కలిగినంత నష్టము మాత్రము కలుగలేదు అని విమాన మంత్రివర్గము వారి ప్రకటన యొకటి తెలుపుచున్నది లండను మొదట గాయపడి వారు కొద్ది కాని వారిలో కొందరు మరణించిరి రాత్రి 2 శత్రు బాంబర్లు మన పైపర్లచే పడగొట్టబడెను పగటిపూట శత్రువులచర్యలు స్వల్పము గాను నిన్ని దాదాపు రెండు గంటల కొక శత్రు విమానదళమొకటి సముద్రతీరమునుదాటి వచ్చెను కాని పనపైటర్లు వానిని కలిసికొనగపూర్వమే విమాన విధ్వంసక ఫిరంగులు వానిని తరిమివేసెను తరువాత శత్రువిమానములు ఒంటరిగాగాని, చిన్నజట్లుగాగాని అనేకస్థలములలో తీరమునుదాటి వచ్చెను దేశములో అనేకభాగములలో కొలది బాంబులు వేయబడెను కాని స్వల్పనష్టముజరిగినట్లు తెలియుచున్నది గాయపడినవారుగూడ చాల కొద్దియే

డోవరుపై జర్మను బారుఫిరంగి బాంబులు

లండన్, సెప్టెంబరు 16 —

డోవరు నందలి పెద్ద వీధులలో ప్రజలు దుకాణములలో వస్తువులు కొనుక్కొనుచుండగా జర్మను ఫిరంగులు కాల్చబడెను. ప్రజలు రక్షణ స్థానముల వద్దకి పరుగెత్తుచుండగా యింకా తుపాకి గుండ్లు పట్టణమును దద్దరిల్లజేసెను. 10 నిమిషములలో నాల్గుబారులు కాల్చబడెను. 11 మంది గాయపడిరి. కాని యెవ్వరు మరణించినట్లు తెలియలేదు.

రుమేనియా

ఆక్సిసు రాజ్యాలకు అధీనమైన దేశం

సోవియటుకు జర్మని పత్రిక హెచ్చరిక

బర్లిను, సెప్టెంబరు 16 —

బర్లిను కు బోర్సెను టీటంగు పత్రిక రుమేనియా విషయమై ప్రకటించిన అభిప్రాయం జర్మని రష్యను తెలిపిన హెచ్చరికగ పరిగణింపవచ్చును ఈపత్రిక యీ విషయమై ఇట్లు వ్రాసినది —

రుమేనియా దేశము, ఐరోపా ఈశాన్యపు దిక్కునున్ని రాజ్యములు ఆర్థికాదివిషయములందు ఆక్సిసురాజ్యములకు అధీనమైనదేశములని జర్మని పరిగణించుచున్నది ఆర్థికావసరములకును, సప్లయి కను బ్రిటనుకు ప్రపంచములో తగినంత రాజ్యభాగము లున్నవి. ఈవిషయమున రష్యా హక్కులకూడ తనువిధమున ఆదరింపబడుటచే రష్యాకు ఎట్టికొరతలేదు ఐరోపా ఈశాన్యపు దిక్కునున్ని దేశములు ఇటలీ జర్మనీల ఆర్థికపుటవసరములకు ముఖ్యమైనవి

ఆస్ట్రేలియా రక్షణ

అమెరికా ఇంగ్లాండుల సంప్రదింపు

ఇండోచైనాలో జపానుప్రవర్తన

ఆస్ట్రేలియాకు హానికరం

వాషింగుటను, సెప్టెంబరు 16 —

అమెరికా విదేశాంగకార్యదర్శి కార్డెలుహల్లు గారు అమెరికాలోని బ్రిటిషురాయబారియగు లోథియను ప్రభువుతోను, ఆస్ట్రేలియారాయబారియగు కాసీగారితోను ఆస్ట్రేలియా సంరక్షణ విషయమై మాట్లాడిరి ఫ్రెంచి యిండోచైనాలో జపానుయొక్క నడవడికలనుబట్టి చూచగా జపానువల్ల ఆస్ట్రేలియాకుకూడా హానికలుగవచ్చునని తోచుచున్నది

కెనడాతో ఇటీవల ఆస్ట్రేలియా ఆత్మరక్షణ విషయమై ఒడంబడిక గావించుకొన్నట్లుగానే అమెరికా సం॥రాష్ట్రములతోకూడా ఆస్ట్రేలియా ఒక ఆత్మరక్షణ పత్రమును వ్రాసికొనవచ్చును అని తోచుచున్నది

అమెరికా - జపాను పరస్పర వివాదములు

కిరసనాయిలు రవాణా నిషేధం - జపాను అభిక్షేపణ

టోకియో, సెప్టెంబరు 16 —

అమెరికానుండి కిరసనాయిలు రవాణాచేయరాదని అమెరికాప్రభుత్వం నిషేధించియుండుటవల్ల, జపానును నష్టపరచుటకొరకే యీనిషేధం అమలుపరచబడినదని జపానుప్రభుత్వం భావించి అందుకు తమ అభిక్షేపణను అమెరికాప్రభుత్వానికెరింగించెను. అందుకు అమెరికా ప్రభుత్వం తిరిగి జవాబు వ్రాసెను కాని యీ జవాబులోని విషయములు వెల్లడి కాలేదు. అమెరికాపను, జపానుపను సంబంధించిన పరస్పర వివాదవిషయములగూర్చి 13-8-40 తేదిని సూనరు వెల్సు గారును, హోరిగూచీగారును మాట్లాడుకొనియుండిరని జపాను విదేశాంగకార్యాలయమువారు నేడు వెల్లడించిరి.

స్పెయిను సామ్రాజ్యపు భవిష్యత్తు

సకాలమున నాయకులు తగుచర్యతీసికొనెదరు

తటస్థముగ నున్నందున ఐరోపా భవిష్యత్తు విషయమై స్పెయినుకు సంబంధములేదని తలపకూడదు

స్పెయిను జర్మనీల మైత్రి పరమార్థము

స్పెయిను దేశీయాంగమంత్రి ప్రకటన

బర్లిను, సెప్టెంబరు 16 —

స్పెయిను దేశీయాంగమంత్రి సిసారు సనరు గారు హిట్లరు ఆహ్వానముపై బర్లినుకు వచ్చియున్నారు వీరితోపాటు స్పెయిను ప్రభుత్వ ప్రతినిధులు మరికొంతమంది వచ్చియున్నారు వీరు కొన్నిదినములు జర్మనిలో యుండెదరనియు, జర్మనీలోని ముఖ్యనగరములను వీరు చూచెదరనియు తెలియుచున్నది. నేటిదినము సినరుసనరుగారి గౌరవార్థమై వాల్‌రిబ్బనుట్రాపుగారు గొప్ప విందు చేసిరి. రేపటిదినము వీరు హిట్లరును సందర్శించి మాట్లాడెదరు

పత్రికా ప్రతినిధితో సంభాషణ

వాల్‌కిమరు బియోబాచారు పత్రికా ప్రతినిధి సందర్శింపసినారు సనరుగారి రిట్లు చెప్పిరి —

ప్రస్తుతము స్పెయిను తటస్థముగ నున్నందున ఐరోపా రాజకీయముల పరిణామము విషయమై స్పెయినుకు ప్రమేయము శ్రద్ధలేదని తలపకూడదు ఐరోపాలో ఏర్పడగల నూతనశకమున స్పెయిను ప్రజలకు ఒక స్థానము భాగ్యతయున్నవి ఇందులకుగాను సరియగు సమయము వచ్చినప్పుడు స్పెయిను నాయకులు తగుచర్య తీసికొనెదరు స్పెయిను ప్రభుత్వమువారు తాము నిర్ణయించుకొనిన విధానమునకు అనుగుణ్యముగ ప్రవర్తించుచున్నారనుటకు నేనీసమయమున జర్మనికు వచ్చుటయే నిదర్శనముగ నున్నది స్పెయినుజాతి స్వాతంత్ర్యమును నిరోధించుటకై గావింపబడిన ప్రయత్నములు భగ్నమైనవి నేటిదినము స్పెయిను ప్రజలు స్వాతంత్ర్యమనుభవించుచున్నారు

స్పెయిను సామ్రాజ్యము

తమకు న్యాయముగ చెందవలసిన హక్కులను అడుగుట కోరికలను తెలుపుట కాజాలదు. కావున ఐరోపాలో రాజ్యభాగముల విషయమై స్పెయిను ప్రభుత్వమువారు కోరికలను తెలుపవలసిన అవసరములేదు స్పెయిను సామ్రాజ్యము విషయమై స్పెయిను నాయకులు తమ అభిప్రాయములను ప్రకటించియే యున్నారు ఆలక్ష్యములను సాధించుటకు స్పెయినుకు ఇతర రాజ్యముల సహాయము అవసరము ఇసర, రాజ్యముల సహాయము కోరవలసివచ్చినప్పుడు స్పెయిను ప్రజలు తమవలెనే అన్యాయమునకు గురియైన ఇతర రాజ్యముల సహాయముకోరుటయం దెట్టి ఆశ్చర్యము లేదు

స్పెయినుకు జర్మనిసైనికులు

మాడ్రిడు, సెప్టెంబరు 16 —

ఫ్రాన్సులోనున్న జర్మనిసేనలలో దాదాపు నూరుమంది ఈవారమున మాడ్రిడుకు వెళ్లవరని ప్రకటింపబడినది వైరులెను సినీమా సర్వీసులతో పనా ఆ సైనికులు మాడ్రిడుకు వెళ్లెదరు అందరికి యుక్తమగు విహార మొసగవలయునని జర్మనీలో ప్రారంభింపబడిన ఉద్యమము ననుసరించి ఈ సైనికులకు ఉత్సాహకరమగు విహారము నొసగుటకై ఈప్రయాణము ఏర్పాటు చేయబడినది.

బగ్‌బర్ ప్రాంత్యమున యుద్ధము

బ్రిటనువిమానములవల్ల ఇటలీ సేనలకు నష్టము

మాల్టాపై ఇటలీ వైమానికదాడులు

కయిరో, సెప్టెంబరు 16 —

సోలంప్రాంత్యమున శత్రుసేనల సమీకరణము జరుగుచున్నదనియు, బగ్‌బర్ ప్రాంతమున ఇటలీ బ్రిటిష్ సేనలకు పోరాటము జరుగుచున్నదనియు బ్రిటిష్ పైలాకాధికారులు ఒకప్రకటన గావించుచున్నారు

నిన్నటిదినము బ్రిటిష్ వైమానికులు శత్రువర్గపు సామగ్రి మోటారువాహనముపై బాంబులను వేసి ఎక్కువనష్టము కలుగజేసిరి లిబియాప్రాంతమున బ్రిటిష్ విమానములు 6 శత్రువిమానములను ధ్వంసమొనర్చినవి. బగ్‌బర్ ప్రాంతమున ఇటలీసేనలకు కావలసిన సరుకులతోనిండిన మోటారుబండ్లను బ్రిటిష్ వైమానికు లెదిరించి బాంబులను వేసిరి ఈబండ్లు తగులబడుటచే పైకెగసిన అగ్నిజ్వాలలు నందమైళ్లదూరమువరకు కనపడెను ఒక బ్రిటిషు విమానాశ్రయమును ఇటలీ వైమానికు లెదిరించిరిగాని విమానాశ్రయమున కెట్టిహాని కలుగలేదు

ఇటలీసేనల దాడిని శత్రువులు పట్టుదలతో ప్రతిఘటించుచున్నారని రోము రేడియోద్వారా ఒకవార్త ప్రకటింపబడినది

మాల్టాపై వైమానికదాడులు

మాల్టా, సెప్టెంబరు 16—

శనివారము నాడు మూడుపర్యాయములు ఆదివారము ఒకపర్యాయము శత్రువిమానములు మాల్టాపై దాడిచేసి బాంబులువేసినవి కాని జననష్టము కలుగలేదు యుద్ధము ప్రారంభమైన పిమ్మట ఇప్పటికి మాల్టాపై 140 విమానదాడులు జరిగినవి శనివారమునాడు జరిగిన దాడులలో సైనికకేంద్రములకెట్టి నష్టము కలుగలేదు ఆదివారమునాడు జరిగినదాడియందు ప్రభుత్వభవనములకు కొద్దిగ నష్టము కలిగినది

అబిసీనియా విమానాశ్రయములపై బాంబులు

కెయిరో, సెప్టెంబరు 16 —

బ్రిటిషు వైమానికులు ఎలిట్రియా అబిసీనియాలోని విమానాశ్రయములపై దాడులుసలిపి బాంబులు వేసిరనియు, అసాబు, ఉగి, సురా విమానాశ్రయములకు అధికమగు నష్టము కలిగినదనియు, అగ్నిజ్వాలలు 50 మైళ్లదూరము వరకు కనుపడినవనియు ఒక్క అధికార ప్రకటన గావింపబడినది.

బ్రిటిష్ జలవిమానం న్యూయార్కు చేరింది

న్యూయార్కు, సెప్టెంబరు 16:—

ఏమైనదో యీమధ్య తెలియనిక్షేరు అను బ్రిటిష్ రహదారి జలవిమానం అమెరికాలో న్యూయార్కు రేవుకు చేరింది.

హంగరీ రీజెంటు ట్రాన్సిల్వేనియా ప్రవేశించుట

రుమేనియాలోనుండి హంగరీ తీసికొనభాగమును భుక్తపరచుకొనుట

కూలజ, సెప్టెంబరు 16 —

రుమేనియావల్ల హంగరీకి యివ్వబడిన ట్రాన్సిల్వేనియా అను పరగణాలోనికి హంగరీ యొక్క రీజెంటుప్రభువు నేడు ట్రాన్సిల్వేనియాలోనికి ప్రవేశించెను అచటి క్రయిస్తవ యాజకులు ఆ ప్రభువుకు స్వాగతమొసంగిరి రాజధానీ నగరమగు కూలజాలో ప్రవేశించినపుడు జరిగిన ఊరేగింపులో యాజకులుకూడా చేరియుండిరి నగరమంతటను ఊరేగింపు జరిగెను

జర్మనులు 15 దినములలో రాజీకి వస్తారు

బ్రిటిష్‌వారు రాజీపద్ధతికి ఒప్పుకొనరు

మెల్బోర్ను, సెప్టెంబరు 16 —

15 దినములలో జర్మనులు రాజీకి రాయబారం సాగిస్తారు, అని ఆస్ట్రేలియా ప్రధాని మెంజీసుగారు జోస్యము చెప్పుచున్నారు కాని నాజీలయొక్క దుర్మార్గములు పూర్తిగా అంతరించినవనే తప్ప బ్రిటిషువారు రాజీపద్ధతికి ఒప్పుకొనరు అని నా గట్టి నమ్మకము అని మెంజీసుగారు చెప్పిరి

బ్రిటిషుజలవిమానం

అమెరికానుండి ఇంగ్లాండుకు ప్రయాణమైనది

లండన్, సెప్టెంబరు 16 —

"క్లిప్పర్" అను బ్రిటిషు జలవిమానం అమెరికానుండి ఇంగ్లాండుకు ప్రయాణమై మూడవ ప్రయాణం సాగించినది కాని యీటివలు అది కన్పించలేదు కాని తిరిగి క్షేమంగానేవస్తుట్లు తెలియుచున్నది (రాయిటరు)

బ్రిటిషు స్టీమరుచే జర్మనువిమానం పడగొట్టబడెను

లండన్, సెప్టెంబరు 16 —

పోర్టు ఆర్లండు అను బ్రిటిషు స్టీమరు ధ్వంసదశలో ఉండెనని ఆదివారంనాడు నడిగిన జర్మనువిమానదాడి సందర్భములో ఒక జర్మను విమానమును పడగొట్టెను. అది తగులబడుచు సముద్రములో పడెను. ఆ జర్మను విమానంలోని వైమానికుడు ఆకాశగాడుపుతో క్రిందికి దిగెను.

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.